

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
శనివారం 07-02-2026 పేజీలు : 25

## ఖాకీనే కాదు.. భద్రతలో అందరం భాగస్వామ్యం అవ్వాలి..!!

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- దేశాన్ని ఐక్యతవైపు నిలిపిన ఘనత వందేమాతర గీతానిది.
- ప్రపంచం మనతో భాగస్వామ్యం అవుతోంది.. మరింత భద్రతగా ఉండాలి
- విశాఖ కోసం ప్రపంచం మాట్లాడుతోంది.
- సి ఐ ఎస్ ఎఫ్ ప్రాంతాలతో సంబంధం లేదు.. దేశంతో కనెక్ట్ అయి ఉంది.



2వ పేజీలో

## వీఎంఆర్డీఏ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష

- వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్, అభివృద్ధి పనులు వేగవంతం చేయడంపై సమీక్ష
- జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించిన మంత్రి
- వెలంపేట మురికివాడలో నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్
- విశాఖపట్నం సమగ్ర నీటి రక్షణ ప్రణాళికపై చర్చించిన మంత్రి నారాయణ



(వార్త 3వ పేజీలో )

## వికసిత భారత్ దిశగా అడుగులు వేయాలి

- కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- జిఎస్‌డిపి లో జిల్లా ప్రమాద స్థానం
- 20 పాయింట్ ప్రోగ్రాం చైర్మన్ లంక దినకర్

2వ పేజీలో





## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- డబ్ల్యూఎన్ఎస్ కార్యాలయంలో ఉద్యోగులకు సీపీ శంఖబ్రత బాగ్చీ అవగాహన సదస్సు



(విశాఖ క్రైం, మేజర్ న్యూస్)

డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ గట్టిగా హెచ్చరించారు.

(తరువాయి 6వ పేజీలో)

## రోడ్లపై ఎందుకు...అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి

- మహా పురుషుడు..మండలి
- మమ్మీ డాడీ వద్దు..అమ్మా నాన్నే ముద్దు
- తెలుగు భాషను రక్షించుకుందాం
- నా రాజకీయాలకు ఇదే ఆఖరు కావచ్చు
- ఎంవీ కృష్ణారావు శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో స్పీకర్ అయ్యన్న కీలక వ్యాఖ్యలు



3వ పేజీలో

## దారపాలెం లో ఘోరప్రమాదం

- ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు
- ప్రమాదంలో డ్రైవర్ మృతి

(వార్త 6వ పేజీలో )





# వికసిత భారత్ దిశగా అడుగులు వేయాలి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** దేశాభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన 'వికసిత భారత్' సంకల్పం మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించిన 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలని 20 పాయింట్ ప్రోగ్రాం చైర్మన్ లంక దినకర్ కోరారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్, విశాఖ ఉత్తర శాసనసభ్యులు విష్ణు కుమార్ రాజులతో కలసి విద్య, వైద్యం, జలజీవన్ మిషన్, పీఎం సూర్య గర్ పథకాలపై చైర్మన్ లంక దినకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాను వికసిత విశాఖ జిల్లాగా తీర్చిదిద్దడానికి అధికారులు కృషి చేయాలని ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సమగ్రంగా ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజల్లో సంతృప్తి చెందే విధంగా అధికారులు నాయకులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి స్వచ్ఛమైన నీరు అత్యంత అవసరమని, అందుకే జల్ జీవన్ మిషన్ మరియు అమృత్ పథకాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో గతంలో ఉన్న లోపాలను సవరించి, పారదర్శకతను పెంచేందుకు వి.బి.జి. రామ్ జీ అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. దీని ద్వారా పనుల కొలతల్లో మరియు చెల్లింపుల్లో ఎటువంటి అవకతవకలకు తావు ఉండదని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచడం జరిగిందని, వ్యవసాయ పనుల సమయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా 60 రోజుల మినహాయింపు ఇచ్చామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి దాదాపు 96,000 కోట్ల రూపాయలు కేటాయించిందని, ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తుల కల్పనకు ఎంతో దోహదపడుతుందని చైర్మన్ లంకా దినకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జిల్లాలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ( విలేజ్ హెల్త్ క్లినిక్స్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్,) మదర్ అండ్ చైల్డ్ ట్రాకింగ్ సర్వీసెస్ (ఆర్. సి. హెచ్), అనీమా ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్, జనని శిశు సురక్ష కార్యక్రమం, ప్రధానమంత్రి సురక్షిత్ మైత్రి అభియాన్, రాష్ట్రీయ కిషోర్ స్వస్థత కార్యక్రమం, ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాలకు సంబంధించి జిల్లాలో అమలుతీరును వైద్య ఆరోగ్యశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మెటర్నటీ డెత్ లను తగ్గించే దిశగా వైద్యాధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. విద్యా శాఖకు సంబంధించి జిల్లాలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం ( పీఎం పోషణ్ ), పీఎం శ్రీ స్కూల్స్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర, తదితర పథకాల అమలు తీరుపై విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు.

### ఉపాధి హామీ పథకంలో నకిలీ కార్డుల తొలగింపు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, పథకంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడమే లక్ష్యంగా కొత్త సంస్కరణలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు అర్హులైన వారికి జాబ్ కార్డులను మంజూరు చేసినట్లు వివరించారు.? పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ పథకాలకు సంబంధించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీఎం సూర్య ఘర్ పథకంలో ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా లబ్ధి పొందేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించాలని ఆయన సూచించారు.

### జిల్లాలో వైద్య మరియు విద్య శాఖ అధికారులకు అభినందనలు

జిల్లాలో వైద్య మరియు విద్య శాఖలలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నందుకు అభినందించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పలు జిల్లాలలో సమీక్షలు నిర్వహించానని, ఒక్క విశాఖ జిల్లాలో పథకాల అమలు గురించిన వివరాలు పూర్తిస్థాయిలో ఉన్నాయని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు వైద్య, విద్యాశాఖ అధికారులను చైర్మన్ లంక దినకర్ అభినందించారు.

### కేంద్ర పథకాలపై అవగాహన పెంచుకోవాలి : ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు గురించి క్షేత్ర స్థాయిలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన లేదని, 20 పాయింట్స్ ప్రోగ్రామ్' (20 సూత్రాల పథకం) అమలు పై అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ, పథకాల అమలుపై విస్తృతమైన సమీక్షలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఒక వారధిలా ఉంటూ రాష్ట్రానికి మేలు చేస్తున్నారని ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల గురించి ప్రజలకు మరియు ప్రజా ప్రతినిధులకు కూడా సరైన అవగాహన లేదని, వాటి గురించి తెలుసుకోవడానికే తాను ఈ సమావేశానికి హాజరయ్యానని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కేంద్ర పథకాలు ఎలా అమలవుతున్నాయి, అక్కడి నుండి మనం నేర్చుకోవాల్సిన అంశాలేమిటి అనే విషయాలపై అధ్యయనం చేసి ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ నిధులు మరియు పథకాలు వచ్చేలా కృషి చేయాలని సూచించారు.

### జి ఎస్ డి పి లో జిల్లా ప్రమాద స్థానంలో ఉంది జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి ఎస్ డి పి లో జిల్లా ప్రమాద స్థానంలో ఉందని, గ్రోత్ రేట్ ఇంకా పెంచేందుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకుంటూ జిల్లాను అభివృద్ధి పథంలో వికసిత్ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చైర్మన్ మరియు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు అడిగిన సమాచారాన్ని అధికారుల ద్వారా నివేదికలను ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఖాకీనే కాదు.. భద్రతలో అందరం భాగస్వామ్యం అవ్వాలి..!!

**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ తో భాగస్వామ్యం అవ్వడానికి ప్రపంచం ఎదురు చూస్తోందని.. ఇలాంటి సమయంలో మనం మరింత భద్రతగా ఉన్నామనే విషయాన్ని తెలియజెప్పాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. శుక్రవారం నాడు విశాఖపట్నం లోని ఆర్.కె బీచ్ లో వందేమాతరం తీర సైక్లథాన్ –2026 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన వేదికపై సీఐఎస్ఎఫ్ సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. ఈరోజు కార్యక్రమం సాధారణ సైక్లోథాన్ మాత్రమే కాదని.. దేశాన్ని సురక్షిత వైపు నడిపే ఉద్యమం అని రామ్మోహన్ నాయుడు అభివర్ణించారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వందే మాతరం నినాదం విభిన్న భాషలు, సంస్కృతులను త్రివర్ణ పతాకం కింద ఏకం చేసిందని, 2014 తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం తన సాంస్కృతిక ఆత్మ విశ్వాసాన్ని ప్రకటించుకుందని పేర్కొన్నారు. సిఐఎస్ఎఫ్ సైకిల్, కోస్ట్ ఇలా మూడు సి అక్షరాల మధ్య దేశం అభివృద్ధి వైపు




పయనిస్తోందని.. రాష్ట్రంలో దానికి తోడుగా మరో సి.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో మరింత వేగంగా అభివృద్ధి లక్ష్యాలను సాధిస్తుందని అన్నారు.పౌర విమానయాన మంత్రిగా, సిఐఎస్ఎఫ్ దేశవ్యాప్తంగా 71 విమానాశ్రయాలు, 250ం పోర్టుల భద్రతను కాపాడుతోందనీ కితాబిచ్చారు. 2014లో సిఐఎస్ఎఫ్ బడ్జెట్ 5–6 వేల కోట్ల నుంచి 2026లో 15,973 కోట్లకు పెరిగిందని, ఇది సిబ్బంది త్యాగాలకు గౌరవం అని చెప్పారు. ఈ సైక్లథాన్ యాత్రలో సైక్లిస్టుల్లో సగానికి పైగా మహిళలు ఉండటాన్ని ఎన్ డి ఏ ప్రభుత్వ మహిళా సాధికారతకు నిదర్శనంగా రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. సిఐఎస్ఎఫ్ దేశ రక్షణలో



సామాన్యులను ఒక భాగస్వామ్యం చెయ్యాలని ఈ కార్యక్రమాన్ని రూపొందించడం అభినందనీయమని స్పష్టం చేశారు. శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గంలోని తన ప్రాంతాలైన సోంపేట, కళింగపట్నం లలో సైతం అక్కడివారిని ఈ ఉన్నత కార్యక్రమంలో భాగస్వామయం చెయ్యడం ఆనందంగా ఉందని అన్నారు. వందేమాతరం అంటే.. తల్లికి మనం ఇచ్చే గౌరవం అని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. ఆనాడు స్వాతంత్ర్యం కోసం దేశాన్ని ఐక్యత వైపు నిలిపిన ఘనత వందేమాతరం గీతానిదని అన్నారు. దేశం సురక్షితంగా ఉండాలి అంటే ఖాకీనే కాదు.. ప్రజలందరూ బాధ్యతగా ఉండాలని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రపంచం మనతో భాగస్వామయం అవ్వాలని చూస్తోందని.. అందరూ కలసి మరింత భద్రత దేశానికి కల్పించాలని అన్నారు. ఇందులో తీర ప్రాంత భద్రత మరింత ప్రత్యేకం అయినదని తెలిపారు. ఉత్తరాంధ్ర ను రాష్ట్రానికే కాదు.. దేశానికే ఒక కేంద్రంగా చెయ్యాలని ఎన్డీఏ సర్కారు కృషి చేస్తోందని అన్నారు. ఇప్పుడు విశాఖపట్నం గురించి ప్రపంచం మాట్లాడుతోందని తెలిపారు. ఇందుకు నాయకుల నిర్ణయాలే కాదు.. ఇక్కడి ప్రజల ప్రేమ కూడా ఒక కారణం అని అన్నారు. సైక్లథాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను కేంద్ర మంత్రి ఆసక్తిగా తిలకించారు. సుదీర్ఘ సైకిల్ యాత్ర చేస్తున్న సైక్లిస్టులను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ.. మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ చైర్మన్ రోషిణి అపరంజి, సీఐఎసెఫ్ అడిషనల్ డైరక్టర్ జనరల్ బినిత ఠాకూర్, సీఐఎసెఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఎస్.ఆర్.శరవణన్, సీఐఎసెఫ్ డిఐజిలు రాఘవేంద్ర కుమార్, ప్రకాష్ రెడ్డి, సీఐఎసెఫ్ సిబ్బంది, స్థానికులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## 13 వ వార్డు లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### – ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు



**ఆరిలోవ, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో గల మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. లక్ష్మీపార్వతి నగర్, వెర్ని దుర్గా నగర్, శివశంకర్ నగర్, సిద్ధార్థ నగర్ లో సీసీ రోడ్లు, కాలువలకు జీవీఎంసీ నిధులతో రూ. 77లక్షల15 వేల రూపాయల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం టిడిపి వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, జీవీఎంసీ తూర్పుజోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్ స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ దంపతులు తమ వార్డును అభివృద్ధి పథంలో ముందుండి నడిపిస్తూ ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా రప్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇ ఈ గంగాధర్, డి ఈ చంద్రమౌళి, సన్యాసిరావు,విశాఖ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పొత్రకండ ధర్మారావు, వార్డు కార్యదర్శి తురకపూడి బాలస్వామి,వార్డు ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, కిల్లంశెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, తెలుగుయువత అధ్యక్షులు వడిసెల శ్రీను, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ నగరాభివృద్ధి ప్రాధాన్యతే లక్ష్యం

### • నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్ధి ప్రాధాన్యతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పెందుర్తి జోన్ 97 వ వార్డు పరిధిలోని పులగవానిపాలెం, నరవవానిపాలెం, కుమ్మరి కాలనీ, శ్రమశక్తి నగర్, చిన్నముసిడివాడ శాంతినగర్, లక్ష్మీ నగర్, సిద్ధార్థ నగర్ తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ. 585.20 లక్షల వ్యయంతో బీటీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్లు నిర్మాణానికి పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు, సంక్షేమం, నగర అభివృద్ధితో పాటు ఆరోగ్యం, ఆహ్లాదం అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం పరిధిలో 97వ వార్డులో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించేందుకు పులగవానిపాలెం, నరవానిపాలెం, చిన్నముసిడివాడ తదితర ప్రాంతాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నాణ్యతతో పనులు త్వరితగతిన చేపట్టి నిర్ణీత సమయానికే పూర్తిచేయాలని అధికారులను సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని,



పెందుర్తి నియోజకవర్గం లోని అన్ని వార్డులను సమదృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెందుర్తి పరిధిలోని 97 వార్డులో సుమారు 5.85 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జోనల్ కమిషనర్ హెచ్. శంకర్రావు, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్ లతోపాటు వేగి దివాకర్, వేగి పరమేశ్వరరావు, కిల్లి రమేష్, సేనాపతి శేఖర్, అయిత సింహాచలం, దాట్ల మధు జీవీఎంసీ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యకాదనానికి స్పందన





**గోపాలపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** పాపయ్య రాజుపాలెంలో జరిగినటువంటి అక్రమ నిర్మాణం పై సూర్య పత్రికలో కథనానికి స్పందించిన జోన్ 8 ప్లానింగ్ అధికారులు అనధికారిక నిర్మాణం పై చర్యలు తీసుకున్నారు ఏసీపి రామలింగేశ్వర రావు స్పందించి అనాధికారిక నిర్మాణాలు జరిపిన యెడల ఉపేక్షించేది లేదని మరల పునర్నిర్మాణం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు. విరి వివరణ ఇలా ఉంటే నిర్మాణం మొత్తం అక్రమైనప్పుడు చిన్న చిన్న రంధ్రాలు పెట్టి తూతూమంత్రపు చర్యలు తీసుకుంటారని స్థానికులు ఒకపక్క అధికారులపై మండిపడుతున్నారు. పూర్తిస్థాయిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని నేలమట్టం చేయాలని కోరుతున్నారు.

# జీవీఎంసీ వీఎంఆర్డీఏ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష

**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పూర్ణా మార్కెట్ సమీపంలో ఉన్న వెలంపేట మురికివాడ బాధితులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది...ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో పురపాలక శాఖ మంత్రి నారాయణ ఇటీవలే ఈ మురికివాడలో పర్యటించి అక్కడ నివసిస్తున్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు...తాము ఇళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని...తమకు ఇళ్లు కట్టించాలని వారు కోరారు...దీంతో వెలంపేటలో నివసిస్తున్న 177 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి మంత్రి నారాయణ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు..అయితే ఇళ్ల నిర్మాణంలో ఆర్థికపరమైన అంశాల్లో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు..అమరావతిలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్,విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష చేసారు..ఈ సమీక్షకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్,వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్,టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత,ఇతర అధికారులు హాజరయ్యారు. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసి ప్రజల నుంచి అభ్యంతరాలు,సూచనలు తీసుకున్నారు..పెద్ద ఎత్తున వచ్చిన సూచనలతో మరోసారి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు..మాస్టర్ ప్లాన్ లో మొత్తం 15 రోడ్లు నిర్మించాల్సి ఉండగా...మొదటి దశలో 7 రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు...విశాఖపట్నంలో కైలాసగిరి, కంభాలకొండ, జూపార్క్ లను కలిపి టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేయడంపై చర్చించారు...టూరిజం శాఖ అధికారులతో కలిసి పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని మంత్రి నారాయణ వీఎంఆర్డీఏ కమిషనర్ కు సూచించారు...వీఎంఆర్డీ ఏ పరిధిలో అక్రమ భవనాలు,లే అవుట్ల ను క్రమబద్ధీకరించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు...అలాగే పీపీపీ విధానంలో చేపట్టే ప్రాజెక్ట్ లపైనా మంత్రి చర్చించారు...వీఎంఆర్డీఏ,జీవీఎంసీ అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు. మరోవైపు విశాఖ పూర్ణామార్కెట్ సమీపంలోని వెలంపేట మురికివాడలో నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు...ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంత్రికి వివరించారు...విశాఖపట్నం సమగ్ర నీటి రక్షణ ప్రణాళికపై కూడా ఈ సమావేశంలో మంత్రి నారాయణ అధికారులతో చర్చించారు..విశాఖపట్నం చుట్టుపక్కల పరిశ్రమలకు నీటి సరఫరాకు ఇప్పటికే డీపీఆర్ లు సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు...ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఆర్థికంగా కూడా బలోపేతం కావడంపై జీవీఎంసీ,వీఎంఆర్డీఏ దృష్టి పెట్టాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు.

### ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటనరీ క్రికెట్ పోటీల్లో

# గాయత్రి కళాశాల విన్నర్

### • అభినంధించిన ఏయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఆచార్య ఎస్ విజయమోహన్




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటనరీ క్రికెట్ పోటీలు ఏయూ క్రీడా మైధానంలో కొనసాగుతున్నాయి. శుక్రవారం టీఎస్ఆర్ టిబికె. రుసుకొండ కు గాయత్రి కళాశాలకు జరిగాయి. ఈ పోటీల్లో టిఎస్ఆర్ టివబి కె క్రికెట్ జట్టు టాస్ గెల్చి ఫీల్డింగ్ ను ఎన్నుకుంది. గాయత్రి కళాశాల బ్యాటింగ్ లో 10 ఓవర్లు ఆడి 55 పరుగులు చేసి6 వికెట్లు కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన టిఎస్ఆర్ టివబి కె 10 ఓవర్లు ఆడి 8 వికెట్లు కోల్పోయి 38 పరుగులు చేసింది ఈ మ్యాచ్ లో గాయత్రి కళాశాల విజేతగా నిల్చింది. రన్నర్స్ కు ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ మెమోంటోలు సర్టిఫికేట్ అందించి అభినందించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గాయత్రి కళాశాల క్రీడాకారుడు మహేష్ లభించింది. 2 ఓవర్లు వేసి 2 వికెట్లు తీసుకున్నాడు. శనివారం మ్యాచ్లు ప్రీజమ్ డిగ్రీ కళాశాల కు విఎస్ కృష్ణ కళాశాలకు మ్యాచ్ జరగనుంది. రెండవ మ్యాచ్ ఎవిఎన్ కళాశాలకు ఏయూ లా కళాశాలకు, మూడవ మ్యాచ్ ఏయూ ఆర్ట్స్ కళాశాలకు ఏయూ ఫార్మా కళాశాలకు, నాల్గవ మ్యాచ్ ఫీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కు ఆదర్శ డిగ్రీ కళాశాలకు జరగనుందని డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్ తెలిపారు..డాక్టర్ లంక పల్లి బుల్లయ్య కళాశాల ఫీజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డాక్టర్ వై శ్రీనివాసరావు తదితరులు వున్నారు.

# రోడ్లపై ఎందుకు...అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని, కొంతమంది మాత్రం రోడ్లపై మాట్లాడుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. ఉద్యోగంలో ఎవరైనా విధులకు రాకపోతే చర్యలు చేపట్టి జీతం కట్ చేస్తాం కదా అలాగే ప్రజల ఓట్లతో గెలిచిన వ్యక్తులు అసెంబ్లీకి రాకపోతే జీతాలెలా ఇస్తామని వ్యాఖ్యానించారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో విశాఖ కళాభారతిలో నిర్వహించిన మహా పురుషుడు..మండలి అనే నాటక ప్రదర్శన కార్యక్రమానికి అయ్యన్న ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కృష్ణారావు వంటి వ్యక్తుల గూర్చి మాట్లాడే కార్యక్రమానికి తనను పిలవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆయన సేవల్ని కొనియాడారు. అనంతరం ప్రతిపక్ష వైసీపీ నేతల తీరుపై అయ్యన్న మాటల తూటాలు విసిరారు. అసెంబ్లీలో కూడా నో వర్క్-నో పార్క్ విధానం అమలు చేయాలని, అందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ వంటి వ్యక్తులు దృష్టి సారిశీచాలన్నారు. అసెంబ్లీలో సమస్యలపై మాట్లాడితే ఆ ప్రాంత ప్రజలు చూసి ఆనందిస్తారని, తద్వారా సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని, మీరు అడిగే ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పకపోతే తాను చెప్పిస్తానని అయ్యన్న హామీ ఇచ్చారు. విశాఖలో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో కబ్జాలు పెరిగిపోవడం వాస్తవమేనని, ఒకప్పుడు అలా ఉండేది కాదన్నారు.

### నా రాజకీయాలకు ఇదే ఆఖరు కావచ్చు

25ఏళ్ల వయసులో తాను ఎమ్మెల్యే అయ్యానని, 70వ పడిలో ఉన్న



తనకు బహుశా ఇదే ఆఖరి చాన్స్ కావచ్చని, రాజకీయాల్లో కొనసాగే అవకాశం తనకు సన్నగిల్లిపోతోందని అయ్యన్న స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాలకు తన లాంటి మనస్తత్వం ఉన్న వాళ్ళు సూటవ్వరన్నారు. తెలుగు భాష గొప్పతనశీపైనా వివరించారు. నాటి పెద్దల పనితీరు వ్యవహరించారు. మమ్మీ డాడీ సంస్కృతి వద్దని, అమ్మానాన్నల సంస్కృతిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల పనితీరు కూడా మార్చుకోవాలని అయ్యన్న చురకలంటించారు. పాత్రికేయులు కూదా

డా సమాజహితం కోసం పని చేయాలన్నారు. వక్రీకరణల ద్వారా అసలు విషయం పక్కదారిపడుతోందన్నారు. కార్యక్రమంలో రైటర్స్ అకాడమీ అధ్యక్షులు వీవీ రమణ మూర్తి, సభ్యులు మేడా మస్తాన్ రెడ్డి, నాగార్జున యూనివర్సిటీ మాజీ వీసీ ఆచార్య బాల మోహన్ దాస్, పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెదగదిలి జంక్షన్ లో ట్రాఫిక్ పోలీస్ నియమకం



**ఆరిలోవ, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** పెదగదిలి జంక్షన్లో ఉదయం సాయంత్ర వేళల్లో వాహనాలు రద్దీ ఎక్కువగా ఉండటం తో తరుచూ ప్రమాదాలు జరుగుచుండటం తో ట్రాఫిక్ పోలీస్ నియమించటం తో వాహన చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఇలాగే కొనసాగించాలని కోరుచున్నారు. ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ సరిచేసి వాడుకలోకి తీసుకువస్తే బాగుంటుందని, ఉదయం, సాయంత్రం బి ఆర్ టి ఎస్ సెంట్రల్ రోడ్డును క్లోజ్ చేస్తే యాక్సిడెంట్లు కాకుండా నియంత్రించవచ్చని పలువురు చెబుతున్నారు.




## ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కీలక ముందడుగు

**– సంచార ఐసీటీసీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**




**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో మారుమూల ప్రాంతాల ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సంబంధిత సేవలను మరింత చేరువ చేయడంలో మొబైల్ ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ (ఐసీటీసీ) సంచార వాహన సేవలు కీలకంగా నిలవనున్నాయని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన కొత్త సంచార ఐసీటీసీ వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంచార ఐసీటీసీ వాహనం ఇంటింటికీ వెళ్లి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై కౌన్సెలింగ్, నిర్ధారణ పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుందన్నారు. ఈ చర్య ద్వారా ప్రజలకు సులభమైన యాక్సెస్ కల్పిస్తూ, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందన్నారు. స్వచ్ఛమైన, నిష్పక్షపాత హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతో పాటు, వ్యాధి వ్యాప్తిని తగ్గించేందుకు ఈ సేవలు దోహదపడతాయని తెలిపారు. ఈ సంచార హెచ్ఐవి కౌన్సెలింగ్ మరియు పరీక్ష కేంద్రంలో ఒక కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్, డ్రైవర్ విధులు నిర్వహిస్తారని, ప్రతిరోజూ హెచ్ఐవి, టిబి, లైంగిక వ్యాధులపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఐసీటీసీ మరియు పీపిటీసీ కౌన్సిలర్లు కూడా సేవలందిస్తూ, వ్యక్తిగత రహస్యతకు పూర్తి గౌరవం ఇస్తారని పేర్కొన్నారు. సంచార ఐసీటీసీ వాహనం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మరింత మందికి వైద్య సేవలు చేరేలా రాష్ట్రం సుస్థిర, సమగ్ర ఎయిడ్స్ నియంత్రణ విధానాలను అమలు చేస్తోందన్నారు. జిల్లా ప్రజలు ఈ సదుపాయాలను వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని కలెక్టర్ కోరారు. దిశ క్లినికల్ సర్వీసెస్ అధికారి డాక్టర్ సి. హెచ్. స్పందన మాట్లాడుతూ, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ మరియు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాకు ఈ సంచార ఐసీటీసీ వాహనం కేటాయించబడిందన్నారు. ఈ వాహనం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై కౌన్సెలింగ్, నిర్ధారణ పరీక్షలు, సంపూర్ణ సమాచారంతో పాటు కరపత్రాలు, వీడియోల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వైద్య కేంద్రాలకు దూరంగా ఉండే ప్రాంతాలు, హైరిస్క్ జనాభా ఉన్న ప్రాంతాలు, పారిశ్రామిక కేంద్రాల్లో పనిచేసే వలస కూలీలు, హెచ్ఐవి పాజిటివ్స్ తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ఈ సేవలు అందించనున్నట్లు వివరించారు. స్థానిక వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు, వాలంటీర్లతో కలిసి ఈ కేంద్రం పనిచేస్తుందని, జిల్లాలో ప్రతి ఒక్కరు ఈ సేవలను సద్వినియోగం చేసుకొని హెచ్ఐవి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హైమావతి, డీటీపీటీవో డాక్టర్ కె.స్వప్న, దిశ సిఎస్‌వో డాక్టర్ సి. హెచ్. స్పందన, ఎన్‌జీఓల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాల చోరీ కేసులో ఇద్దరు దొంగలు అరెస్ట్

**★ 60 గ్రాముల బంగారాన్ని రికవరీ ★ 24 గంటల్లో దొంగలను పట్టుకున్న పట్టణ పోలీసులు**





**నర్సీపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** నర్సీపట్టణానికి చెందిన ఒక మహిళ బ్యాగులోనుండి 60 గ్రాముల బంగారు ఆభరణాలను చోరీ చేసిన ఇద్దరు నిందితులను ఫిర్యాదు అందుకున్న 24 గంటల్లోగా పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. చోరీకి గురైన మొత్తం బంగారు ఆభరణాలను రికవరీ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సిఐ షేక్ గఫూర్ కేసు వివరాలు వెల్లడించారు. నర్సీపట్నం కు చెందిన దేవాడ త్రివేణి తన కుమార్తె ఇంటికి చోడవరం వెళ్లి, అక్కడినుండి ఆర్టీసీ బస్సులో నర్సీపట్నం చేరుకున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ బయట ప్యాసింజర్ ఆటో ఎక్కి తన ఇంటికి చేరుకున్న తర్వాత బ్యాగులోని 60 గ్రాముల బంగారు వస్తువులు కనిపించలేదని గుర్తించారు. ఈ విషయమై ఈనెల 5న నర్సీపట్నం పట్టణ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, పాత నేరస్థుల కదలికలపై నిఘా పెట్టి, అనకాపల్లి కి చెందిన గాడి సత్యవతి అలియాస్ శాంతమ్మ, షేక్ చాంద్ భాషా లు చోరీకి పాల్పడినట్లుగా నిర్ధారించుకొని శుక్రవారం ఉదయం తుని రోడ్డులో ఆటోలో వెళ్తుండగా వారిని అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి చోరీకి గురైన మొత్తం 60 గ్రాముల బంగారు వస్తువులను, ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై గతంలో మల్కాపురం, చోడవరం, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదయ్యాయన్నారు. ముద్దాయిలను రిమాండ్ కు తరలిస్తున్నామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ గఫూర్ తెలిపారు. కేసు దర్యాప్తులో చురుకుగా వ్యవహరించిన క్రైమ్ టీం సిబ్బంది సతీష్ కుమార్, నాని, నరేంద్ర లను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

## సాగులో ఉన్న భూములు లాక్కోవడం అన్యాయం

**: దళితుల ఆగ్రహం**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** రాంబిల్లీ మండలం పంచదార్ల గ్రామంలో సాగులో ఉన్న తమ భూములను ఎటువంటి ఆధారాలు చూపకుండా లాక్కోవాలని చూడటం అన్యాయమని దళితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 1978లో పంచదార్ల గ్రామంలో 15 దళిత కుటుంబాలకు ప్రభుత్వం భూ పట్టాలు మంజూరు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ కుటుంబాలు ఆయా భూముల్లో జీడిమామిడి తోటలను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాయి. అయితే ఇటీవల నష్టపరిహారం చెల్లించకుండా, సరైన కారణాలు వెల్లడించకుండా భూములను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ప్రయత్నించడం అన్యాయమని సీపీఎం నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులను తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు భూములను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

## పోతురాజు బాబు ఉత్సవాలకు భారీ బందోబస్తు

**: అనకాపల్లి డిఎస్పి శ్రావణి**



రావికమతం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్: మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణపులోవ పోతురాజు బాబు ఆలయ ఉత్సవాలకు భారీ బందు బస్తు ఏర్పాటు చేస్తామని అనకాపల్లి డిఎస్పి శ్రావణి తెలిపారు. ఈనెల 15 నుంచి 17 వరకు ఇక్కడ నిర్వహించనున్న ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఎటువంటి అపస్ృ తులు చోటు చేసుకోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆమె శుక్రవారం కొత్తకోట సిఐ కోటేశ్వరరావు ఎస్సై శ్రీనివాస్ తో పాటు ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. క్యూలైన్లు, స్నానాలఘాట్, ల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. దొండపూడి నుంచి కళ్యాణపులోవ వరకు ఉన్న రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తీసుకోవలసిన చర్యలపై సిఐ కోటేశ్వరరావు తో చర్చించారు. వేల సంఖ్యలో భక్తులు వచ్చినప్పటికీ ఎటువంటి అపసృద్ధులు చోరీలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తామని తెలిపారు.

## హెల్మెట్ ధరించడం మన బాధ్యత

**: డీఎస్పీ విష్ణు స్వరూప్**

**పరవాడ, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం మన బాధ్యత అని డిఎస్పి విష్ణు స్వరూప్ అన్నారు. శుక్రవారం సాయంత్రంరాంకీ జంక్షన్ సమీపంలో పరవాడ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మాసిటీ ప్రాంతం నుంచి వస్తున్న మోటార్ సైకిల్ వాహనదారులను ఆపి తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకుండా వస్తున్న ఉద్యోగులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ విష్ణు స్వరూప్, సిఐ మల్లికార్జున రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజల భద్రత దృష్ట్యా ఇటువంటి స్పెషల్ డ్రైవ్‌సను నిరంతరం నిర్వహిస్తూ, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పరవాడ పోలీసులు కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.




## రూ.4 లక్షలతో తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన



**చీపురుపల్లి ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) :** పట్టణంలోని జి అగ్రహారంలో సుమారు రూ.4 లక్షల ఎంపీపీ నిధులతో చేపట్టే తాగునీరు సరఫరా పనులకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. అగ్రహారం శంకరాపు వీధి కల్లాల వద్ద గత కొన్ని నెలలుగా త్రాగునీటి సమస్య ను వార్డ్ సభ్యుడు, ఎంపీటీసీ సభ్యుడు, నాయకులు ఎంపీపీ, జెడ్పీటీసీ దృష్టికి తీసుకుని వెళ్లగా వెంటనే స్పందించి మండల పరిషత్ నిధులు నుంచి మంచినీటి కొళాయిలకి సంబందించిన పైప్ లైన్ అలాగే కొళాయిల కోసం మండల పరిషత్ నిధులు సుమారు రూ.4 లక్షలను కేటాయించారు. శంకుస్థాపన కార్యక్రమంలో సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఉప సర్పంచ్ బెల్లాన శ్రీదేవి, ఎంపీటీసీ కోసిరెడ్డి రమణ, వైసీపీ జిల్లా నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల వైసీపీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, కర్రోతు ప్రసాద్, గవిడి సురేష్, రౌతు పైడిరాజు, బురాడ మహేష్, తలచిట్ల రాము, కంచుపల్లి అశోక్, పాండ్రంకి వాసు పాల్గొన్నారు.

## ఉగాదిలోగా పాత ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**– హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్**



**రామభద్రపురం, ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) :** మండలంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు ఉగాదిలోగా పూర్తిచేయాలని హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ కోరారు. మండల పరిదిలోని ఎస్.చింత వలస గ్రామంలో శుక్ర వారం హౌసింగ్ లబ్దిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం ఈ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి పాత గ్రాంటుతోపాటు మరో 50 వేలు అదనంగా మంజూరు చేసిందని, లబ్దిదారులు ఉపయోగించుకోవాలని కోరారు. ఇప్పటికే వివిధ దశల్లో ఉన్న ఈ ఇళ్ల నిర్మాణాలు మార్చి నెలాఖరులోగా పూర్తిచేయకపోతే రద్దు చేస్తారని హెచ్చరించారు. వీటిపై ఇంటింటికి వెళ్లి వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు సురేష్, ప్రసన్న, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నవీన్, తమ్మి నాయుడులు పాల్గొన్నారు.

## కార్మికులకు శిక్షలు-యజమానులకు రక్షణగా చేసే చట్టాలను రద్దు చేయండి

**– ఫిబ్రవరి 12 జాతీయ సమ్మె సిఐటియు**



**బొబ్బిలి, ఫిబ్రవరి 06: మేజర్ న్యూస్ :** మోటార్ వాహనాల చట్టం వలన ఆటో కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. చర్చి సెంటర్ ఆటో స్టాండ్ వద్ద కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శంకర్రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ బ్రేకు తదితర లైసెన్స్ ఫీజు భారీగా పెంచి ఆటో కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. బి.ఎన్.ఎస్.ప్రమాదాల చట్టం 106 (1)(2) కార్మికులకు మరింత నష్టం చేస్తుందని అన్నారు ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోయినా స్వయం ఉపాధి చూసుకుంటున్న రవాణా రంగా కార్మికులకు కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తుందని అన్నారు ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెలో ఆటో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయుడు శంకర్రావు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# తీరప్రాంత భద్రతే ప్రధాన ధ్యేయం

**– పశ్చిమ బెంగాల్ నుంచి సైక్లథాన్ ర్యాలీకి ఘన స్వాగతం – విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**





**భోగాపురం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** తీరప్రాంత భద్రత, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించడమే సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సు (సి.ఐ.ఎస్.ఎఫ్) ధ్యేయమని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. దేశంలోని తీరప్రాంతం వెంబడి సైక్లథాన్ నిర్వహిస్తున్నట్లుగా వీటిలో ఒక బృందం నేడు జిల్లాలోని తీర ప్రాంతంలో ప్రవేసించడంతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ దేశ భద్రతా బలగాలైన సి.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో 'వందేమాతరం కోస్టల్ సైక్లథాన్-2026' కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పశ్చిమ బెంగాల్ నుండి బయలుదేరిన సైక్లథాన్ బృందం శుక్రవారం భోగాపురం చేరుకోవడంతో వారికి ఘనంగా స్వాగతం పలకడం, ప్రజలతో మమేకం కావడం జరిగిందన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన సిఐఎస్ఎఫ్ బృందంతో భాగస్వాములం కావడం మనందరి బాధ్యత అన్నారు. తీర ప్రాంతంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరించినా, అనుమానస్పదంగా ఏమైనా వాహనాలు, పడవలు కనిపించినా వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. ఇటువంటి సమాచారాన్ని అందించడంలో మనం నిర్లక్ష్యం వహిస్తే దేశ భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. అనంతరం సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ జిల్లా ఎస్పీ గారికి మెమెంటో అందజేశారు. జిల్లా ఎస్పీ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎ.కే.మహాపాత్ర, ఎస్ఐ పి.పాపారావు, పోలీసు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

**– విజన్ బిల్డింగ్-3 ద్వారా గ్రామాల అభివృద్ధి**



**బాడంగి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** మండలంలోని మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విజన్ బిల్డింగ్-3 కార్యక్రమాన్ని రూపొందించినట్లు మండల మహిళ సమాఖ్య వెలుగు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఏపీఎం ఎ.రత్నకుమార్ తెలిపారు. ఈ విజన్ బిల్డింగ్ కార్యక్రమాన్ని మూడు విడతలుగా శిక్షణ రూపంలో అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. తొలి విడతలో ప్రతి సంఘ సభ్యురాలు, ప్రతి సంఘం తమకంటూ ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలనే అంశంపై అవగాహన కల్పించామని చెప్పారు.

రెండో విడతలో గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత పెంపొందిస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంపై మహిళలకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు.మూడవ విడతలో మండల సమాఖ్య స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు మహిళల కలలు నిజమయ్యేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు కేవలం అప్పులు తీసుకోవడం, తిరిగి చెల్లించడానికే పరిమితం కాకుండా, సుస్థిరమైన జీవనోపాధులు ఏర్పాటు చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ సంఘ అధ్యక్షులు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ కమిషనర్‌గా బాలస్వామి

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్**




**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 6: మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్‌గా బి. బాల స్వామి బదిలీ అయ్యారు. ఈమేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్‌గా పని చేస్తున్నారు. ఇంతవరకు ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన పల్లి నల్లనయ్య జీవీఎంసీ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ అయిన సంగతి తెలిసిందే. అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజుకు ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ నేపథ్యంలో బాలస్వామి ఇక్కడికి బదిలీపై వస్తారని చాలా రోజుల నుంచి ప్రచారం జరిగింది. ఎట్టకేలకు బాలస్వామిని కమిషనర్‌గా నియమించడంతో ప్రచారానికి తెరపడింది.

## ఏపీయూడబ్ల్యుజే, ఎలక్ట్రానిక్ మీడియా 2026 డైరీలు ఆవిష్కరణ



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర శాఖ మరియు ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర శాఖలు వేర్వేరుగా ముద్రించిన 2026 డైరీలను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం మధ్యాహ్నం విజయనగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర డెప్యూటీ జనరల్ సెక్రటరీ పి.ఎస్.ఎస్.వి. శివప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వి.మహాపాత్రో, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు పంచాది అప్పారావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యుడు పురుషోత్తం, చిన్న మరియు మధ్య తరహా పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.జె.శర్మ, జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగాల నర్సింగరావు, పత్తిపాటి శ్రీనివాస్, బంకూరు శంకరరావు, కెమేరామన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



(విశాఖ క్రైం, మేజర్ న్యూస్)

డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ గట్టిగా హెచ్చరించారు. విశాఖ నగర భద్రతా మండలి ఆధ్వర్యంలో నగరంలోని డబ్ల్యూఎన్ఎస్ కార్యాలయంలో ఉద్యోగుల కోసం నిర్వహించిన సైబర్ భద్రత అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సైబర్ నేరాల పై మాట్లాడారు. ఆకర్షణీయమైన లాభాల పేరుతో, నకిలీ సందేశాలు, మోసపూరిత కాల్స్, తప్పుడు లింకుల ద్వారా సైబర్ నేరస్తులు ప్రజలను మోసం చేస్తున్నారని సిపి తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారం,




ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోరాదని, తెలియని మూలాల నుంచి వచ్చిన సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాలకు సంబంధించిన అనేక నిజ సంఘటనలను జరిగాయన్నారు. రోజువారీ డిజిటల్ జీవనంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్పష్టంగా వివరించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆయన తెలిపారు. ఉద్యోగుల్లో అవగాహన పెంపు సైబర్ భద్రతపై నిర్వహించిన ఈ సదస్సు ఉద్యోగుల్లో మంచి స్పందనను రాబట్టింది. ఆధునిక సాంకేతికత వినియోగంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కమిషనర్ చేసిన సూచనలు ఉద్యోగులను మరింత చైతన్యవంతులను చేశాయి. సమిష్టి కృషితో విజయవంతం ఈ కార్యక్రమం నగర భద్రతా మండలి సైబర్ భద్రతా వేదిక సంయుక్త కార్యదర్శి కిషోర్ దాసరి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. భద్రతా మండలి కార్యాలయ బృంద సభ్యులు సీమా సిక్రీ, నవీన్ జె సమన్వయకర్తలుగా వ్యవహరించి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. ఆతిథ్యానికి అభినందనలు కార్యక్రమ నిర్వహణకు సహకరించి, అద్భుతమైన ఆతిథ్యాన్ని అందించిన డబ్ల్యూఎన్ఎస్ సంస్థ నిర్వాహకులు, నాయకత్వ బృందానికి నగర భద్రతా మండలి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. పరిశ్రమలు, విద్యాసంస్థల భాగస్వామ్యంతో సైబర్ భద్రత కలిగిన దృఢమైన సమాజాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని మండలి వెల్లడించింది.

# బందీల విముక్తి మిషన్లపై ప్రత్యేక శిక్షణ..

**• బందీల విముక్తి ఆపరేషన్‌లో భద్రతా**
**• బలగాల సమన్వయ శక్తి ప్రదర్శన**

(పెద గంట్యాడ : మేజర్ న్యూస్)

విశాఖ జిల్లాలో జాతీయ స్థాయి భద్రతా విన్యాసం విజయవంతంగా జరిగింది. అడవుల్లో బందీలను విముక్తి చేసే పరిస్థితులను అనుకరిస్తూ నిర్వహించిన ప్రత్యేక విన్యాసంలో భద్రతా బలగాలు తమ అప్రమత్తత, నైపుణ్యం, సమన్వయ సామర్థ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించాయి. ఈ విన్యాసం ఈ నెల రెండవ తేదీ నుంచి ఐదవ తేదీ వరకు కొనసాగింది. వాస్తవ యుద్ధ పరిస్థితులను తలపించే విధంగా రూపొందించిన ఈ విన్యాసంలో, అడవుల్లో దాగి ఉన్న ముప్పులు, బందీలను అపహరించిన పరిస్థితులు, ఆకస్మిక దాడులు వంటి అంశాలను ఎదుర్కొనే విధానాలపై శిక్షణ నిర్వహించారు. నక్సల్స్ ప్రస్తుత కార్యకలాప శైలిని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ సాధన ద్వారా భద్రతా దళాలు యుద్ధ తంత్రాలు, వ్యూహాలు, ఆధునిక నైపుణ్యాలను సమన్వయపరిచాయి. ఈ విన్యాసంలో రాష్ట్ర పోలీస్ బలగాలు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాలు ప్రధాన స్పందన దళాలుగా పాల్గొనగా, కేంద్ర సాయుధ బలగాలు, విపత్తు నిర్వహణ దళాలు, అటవీ శాఖ, అగ్నిమాపక విభాగం, వైద్య బృందాలు, గూఢచారి విభాగాలు విస్తృత సహకారం అందించాయి. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా, సమర్థంగా స్పందించేందుకు అంతర్ విభాగ సమన్వయం ఎంత కీలకమో ఈ విన్యాసం స్పష్టంగా చాటింది. కీలక అంశాలపై దృష్టి ఈ విన్యాసంలో బందీల విముక్తి మిషన్లు, అడవుల్లో యుద్ధ తంత్రాలు, పేలుడు పరికరాలను గుర్తించి నిర్వీర్యం చేసే విధానాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ప్రతి దశలో సమయపాలన, సమాచార మార్పిడి, దళాల మధ్య అనుసంధానం ప్రధాన




లక్ష్యంగా కొనసాగింది. విన్యాసం ముగిసిన అనంతరం ఉపయోగించిన ఆయుధాలు, పరికరాల ప్రదర్శనను ఏర్పాటు చేసి, ఆధునిక భద్రతా సాధనాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రేహౌండ్స్ విభాగం ఆపరేషన్ల అధికారి డాక్టర్ సుమిత్ గరుడ్ మాట్లాడుతూ, ఈ విన్యాసం ద్వారా జాతీయ భద్రతా దళం మరియు రాష్ట్ర పోలీస్ బలగాల మధ్య సమన్వయం మరింత బలోపేతమైందని తెలిపారు. వాస్తవ ముప్పులను ఎదుర్కొనేందుకు ఒకటిగా పనిచేసే శక్తివంతమైన స్పందన వ్యవస్థ ఏర్పడిందన్నారు. ఇలాంటి విన్యాసాలు భద్రతా బలగాల సిద్ధతను పెంపొందించడమే కాకుండా, సంక్షోభ సమయాల్లో వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తాయని అధికారులు తెలిపారు. ప్రజల భద్రతను నిర్ధారించడంలో ఈ తరహా సాధనలు కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించారు.

# సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ

## సిఐఎస్ఎఫ్ సైకిల్ యాత్రికులకు సన్ స్కూల్ ఘన స్వాగతం

**భీమిలి, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిఐఎస్ఎఫ్ అద్వర్యంలో తీర ప్రాంత రక్షణకై మత్స్యకారులకు అవగాహన కొరకై భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. భీమిలి బీచ్ లైట్ హౌస్ సమీపంలో సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీకి స్థానిక ప్రజలు పూల వర్షంతో సాదర స్వాగతం పలికారు. పశ్చిమ బెంగాల్ లో బకాలి ప్రాంతంలో గత నెల 28న ప్రారంబమై కొచ్చిన్ లో ఫిబ్రవరి 22న ఈ సైకిల్ ర్యాలీ ముగియనున్నట్లు అధికారులు తెలిపారు. దేశం మొత్తం 3500 కిలోమీటర్ల తీర ప్రాంతాల్లో అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తీర ప్రాంత మత్స్యకారులకు దేశ రక్షణలో భాగంగా అవగాహన కల్పిస్తూ, తీర ప్రాంత రక్షణను తెలియజేస్తూ, దేశమంతా సైకిల్ యాత్ర చేస్తున్న 100 మంది బృందాన్ని స్థానిక సన్ స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు స్వాగతం పలుకుతూ వారికి అభినందనలు



తెల్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ పోర్ట్ అథారిటీ సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సతీష్ కుమార్ భాజపాయ్, డిప్యూటీ కమాండెంట్ వికాస్ కుమార్ సాహు, సైక్లిస్ట్ టీం అసిస్టెంట్ కమాండెంట్ డాక్టర్ సునీల్ కుమార్, గంటా నూకరాజు, సన్ స్కూల్ ఎన్సిసి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది మరియు పరిసర ప్రాంత ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా



**భీమిలి, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 3 వ వార్డు పరిధిలో రూ.1.27 కోట్ల విలువైన అభ్బివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అలాగే రూ.42 లక్షలతో ఆధునికీకరించిన కృష్ణా నగర్ కమ్యూనిటీ హాల్ కు ప్రారంభోత్సవం చేశారు. నేరెళ్లవలస కాలనీ, ఎగువ పేట, గొల్లలపాలెం, అప్పికొండ వారి వీధి, కృష్ణ కాలనీ, నల్లి వీధి తదితర ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్ల తదితర పనులను చేపట్టనున్నారు. నియోజకవర్గంలోని ప్రతి జీవీఎంసీ వార్డులో రూ. 15 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నాగేంద్ర, జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దారపాలెం లో ఘోరప్రమాదం

**ఆరిలోవ, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం, జీవీఎంసీ,13 వ వార్డు పరిధిలో గల దారపాలెం బిఆర్టిఎస్ రోడ్ లో ఆర్టీసీ బస్సును కారు ఢీకొన్న సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ప్రమాదంలో కారు నడుపుతున్న బంగారు రాజేష్ (35) అక్కడికక్కడే మృతి చెందాడు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై వరహాల నాయుడు తెలిపిన వివరాలు ప్రకారం కాకినాడకు చెందిన ఓ కుటుంబం ఎక్స్ యు వి 300 కారు లో శ్రీకాకుళం రాజమ్మ తల్లి ఉత్సవాలకు బయలు దేరి దారిలో సింహాచలం టెంపుల్ కి వెళ్లి అక్కడనుండి ధారపాలెం బి ఆర్ టి ఎస్ రోడ్ లో వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును అతి వేగంతో కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న ఇద్దరు పిల్లలు, ముగ్గురు వ్యక్తులు గాయాల పాలయ్యారు. ఈ ప్రమాదం చూసిన వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదంలో గాయపడిన వాళ్లను వాహనదారులు, స్థానికులు సాయంతో అపోలో ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన రాజేష్ ను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసు ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖలో జాతీయ సూపర్ క్రాస్ పోటీలు..

– ప్రేక్షకుల కోసం ప్రత్యేక వాహన పార్కింగ్ ఏర్పాట్లు

– ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

(పెద గంట్యాడ : మేజర్ న్యూస్)

విశాఖలో ఈ నెల ఏడవ తేదీన నిర్వహించనున్న జాతీయ స్థాయి సూపర్ క్రాస్ రేసింగ్ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు నగర ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరవుతున్న నేపథ్యంలో వాహనాల రద్దీ లేకుండా సులభంగా వేదికకు చేరుకునేలా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ పోటీలను వీక్షించేందుకు వచ్చే ప్రేక్షకులు



తమ ద్విచక్ర, నాలుగు చక్ర వాహనాలను నిర్ణయించిన ప్రదేశాల్లో మాత్రమే నిలిపివేయాలని పోలీసులు సూచించారు. గాజువాక, కంచరపాలెం ప్రాంతాల నుంచి వచ్చే వారు కాన్వెంట్ జంక్షన్ దిశగా వచ్చి పోర్ట్ పరిధిలోని రోడ్డుపక్కన వాహనాలను నిలిపివేసి చిలకల జంక్షన్ మీదుగా నడుచుకుంటూ వేదికకు చేరుకోవాలని తెలిపారు. పూర్ణా మార్కెట్, టౌన్ కొత్త రోడ్ వైపు నుంచి వచ్చే వారు గోపాల్ ఆటో జంక్షన్ సమీపంలో ఉన్న నగరపాలక సంస్థ మురుగు నీటి ట్యాంక్ వద్ద వాహనాలను నిలిపివేయాలని సూచించారు. నగర కేంద్ర ప్రాంతాల నుంచి వచ్చే వారు డాల్ఫిన్, అద్వానీ మార్గాల ద్వారా కాన్వెంట్ జంక్షన్ చేరుకుని పోర్ట్ లోపలి రోడ్డుపక్కన వాహనాలను నిలిపివేయవచ్చని తెలిపారు. అత్యంత ముఖ్య వ్యక్తుల అనుమతి పత్రాలు కలిగిన వారు మునిసిపల్ స్టేడియంలో తమ వాహనాలను నిలిపివేయాలని పేర్కొన్నారు. ప్రజలు పోలీసుల సూచనలను పాటించి సహకరిస్తే ఈ జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమం సజావుగా, విజయవంతంగా జరుగుతుందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా నగర ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి, శాంతియుతంగా కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు.. స్వయంగా పరిశీలించిన కలెక్టర్

**- క్యూలైన్లు, సౌకర్యాలపై అధికారులకు కీలక ఆదేశాలు**

**- 18న చక్రతీర్థం.. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని స్పష్టం**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీముఖలింగం క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి తో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, మంచినీటి వసతి, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ పనులను కలెక్టర్ పర్యవేక్షించారు. అత్యవసర సేవల కోసం మెడికల్ టీమ్స్, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉత్సవాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. భద్రత విషయంలో రాజీ పడకూడదని, సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ల ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**- చక్రతీర్థ యాత్రకు ప్రత్యేక ప్రణాళిక**

ఉత్సవాల్లో అత్యంత కీలకమైన చక్రతీర్థ స్నానాల ఏర్పాట్లపై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. 18వ తేదీన ఉదయం 10 గంటల వరకే భక్తులకు దర్శనాలు ఉంటాయని, మధ్యాహ్నం 12 గంటలకు చక్రతీర్థ యాత్ర ప్రారంభమవుతుందని ఆలయ సిబ్బంది ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 17వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచే ఒడిశా తదితర ప్రాంతాల నుంచి యాత్రికుల రద్దీ పెరుగుతుందని, వారందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్ స్థలాలు, ఇతర వసతులు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా చక్రతీర్థ స్నానాల రోజు భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, వంశధార నది తీరంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు కు సీసీటీవీ, పార్కింగ్ ప్రదేశాలు ,కంట్రోల్ రూమ్ లో ఉండవలసిన ఇతర శాఖల సిబ్బంది కి సూచనలు జారీ చేశారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో జిల్లా కలెక్టర్ తో పాటు రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, జలవనరులు శాఖల అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఒడిస్సా ధాన్యం ఆంధ్ర రైసుమిల్లులకు?

- మా రూటే సెపరేటు అంటున్న రైస్ మిల్లర్స్
- గత మూడు రోజుల క్రితం ఎల్ఎన్ పేట లో ఓ రైస్ మిల్లు వద్ద పట్టుబడిన ధాన్యం లారీ
- అధికారులు పట్టుకోవడం విడిచిపెట్టడం అంతా మామ్మోలే అంటున్న మిల్లర్ల యజమానులు
- మిల్లర్స్ బరితెగించడం వెనుక పాత్ర ఎవరిది!



**ఎల్ఎన్ పేట, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** గత నాలుగు రోజుల క్రితం మండలంలోని స్కాట్ పేట వద్ద ఓ రైస్ మిల్లువద్ద సుమారు 7 లక్షల విలువ చేసే ధాన్యం లోడ్ ను సివిల్ సప్లయ్ అధికారులు పట్టుకున్న సంగతి తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసినట్లు సంబంధిత రెవెన్యూ అధికారులు స్థానిక విలేఖర్లకు తెలిపారు... కేసు నమోదు చేసి నాలుగురోజు కావొస్తున్నా శుక్రవారం ఉదయం 6 ప్రాంతంలో ఒడిస్సా నుంచి మరో రెండు ధాన్యం లారీలతో లోడ్ లు రాగా ధనుకువాడ సమీపంలో ఉన్న ఓ రైస్ మిల్లునకు ఒక లారీ వెళ్ళింది . అందులో ఒక లారీ రావిచంద్రి అలికాం బత్తిలి రోడ్ పై సుమారు రెండు గంటల సమయం పాటు నిలుపుదల చేశారు. అధికారులు వస్తారని విషయం తెలియడంతో సరుబుజ్జిలి వైపు ఒక లారీ వెళ్లిపోయింది. మరొక లారీ రైస్ మిల్లు నుంచి ధనుకువాడ మీదుగా వెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. సంబంధిత అధికారులకు ఉదయం 7గం॥ల సమయంలో ఒరిస్సా నుంచి ధాన్యం లోడ్ లు మిల్లులకు వచ్చాయని పలువురు విలేఖర్లు సమాచారం ఇచ్చినప్పటికీ ఉదయం 10గంటల వరకు ఏ ఒక్క అధికారి రాకపోవడం విడ్డూరం.. అధికారులు నిర్లక్ష్యం వహించడంతో డే ఒ నైట్ ఒరిస్సా నుంచి ఆంధ్రాకు అక్రమంగా ధాన్యం రవాణ జరుగుతుంది. ఈ అక్రమ రవాణ అధికారులకు సమాచారం ఇచ్చినా చూసి చూడనట్లు వ్యవరిస్తూ రైస్ మిల్లర్స్ యజమానులకు అధికారులు ముందుగా సమాచారం ఇచ్చి అక్రమ రవాణ పనులు కొనసాగించుకుంటున్నారని పలువురు రైతుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం పరంగా ఒరిస్సా నుంచి ఎల్ఎన్ పేట మండలానికి ధాన్యం ఆక్రమ రవాణ ప్రతీ రోజు జరుగుతున్నప్పటికీ అధికారులకు తెలిసినా కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు సరైన దర్యాప్తు తీసుకొని ఈ అక్రమ రవాణాను అరికట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్ కు ఎలక్ట్రీషియన్ మృతి



**కొత్తూరు, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు బిసి కాలనీకి చెందిన మండూరి ప్రకాశరావు (62) అనేవ్యక్తి విధ్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. గత నలపై సంవత్సరాలు నుండి ఎలక్ట్రీషియన్ గా ప్రైవేట్ పనులు చేస్తూ కుటుంబ పోషణ చేస్తూ జీవిస్తున్నారు. మృతునకు భార్య , ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య జానకి ఇచ్చిన పిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ తిరుపతి రావు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన భర్త ప్రకాశరావు గత ఇరవై రోజుల నుండి ఉప్పర పేట గ్రామంలో కరెంట్ పనులకు వెళు న్నారని,అదేవిధంగా ఈ దినం కూడా పనులకు వెళ్లాడని భార్య జానకి పోలీసులకు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొంది. ఉదయం తొమ్మిదిన్నర గంటల సమయం లో విధ్యుత్ షాక్ కు గురై స్పృహ తప్పి పడిపోయాడని ఫోన్ రాగ ఉప్పరపేట విద్యుత్ పనులు చేస్తున్న ఝాన్సీ ఇంటికి వెళ్ళేటప్పటికి స్పృహ తప్పి ఉండడం చూసి, చికిత్స కోసం కొత్తూరు ఆసుపత్రి కి ఆటోలో తీసుకొని వెళ్లినట్లు మృతుడు భార్య ఝాన్సీ పేర్కొంది. డాక్టర్ పరిశీలించగా చనిపోయినట్లు నిర్ధారించారు. శవ పంచనామా అనంతరం శవాన్ని పోస్ట్ మార్టం తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.




# ఆర్థికపరమైన నష్టాన్ని తీర్చండి

**- మంత్రి అచ్చెన్నాయుడుకి యూటీఎఫ్ నాయకుల వినతి**



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** 11వ పిఆర్ సిలో జరిగిన ఆర్థికపరమైన నష్టానికి కూటమి హయాంలో న్యాయం జరుగుతుందని ఉద్యోగ ఉపాధ్యాయులు ఆశించారు. కాని ఎప్పుడో గడిచిపోయిన జులై రెండువేల ఇరవై మూడు నుండి అమలు కావలసిన పిఆర్సి కమీషన్ ను ఇంతవరకు నియమించ లేదు. ఐ ఆర్ ప్రకటించలేదు. బాకీ పడిన డిఏలు విడుదల చేయలేదు మెడికల్ రీయంబర్స్మెంట్ నిధులు విడుదల చేయలేదు ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తున్నప్పటికీ చెల్లించవలసిన ఇతర బకాయిలు పేరుకుపోతున్నాయి. దీనివలన ఉద్యోగులు ఆర్థికంగా,మానసికంగా తీవ్ర నష్టానికి గురి అవుతున్నారు. అందువల్ల పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి. 29 % ఐ ఆర్ ను . వెంటనే ప్రకటించాలి.

**- పెండింగ్ డిఏలను విడుదల చేయాలి**

ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూటామ్యాప్ ప్రకటించాలి. సిపిఎస్ రద్దు చేయాలి. మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలి. హెల్త్ కార్డుల, మెడికల్ బిల్సు సమస్యలు వెంటనే పరిష్కరించాలి. రానున్న బడ్జెట్ సమావేశాలలో పై సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా శ్రీకాకుళం జిల్లా శాఖ మెమోరాండం సమర్పించడం జరిగినది. మంత్రి సమస్యలన్నీ సావధానంగా విని త్వరలోనే పి ఆర్ సి కమిటీ వేస్తామని ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చడానికి ముఖ్యమంత్రి కూడా సుముఖంగా ఉన్నారని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి యుటిఎఫ్ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ బాబురావు బమ్మిడి శ్రీరామమూర్తి జిల్లా గౌరవాధ్యక్షులు కోరాడ వైకుంఠరావు జిల్లా కార్యదర్శిలు గొండు నారాయణ డి గణపతి రావు రాష్ట్ర కౌన్సిలర్లు బి తవి టమ్మ, కే దాలయ్య వై వాసుదేవరావు కోటబొమ్మాళి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి సింహాచలం బి ఆనందరావు నరసన్నపేట మండలం నుండి ఎన్ అప్పయ్య టి సుధీర్ టెక్కలి ప్రధాన కార్యదర్శి డి లక్ష్మీనారాయణ నందిగాం గణపతి రావు తో పాటు, కోటబొమ్మాళి మండలం నుంచి సుమారు 60 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# ఈ-పంటట నమోదును వేగవంతం చేయాలి



**నందిగాం, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** రైతన్నలు ఈ పంట నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ జేడీ త్రినాధ స్వామి అన్నారు. మండలం పెంటూరు, నర్సాపురం గ్రామాలలో వేసిన వరి పంటలను గురువారం ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి పి శ్రీకాంత్ వర్మ , వ్యవసాయ శాఖ సిబ్బంది, పలువురు రైతులు ఉన్నారు.




## సినిమా థియేటర్‌ను తనిఖీ చేసిన తహసీల్దార్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణం లో సన్ మాక్స్ థియేటర్ ను తహసీల్దార్ రాదాకృష్ణ మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. థియేటర్‌లో తహసీల్దార్ కలియ తిరిగి ప్రేక్షకులుకు అందుతున్న సౌకర్యలపై యాజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. అలాగే మరుగుదొడ్ల నిర్వహన సరిగా చెయ్యడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే థియేటర్‌లో మంచి నీరుతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈయనతో పాటు సర్వేయర్ శ్రీనివాస రావు, విఆర్ఒ మేఘన వున్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### డీజి లక్ష్మి ద్వారా అందుబాటులో ప్రజలకు అన్ని డిజిటల్ సేవలు

### మూడో వార్డులో డీజీ లక్ష్మి సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం పట్టణం మూడో వార్డులో డిజి-లక్ష్మి పేరుతో ఏర్పాటుచేసిన డిజిటల్ సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపేతం కావడానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ఈ కేంద్రం ద్వారా ప్రజలకు అన్ని రకాల డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజి- లక్ష్మి కార్యక్రమాన్ని డిజైన్ చేయడం జరిగిందని, తద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ సేవ కేంద్రం ద్వారా ఏర్పాటు చేసుకున్న మహిళలకు ఆదాయంతో పాటు చుట్టుపక్కల వాళ్లకు వివిధ రకాల సేవలు అందించగలుగుతారని అన్నారు. ప్రజల వద్దకే పాలన ప్రజల ఇంటికే సేవలు అన్న నినాదంతో కూటమి ప్రభుత్వం ఇటువంటి సేవా కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని, ఈ కేంద్రాలను ప్రతి వార్డులో మహిళలతో ప్రజల కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్, మెప్మా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు కిసాన్ మేళాను వినియోగించుకోవాలి

### - ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్



**సీతంపేట మేజర్ న్యూస్ :** రైతు కిసాన్ మేళా కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఐటిడిఏ పరిధిలోని 100 మంది గిరిజన రైతులకు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఆ మదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంకు పంపించినట్లు ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ తెలిపారు. ఈ సందర్భంగా రైతుల బస్సును పీవో శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన్ కేంద్రంలో రైతులకు వివిధ రకాల పంటలపై నూతన సాంకేతిక పద్ధతులను తెలియజేయడం జరుగుతుందని, అదే విధంగా క్షేత్రస్థాయిలో వివిధ రకాల పంట పద్ధతులు గూర్చి అవగాహన కల్పించనున్నట్లు పీవో తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కొత్తూరు, హిరమండలం, పాతపట్నం మండలాల నుంచి రైతులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని పీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, పీహెచ్‌వో ఎస్.వి.గణేష్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంబర జాతర హుండీ ఆదాయం 25.47 లక్షల రూపాయలు

### - చదురు గుడిలో ఆరు హుండీల ద్వారా 18.47 లక్షల రూపాయల ఆదాయం

### - వనం గుడి ఆరు హుండీల ద్వారా ఏడు లక్ష రూపాయలు - ముడుపులు స్వయంగా విప్పిన పరిశీలించిన ఈవో బి.శ్రీనివాస్

### - అసిస్టెంట్ కమిషనర్ ఎస్.రాజారావు పోలీస్ సమక్షంలో హుండీలు లెక్కింపు - కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ చైర్మన్ గ్రామ పెద్దలు





**మక్కువ, ఫిబ్రవరి 6, (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతగాంచిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ప్రధాన జాతర, మారు జాతర ముగియడంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. దేవాదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ రాజారావు పర్యవేక్షణలో , ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ సమక్షంలో పోలీస్, ధర్మకర్తల మండలి చైర్మన్, గ్రామ పెద్దల సమక్షంలో జాతర హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. చదురు గుడి, వనం గుడి హుండీ ఆదాయం 25 లక్షల 47 వేల 419 రూపాయలు ఆదాయం వచ్చింది.ముందుగా చదురు గుడిలో ఏర్పాటు చేసిన ఆరు హుండీలను లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. తదుపరి మధ్యాహ్నం వనం గుడిలో ఏర్పాటు చేసిన ఆరు హుండీలు గ్రామ పెద్దలు , పోలీస్ శాఖ సమక్షంలో తెరిచి లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. హుండీలో భక్తులు వేసిన ముడుపులను ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ గ్రామ పెద్దల సమక్షంలో స్వయంగా విప్పి పరిశీలించారు. చదురు గుడిలో ఏర్పాటు చేసిన ఆరు హుండీల ద్వారా 18 లక్షల 47 వేల 354 రూపాయలు ఆధాయం రాగా, వనం గుడిలో ఏర్పాటు చేసిన ఆరు హుండీల ద్వారాఏడు లక్ష 65 రూపాయలు ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ తెలిపారు. అలాగే చదురు గుడి హుండీల ద్వారా బంగారం 17.500 మిల్లీ గ్రాములు ,వెండి 118 గ్రాములు వచ్చినట్టు తెలిపారు. అలాగే వనం గుడి హుండీల ద్వారా భక్తుల నుండి బంగారం 10.20 మిల్లీ గ్రాములు, వెండి 125 గ్రాములు వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి బి శ్రీనివాస్ వెల్లడించారు. హుండీ ఆదాయం గత ఏడాది మే నెల 30 వ తేదీ నుండి ఈ ఏడాది జరిగిన ప్రధాన జాతర, మారు జాతర కలుపుకొని హుండీలు లెక్కింపు జరిగిందని ఈవో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు, చైర్మన్ నైదాన తిరుపతిరావు, మాజీ చైర్మన్లు పూడి దారి నాయుడు, వసంతల భాస్కరరావు, ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ, గొట్టాపు కృష్ణ మూర్తితో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు ఫ్రైడే డ్రైడే

### - కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే

### - గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పుడు







**గరుగుబిల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్రైడే డ్రైడే కార్యక్ర మంను నిర్వహించడం జరుగుతుందని మండల పరిధిలోని రావివలస గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పుడు అన్నారు. మండల పరిధి లోని రావివలస గ్రామంలో శుక్ర వారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ బొత్స అప్పుడు మాట్లాడుతూ దోమల వ్యాప్తికి నీటి నిల్వలు ప్రధాన కారణమని ఈమేరకు ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీలోని పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ ,ఫినాయిల్ వేయించడం జరుగుతుంద న్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బందితో పాటు వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

**పాలకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకంపేట పాలకొండ నందు విద్యార్థినీ విద్యార్థులకు పాలకొండ ఏరియా హాస్పిటల్ పీఎంఓఓ ఎన్ లక్ష్మణరావు గారు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన 14 మంది విద్యార్థులకు కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ బి వెంకట రమణ గారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం : యూటిఎఫ్ నేత విజయ గౌరి



బొబ్బిలి, ఫిబ్రవరి 05: మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటిఎఫ్ ఆధ్వర్యంలో వచ్చే విద్యా సంవత్సరానికి బడి ఈడు పిల్లల నమోదు కోసం, మన ఊరిబడిని మనమే కాపాడుకుందాం అనే కర్తవ్యంతో శుక్రవారం బొబ్బిలిలో పాత బొబ్బిలిలో అవేర్ నెస్ ప్రోగ్రాంను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరు అయ్యారు. ఆ వార్డు పాఠశాలలో పనిచేస్తున్న యూటిఎఫ్ పట్టణ శాఖ అధ్యక్షులు, జిల్లా కన్వీనర్ తేలు స్వామి నాయుడు గారి అధ్యక్షతన పేరెంట్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విజయ గౌరి మాట్లాడుతూ మన ఊరి బడులు ప్రజలు నిధులతోనే నిర్వహించబడుతున్నాయని, అటువంటి ప్రభుత్వ పాఠశాలలను మనమే కాపాడుకోవాలని, మన బడిలో చదివే పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని మన బడిలో విద్యార్థులను పెద్ద సంఖ్యలో జాయిన్ చేయాలని పిలుపునిచ్చారు. సీతానగరం మండలం యూటిఎఫ్ నాయకులు కృష్ణ దాసు మాష్టారు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు, స్వామి నాయుడు, హేమ సుందర్, రమేష్, ఆదినారాయణ, గోపాల్, పేరెంట్స్ పాల్గొన్నారు. మా ఊరి బడిని మేము కాపాడుకుంటాము... అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 13 మంది విద్యార్థులను నమోదు చేసారు.

## త్రాగునీటి సమస్యలు, ప్రోటోకాల్ ఉల్లంఘనపై ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు

చీపురుపల్లి ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో త్రాగునీటి సమస్యలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదంటూ మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులను ప్రశ్నించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యక్షురాలు వెంకట రమణమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారుల పనితీరుపైన స్థానిక ప్రజాప్రతినిధులు ప్రశ్నల వర్షం కురిపించారు. మండలంలోని గొల్లల ములగాం, నిమ్మలవలస, నడిపల్లి ప్రజాప్రతినిధులు త్రాగునీటి సరఫరా అధికారుల పనితీరుపైన ధ్వజమెత్తారు. సంకిలి ప్రాజెక్ట్ అధికారులు నీటి సరఫరా చేయడంలో విఫలం కావడంతో పాటు కనీసం అధికారులు ఎక్కడ ఉన్నారన్న విషయం కూడా ప్రజాప్రతినిధులకు తెలియకపోవడం ఆశ్చర్యకరమన్నారు. సంకిలి ప్రాజెక్ట్ అధికారులు ఉన్నట్టా లేనట్టా అంటూ ప్రశ్నించారు.




గ్రామీణ నీటి సరఫరాకు సంబంధించి అధికారులు నివేదిక సమర్పిస్తుండగా పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు పనితీరుపై విమర్శలు చేశారు. సంకిలి నీరు రాకపోగా ప్రస్తుతం వస్తున్న నీటి సరఫరా కూడా గ్రామాల వారీగా పైప్ లైన్లు లీకులు జరుగుతూ కలుషిత నీరు సరఫరా కారణంగా పలువురు రోగాల బారిన పడుతున్నారని ప్రజా ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పాఠశాలల వారీగా నిర్మించిన వాటర్ ట్యాంకుల పై కప్పులు కూడా నిర్మాణం జరగక పోవడంతో వాటిలో చెత్తాచెదారాలు చేరి ఆ నీటిని తాగుతున్న పలువురు విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని మండల విద్యాశాఖ అధికారి బూసినాయుడిని ప్రశ్నించారు. పాఠశాలలకు సంబంధించి త్రాగునీటి సరఫరా సక్రమంగా జరగకపోతే స్థానికంగా ఉన్న సర్పంచ్, ఎంపీటీసీలను సంప్రదించి విద్యార్థులకు మెరుగైన త్రాగునీటి అందించాలని కోరారు. విద్యా శాఖకు సంబంధించి అధికారులు కనీసం ప్రోటోకాల్ పాటించకుండా తెలుగుదేశం కార్యకర్తలతో గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించడం హాస్యస్పదంగా ఉందని వారన్నారు. విద్యా కమిటీ చైర్మన్ తో పాటు స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వాలన్న కనీస విజ్ఞానం విద్యాశాఖకు లేకపోవడం విచారకరమన్నారు. ఇటువంటి సభలు మరొకసారి గ్రామాల్లో నిర్వహిస్తే పాఠశాలలను మూసివేస్తామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు. ఆరోగ్య శాఖ అధికారులు తీరుపై ప్రజా ప్రతినిధులు అధికారులను నిలదీశారు. గ్రామాల్లో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో కనీసం సర్పంచ్, ఎంపీటీసీలను ఎందుకు ఆహ్వానించట్లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వలి రెడ్డి శిరీష, పతివాడ లక్ష్మి, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మండల పరిషత్ ఏవో ప్రవీణ్ కుమార్, చీపురుపల్లి మండలంలోని పలు పంచాయతీల సర్పంచ్ లు ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## మాదంభట్ల వలస గ్రామ ప్రజల కల... సాకారమైన వేళ...

– ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన సిసి రోడ్డు – ఇది బొబ్బిలి పులి బేబి నాయన చలువే అంటున్న గ్రామస్తులు – 50 లక్షలతో నిర్మితమవుతున్న సిసి రోడ్డు





తెర్లాం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ : ఎట్టకేలకు పాముల వలస పంచాయతీ మదుర గ్రామం మాదం భట్ల వలస గ్రామ ప్రజల కల సాకారిన వేళ.. బొబ్బిలి రాజు చేతి చలువ ఆ గ్రామానికి సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 50 లక్షలు నిధులు మంజూరు చేయించి ఆ గ్రామానికి శాశ్వత పరిష్కారం మార్గాన్ని చూపిన మహోన్నత వ్యక్తిగా బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్విఎస్ కేకే రంగారావు బేబీ నాయనను ఆ గ్రామస్తులు ఒక ప్రకటనలో శ్లాఘించారు. ఇక వివరాల్లోకి వెళితే... పాములవలస గ్రామపంచాయతీ ఏర్పాటు జరిగి సుమారు 50 ఏళ్లు కావస్తున్న మదుర గ్రామమైన మాదంబట్లవల గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేక ఆ గ్రామస్తులు అనేక మార్లు రోడ్డు సౌకర్యం కోసం ఎంతమంది ప్రజాప్రతినిధులను ప్రభుత్వాలను కోరినప్పటికీ ఫలితం కానరాలేదని ఆ గ్రామస్తులు ఎంతో దిగాలిగా తమ జీవితాలను నెట్టుకొస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి అమరపు సురేష్ కృషి పట్టుదల తో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్విఎస్కేకే రంగారావు బేబీ నాయను కోరగా ఆ రహదారి దుస్థితి చూసి చలించిన మన బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన దృష్టి సారించి ఆ గ్రామస్తుల కల నెరవేర్చేందుకు 50 లక్షల నిధులు మంజూరు చేయించి శాశ్వత రోడ్డు పరిష్కారానికి మార్గం సుగమం చేయడం పట్ల ఆ గ్రామస్తులు వేనోళ్ళ కొనియాడారు.. టెక్కలి వలస.. కాగం పంచాయతీ రోడ్డు ఆనుకొని గ్రామములోకి వెళ్లేందుకు సుమారు అర కిలోమీటర్ దూరం ఉన్న రహదారిని నేడు ఆ గ్రామ పెద్దలు అమరపు సురేష్ శంకుస్థాపన జరిపి పూజా కార్యక్రమంలో పాల్గొని రోడ్డు నిర్మాణానికి సహకరిస్తూ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణాన్ని వెనక బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు లక్ష్మశీ నాయుడు బొబ్బిలి ఏఎంసి చైర్మన్ నర్సు పల్లి వెంకట నాయుడు రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక ప్రధాన కార్యదర్శి మండల టిడిపి అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేశ్వరరావు వీరు గత ఎన్నికల్లో బేబీ నాయన దృష్టికి తీసుకు వెళ్లడం తద్వారా బేబీ నాయన అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఆ గ్రామానికి శాశ్వత రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. వీరి ప్రోత్సాహం అమరపు సురేష్ పనులు ప్రారంభించడం ఈరోజు సిసి రోడ్డు కల.సా కారం కావడం పట్ల ఆ గ్రామస్తులు వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటి కే బొబ్బిలి నియోజకవర్గం లో అభివృద్ధి పథంలో ముందుకు పోతున్న ఎమ్మెల్యే బేబీ నాయన కృషి సాహసం ప్రజలు గుర్తించడమే కాకుండా వారి చేస్తున్న కృషిని అభినందించక ఉండలేమని నియోజకవర్గ ప్రజలు చెప్పుకోవడం సముచితంగానే ఉంది. ఇలా నియోజకవర్గంలో అట్టడుగు బలహీన వర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాన్ని మంజూరు కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమని ప్రజలు చెప్పుకోవడం ముదావహం. మరి ఈ నేపథ్యంలో మాదంబట్లవలస గ్రామశీ వలే అన్ని మారుమూల ప్రాంతాల గ్రామాల్లో రోడ్లు రహదారులు పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా జరిగాలా కోరుకుందాం... మరి..!

## పార్టీ దిశా నిర్దేశాన్ని కమిటీ సభ్యులు పాటించాలి



గుర్ల ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) : పార్టీ దిశా నిర్దేశాన్ని కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు తెలిపారు. శుక్రవారం తెట్టంగి గ్రామంలో గ్రామ కమిటీ నియామకం పై గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కమిటీ సభ్యులు అందరూ కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల దృశ్య ఇప్పటినుంచే పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వైస్సార్సీపీ గ్రామ అనుబంధ కమిటీలు వేయడం జరిగింది. గ్రామ ఇంచార్జ్ పాలవలస రమణ. ఎంపీటీసీ లచ్చన్న. గ్రామ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ. రైతువిభాగం, బి.సి. విభాగం, యువజన, విద్యార్థి, ఎస్సి, సోషల్ మీడియా అధ్యక్షులుగా కోరాడ కిట్టమ్మ, జమ్ము సూరినాయుడు, జమ్ము శ్రీను, కలిశెట్టి నారాయణ రావు, పాండ్రంకి రాములు, బూర్లె జనార్ధన్ను నీ అప్పు చేసినట్లు తెలిపారు.

## బొప్పడాంలో మహిళలకు మగ్గం వర్క్పై శిక్షణ



నెల్లిమర్ల, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ : మండలంలోని బొప్పడాం గ్రామంలో అనసూయ ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్ (చేనేత పనులు)పై నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిర్వహిస్తున్నారు. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా బలపడాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశాలతో ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టారు. మహిళలు ప్రతి రంగంలో ముందుకు రావాలని, తమ ప్రతిభను చాటుకోవాలని ప్రోత్సహించే దిశగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని, మహిళా సాధికారతే సమాజాభివృద్ధికి బలమైన పునాది అనే నమ్మకంతో ఎమ్మెల్యే మహిళల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని, నేర్చుకున్న నైపుణ్యాలను స్వయం ఉపాధిగా మార్చుకుంటామని తెలిపారు. గ్రామాభివృద్ధి, మహిళా సాధికారత కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు వెల్లడించారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రజలంతా కృషి చేయాలి

### వైస్ ఎంపీపీ పాలవలస గౌరు



బాడంగి, ఫిబ్రవరి6, మేజర్ న్యూస్ : కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వైస్ ఎంపీపీ, రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు అన్నారు. బాడంగి మండలం లక్ష్మీపురం పంచాయతీ ఎరుకులపాకల గ్రామంలో శుక్రవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీపురం సర్పంచ్ పాలవలస పార్వతి, వైస్ ఎంపీపీ పాలవలస గౌరు నాయకత్వం వహించారు. వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు కుష్టు వ్యాధి నివారణ, లక్షణాలు, చికిత్స విధానాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పాలవలస గౌరు మాట్లాడుతూ, కుష్టు వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, తొలిదశలో గుర్తించి చికిత్స తీసుకుంటే ఎలాంటి సమస్యలు ఉండవని తెలిపారు. వ్యాధిపై అపోహలు విడనాడి, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలతో కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఇది మన అందరి సామాజిక బాధ్యతనే అనే విషయంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ చైర్‌పర్సన్‌గా సంధ్యారాణి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగర పంచాయతీలోని అన్నా క్యాంటీన్ పర్యవేక్షణ కమిటీ చైర్‌పర్సన్‌గా 14వ వార్డు కౌన్సిలర్ జనా సంధ్యారాణి నియమితుల య్యారు. ఈమేరకు ప్రభుత్వం శు క్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్ పర్సన్‌గా జన సంధ్యా రాణితో పాటు మరో ఐదుగురు సభ్యులను నియమించింది. కమిటీ సభ్యులుగా కె.పవన్ కుమార్ (వార్డు శానిటేషన్ సెక్రటరీ), ఎన్. సునీత (మహిళా సంరక్షణ కార్యదర్శి), సురకాశి కృష్ణమోహన్ (హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి), మురపాక లక్ష్మి (స్వయం సహాయక సంఘం సభ్యురాలు), కె.శివ (నగర పంచాయతీ ఇన్చార్జి అసిస్టెంట్ ఇంజనీర్) నియమితులయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సంధ్యారాణి విలేకరులతో మాట్లాడారు. తనకు చైర్‌పర్సన్ పదవికి సిఫారసు చేసిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవ్‌కి ధన్యవాదాలు తెలిపారు. అన్నా క్యాంటీన్ సక్రమ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపడతానన్నారు. అలాగే క్యాంటీన్ లో పారిశుధ్యం, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తానని చెప్పారు. అన్నా క్యాంటీన్ సేవలు అత్యధిక శాతం మంది వినియోగించుకునేలా చర్యలు చేపడతామని చెప్పారు. చైర్‌పర్సన్‌గా సంధ్యారాణి నియామకం పట్ల పలువురు జనసేన పార్టీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

## కొండపల్లికి ప్రతిష్టాత్మక అవార్డుపై కుమిలి నాయకుల అభినందనల వెల్లువ



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మకమైన పురస్కారం దక్కడంపై కుమిలి నాయకులు అభినందనలు వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి, ఎమ్మెస్ఎంఈ మంత్రైన శ్రీనివాస్ ప్రజా సమస్యల పనితీరుతో పాటు ప్రతిష్టాత్మకమైన ప్రెసిడెంట్ వాలంటీర్ సర్వీస్ పురస్కారం దక్కడం పట్ల తెదేపా నాయకుడు, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు దల్లి ముత్యాల రెడ్డితో పాటు కుమిలి పంచాయతీకి చెందిన దల్లి గౌతంరెడ్డి, గ్రామ అధ్యక్షుడు వెంకట్రావు, ఎస్సీ సెల్ నాయకుడు రమేష్, చేనేత సంఘ మాజీ అధ్యక్షుడు లక్ష్మణరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇళ్లు పన్ను 4 కోట్లు వసూలు లక్ష్యం



**రామభద్రపురం, మేజర్.న్యూస్ 6 పిబ్రవరి :** ఈనెల 15లోగా ఇల్లు పన్ను వసూళ్లు నాలుగు కోట్లు వసూలు లక్ష్యంగా పెట్టుకున్నామని డివిల్పిఓ కిరణ్ కుమార్ అన్నారు రామభద్రపురం మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బాడంగి బొబ్బిలి తెర్లాం రామభద్రపురం దత్తరాజేరు మెంటాడ గజపతినగరం పంచాయతీల్లో ఎంతవరకు కోటి 68 లక్షలు వసూలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. పంచాయతీల్లో ఇళ్ల పన్ను వసూలు ముమ్మరం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఈవోపీ ఆర్డీలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇల్లు పన్నుతో వచ్చిన నిధులతో పంచాయితీల్లో తాగునీరు వీధి దీపాలు పారిశు ధ్యం పనులు చేపడతామని ఆయన అన్నారు పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు స్వర్ణ పంచాయతీల్లో ఆన్లైన్ ద్వారా ఇల్లు పన్ను వసూలు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ పిఓపిఆర్డి వెంకటరమణ ఈవో సూరిబాబు పూడి కిరణ్ చింతల వాసు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు శిక్షణ కార్యక్రమం






**పూసపాటిరేగ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** మహిళా సంఘాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న విజన్ 2047కు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే విధంగా పూసపాటిరేగ మహిళా సమాఖ్య కార్యాలయంలో శిక్షణ కార్య క్రమాన్ని గత మూడు రోజులుగా నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా మహిళా సంఘాల్లో ఎవరు నిరక్షరాస్యులుగా ఉండరాదు అన్న లక్ష్యంతో మహిళా సంఘాలకు ఇప్పటికే అభ్యసన కార్యక్రమాలతో పాటు విద్య, ఆరోగ్యం, వ్యవ సాయం, పశుసంవర్ధక వంటి అంశాలపై శిక్షణా కార్య క్రమాలను శుక్ర వారం. కేంద్ర ప్రభుత్వం మహిళలను అత్యున్నత శక్తివంతులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాలు మరింత దోహదపడతాయని, మహిళా సంఘాలను ఆర్థికంగా, సామాజికంగా మరింత పరోభివృద్ధి చెందేందుకు ఈ శిక్షణా కార్యక్రమాలను వెలుగు అధికారులు దిగ్విజయంగా నిర్వహించారు. అదేవిధంగా ఏ గ్రామంలోనైనా 50 సంఘాలకు మించి ఉన్నట్లయితే ఆ సంఘాలను బైల నిర్వహించి సంఘాలను మరింత బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వెలుగు అధికారులు పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే బేబీ నాయన



**తెర్లాం, ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకోవాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌ఆర్‌కెకె రంగారావు బేబీ నాయన పిలుపునిచ్చారు .శుక్రవారం లింగాపురం టి.చిన్నయ్య పేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చెక్కుల రూపంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు బొబ్బిలి నియోజకవర్గంలో కోట్లు రూపాయలుముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వెచ్చించి ఎంతోమంది ప్రాణదాతలను కాపాడి వారి ఆరోగ్యం కుదుటపడి మనలో కలిసిమెలిసి తిరిగే లా ఉంటున్నందుకు ఎంతగానో సంతోషిస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆరోగ్యాన్నిస్తూ ప్రాణదాతగా నిలిచిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. అనంతరం చిన్నయ్య పేట పేట గ్రామంలో గోశా లను ఎమ్మెల్యే బేబీ నాయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు బొబ్బిలి ఏఎంసి చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు మాజీ ఎంపీపీ బోర్డుల సింహాచలం టిడిపి మండల అధ్యక్షులు నర్సు పల్లి వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రపు శంకరరావు కరణం రమేష్ రెడ్డి శంకరరావు తాన్న వెంకట నాయుడు ఆయా గ్రామాల పెద్దలు పలు గ్రామాల నుంచి విచ్చేసిన టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి : సిపిఐ




**నెల్లిమర్ల, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాలు ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకి సిపిఐ సంపూర్ణ మద్దతనిస్తుందని, ఈ సమ్మెను జయప్రద చేయాలని, సిపిఐ నెల్లిమర్ల మండల కార్యదర్శి మొయిద పాపారావు కోరారు. కొండగుంపాంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ, ఆర్థిక విధానాలు ప్రారంభమైన దగ్గర నుండి దేశంలో కార్మిక వర్గ హక్కులపై దాడి తీవ్రతరమైందని చెప్పారు. కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలు చేసే సాధించుకున్న చట్టాలను కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. అందులో భాగంగానే కార్మిక చట్టాల నన్నేటిని కుదించి నాలుగు కోడ్స్ గా తీసుకువచ్చిందనన్నారు. 8 గంటల పనిని 12 గంటలకు పెంచుతూ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ధ్వంసం చేసిందన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరారు. అలాగే రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, ఉద్యోగులకు ఈపీఎఫ్ కనీస పింఛను రూ.9వేలు ఇవ్వాలని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈనెల 12న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు కార్మిక సంఘాలు, రైతులు వ్యవసాయ కూలీలు ఈ సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో తాళాడ రామకృష్ణ, యడ్ల పైడి నాయుడు, పోలిపిల్లి సూరి పాల్గొన్నారు.

# 70 ఏళ్ల కల నెరవేర్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్రకు బ్రహ్మారథం పట్టిన కొత్త గళావల్లి ప్రజలు

## రూ. రెండు కోట్ల ఉపాధి నిధులతో నిర్మించిన రోడ్డు ప్రారంభోత్సవం





**బలిజిపేట ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) :** మండలం కొత్త గళావల్లి రోడ్డు పనులను రూ. రెండు కోట్ల ఉపాధి నిధులు కేటాయించి పనులు ఏడాది లోగా ప్రారంభించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకు శుక్రవరం సాయంత్రం కొత్త గలావల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే విజయచంద్రకు కు బ్రహ్మ రథం పట్టారు. 70 సంవత్సరాలుగా ఈ గ్రామం రోడ్డు కు నోచుకోలేనందున ఎన్నికల ముందు రోడ్డు పనులు ఏడాదిలోగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చి ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయ చంద్రకు పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. గ్రామానికి రోడ్డు వేసేందుకు ఏ నాయకుడు ముందుకు రాకపోయినా విజన్ ఉన్న నాయకుడు విజయ్ చంద్ర మాట నిలబెట్టుకొని మా మనసుల్లో చిరస్థాయిగా నిలిచా రన్నారు.

ఆ గ్రామస్తులంతా విజయ్ చంద్రకు అహర్నిశలు వెంట ఉంటూ దన్నుగా నిలుస్తామన్నారు. ఈ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అతని తనయుడు లోకేష్ బాబు 18 గంటలు కష్టపడుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న అన్నారు. ఈశకార్యక్రమంలో అధికారులు, మండల,పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమం నిప్పులా రగలాలి.. ఉప్పులా కాదు

## చెట్ల కింద మాటలు చల్ల కొచ్చి ముంత దాచినట్లేనా.. భోగాపురం 'మనభూమి-మన హక్కు' పై విశ్లేషకుల అభిప్రాయం..




**భోగాపురం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** నీరు.. నీరు.. నీరు.. రైతు కంట నీరు.. సిల్వర్ స్క్రీన్ మీద వచ్చే ఈ పాట ఎందరో హృదయాలను తట్టి కన్నీటి పర్యంతం చేసింది. కానీ నిజ జీవితంలో అదే రైతుల కంట కన్నీరు విడచి మా భూములను కాపాడండి అంటూ రోడ్డున పడే పరిస్థితి ఎందరో అమాయక రైతుల కష్టాన్ని బూడిద పాలు చేయడం అంటే ఇదేనేమో.. గత కొన్ని దినాలుగా భోగాపురం మండలంలో కొన్ని ప్రాంతాలలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలకు చెందిన పలువురు యజమానులు వచ్చి భూములను సర్వే చేపట్టి తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న పరిస్థితులను మనం చూస్తున్నాం. అయితే ఇలాంటి పరిస్థితుల్లో రైతులు సోలిపోకుండా ధైర్యంగా ముందడుగు వేసి భూహక్కు చట్టాన్ని కాపాడుకోవాలంటే కొందరు నిపుణులు, విశ్లేషకులు బహిరంగంగానే వారి నిర్ణయాలను వెలబుచ్చుతున్నారు. భోగాపురం, ముంజేరు, నందిగాం వంటి గ్రామాల్లో సుమారు 3వేల ఎకరాలకు పైగా భూములను తీసుకుంటామని అడపాదడపా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో పాటు, నేరుగా ఉన్నతాధికారులే ఆ భూముల పైకి వచ్చి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు చూపించడం అందరికీ తెలిసిందే. అయితే ఇప్పటివరకు ఈ ప్రాంతానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులతో పాటు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులను కూడా కలిసి వారి బాధలను విన్నవించుకున్నారు.

ఇప్పటికే విమానాశ్రయానికి సుమారు 3వేల ఎకరాలను సైతం మా ప్రాంతంలోని తీసుకున్నారని మరల ఇటువంటి దుశ్చర్యకు పాల్పడి మా భూములన్ని లాకుంటే మేము రోడ్డున పడాల్సిందే అంటూ వారి గోడును వెలబుచ్చుకుంటున్నారు. అయితే ఇన్ని చెప్పినా జిల్లాస్థాయి ఉన్నతాధికారుల తీరు మారకపోవడంతో భోగాపురం లో ఉన్న రైతులంతా ఉద్యమ బాట పట్టేందుకు శ్రీకారం చుడుతున్నారు.

అయితే ఈ ఉద్యమం చెట్ల కింద, పుట్లకిందో చేసే ఉద్యమం కాదని అవసరమైతే ప్రాణాలను పణంగా పెట్టి మా భూములను కాపాడుకుంటామన్నదే వీరందరి నిర్ణయం. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లోని





రైతులంతా కలిసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రైతుల సహకారంతో ఈ ఉద్యమం దేశవ్యాప్త ఉద్యమంగా తీసుకెళ్లాలనన్నదే వారి ఆలోచన. అయితే ఈ ఉద్యమం ఎవరు చేస్తారు ఎలా చేస్తారు? ఏ విధంగా చేస్తారన్నదే ప్రశ్నార్ధకంగా మారింది. పార్టీలకతీతంగా నేనున్నాను అంటూ వచ్చే ప్రతి రైతు చేయి చేయి కలిపి ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నదే వారి నిర్ణయంగా ఉందంటూ.. ఉండాలంటూ విశ్లేషకుల అంచనాగా చెప్పొచ్చు.

# రావుపల్లిలో గ్రామ "ముస్తాబు"పై భారీ ర్యాలీ

**సర్పంచ్ బొంతాడ మహేష్, ఎంపీడీవో పైడితల్లి ఆధ్వర్యంలో ర్యాలీ**

**గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై అవగాహన**

**గ్రామ ముస్తాబు విజయ వంతశీకు చర్యలు..సర్పంచ్ మహేష్**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు మహేష్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి ఆధ్వర్యంలో గ్రామ" ముస్తాబు" కార్యక్రమంతో పాటు, పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సందర్భంగా శుక్రవారం గ్రామంలో గ్రామ సచివాలయం సిబ్బంది ఆరోగ్య కేంద్రం సిబ్బందితోపాటు మహిళా సంఘాల సభ్యులు కార్యక్రమం ఒక్క ఆవశ్యకతమ తెలియజేసేందుకు ర్యాలీ నిర్వహించారు.గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ "ముస్తాబు" కార్యక్రమంను నిర్వహించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రావుపల్లిలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి.పైడితల్లిలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు మహేష్ మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలో నిర్వహించిన ర్యాలీకి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. గ్రామాల్లో ముస్తాబు కార్యక్రమమును విజయవంతం చేసేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ గ్రామ ముస్తాబు కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల్లో పరిసరాల పరిశుభ్రతపై అదే విధంగా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి వ్యాధులు ప్రబలవని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంజీ, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు

## - విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**పూసపాటిరేగ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** పూసపాటిరేగ పోలీసు స్టేషను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించి, పోలీసు స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. జాతీయ రహ దారిపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, మాట్లాడుతూ పోలీసు స్టేషను పరిసరాలు ఆహ్లాదకంగా, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా విని, వారి సమస్యనలు పరిష్కరించాలన్నారు. స్మార్ట్ పోలీసింగుతో ప్రజలకు మెరుగైన సేవలందించాలని, సాంకేతికతను పమర్థవంతంగా వినియోగించుకోవాల న్నారు. పోలీసు స్టేషను పరిధిలో ఎక్కువ సిసి కెమెరాలను అమర్చాలని, గస్తీ, జాతీయ రహదారిపై పెట్రోలింగును ముమ్మరం చేయాలని, రహదారి ప్రమాదాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషనులో రికార్డులు, సిడి ఫైల్స్, హిస్టరీ షీట్లు, నాన్ బెయిలబుల్ వారంట్లను జిల్లా ఎస్పీ సమీక్షించారు. మహిళలు, బాలలు, సైబరు, రహదారి భద్రత పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డయల్ 100/112 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, సంఘటనా స్థలంకు వెంటనే చేరుకొని, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పోలీసు సిబ్బంది కూడా హెల్మెట్ వినియోగించే విధంగా చూడాలన్నారు. పూసపాటిరేగ మండలం చల్లవానితోట పంచాయతీ కొండగుడ్డి గ్రామంలో జరిగిన హత్య కేసుకు సంబందించిన వివరాలను భోగాపురం రూరల్ సిఐని అడిగి తెలుసుకున్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా సాక్ష్యాలను సేకరించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషన్లులో దర్యాప్తులో ఉన్న వివిధ కేసులు కేసు డైరీలను, రికార్డులను జిల్లా ఎస్పీ పరిశీలించి, ఆయా కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎస్సీ సిఐ ఎ.వి.లీలారావు, పూసపాటిరేగ ఎస్ఐ ఐ.దుర్గా ప్రసాద్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# భూసార పరీక్షలతో అధిక పంట దిగుబడి

**బాడంగి, ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) :** మండలంలోని పింద్రంగివలస గ్రామంలో ఎన్ ఎం ఎన్ ఎఫ్ కార్యక్రమం కింద రైతుల పొలాల్లో భూసార పరీక్షలు శుక్రవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలు సేకరించి, భూమిలో ఉన్న పోషక లోపాలు తెలుసుకునే విధంగా పరీక్షలు చేపట్టారు. ఈ భూసార పరీక్షల ద్వారా నత్రజని, ఐరన్ తదితర కీలక పోషకాలు ఎంతమేరకు ఉన్నాయో, ఏవైనా లోపాలు ఉన్నాయో స్పష్టంగా తెలుస్తుందని, తద్వారా రైతులు తమ పంటలకు తగిన ఎరువులు వినియోగించుకోవచ్చని సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లోనూ దశలవారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాను అకస్మాత్తుగా పరిశీలించిన జిల్లా స్థాయి అధికారులు ఎన్ ఎఫ్ ఏ రమేష్, శంకర్రావు హాజరై రైతులకు మార్గదర్శకాలు అందించారు. అలాగే నంగి రెడ్డి గౌరు నాయుడు, టి.సత్యనారాయణ, ఐసిఆర్‌పి ఎం.ప్రియాంక



తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమం రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేయడంలో ఎంతో దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

## ఈ ఫామ్ ప్రాజెక్టుపై ప్రత్యేక శిక్షణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** వాల్‌మార్ట్ ఫౌండేషన్ మద్దతుతో అమలవుతున్న ఈ–ఫామ్ ప్రాజెక్ట్‌లో భాగంగా, గత రెండు రోజులుగా డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ సహకారంతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వెలుగు అసోసియేషన్, జట్టు ట్రస్ట్, బ్రెడ్స్ మరియు ఆర్ట్స్ సంస్థలు ప్రమోట్ చేస్తున్న దాదాపు 25 రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు మరియు వాటిని వినియోగించుకునే అవకాశాలపై విస్తృత అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఓల సీఈఓలు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు మరియు ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు. వ్యక్తిగతంగా రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు, అలాగే గ్రూప్ ఆధారిత పథకాలు, వివిధ రకాల సబ్సిడీలపై వివరాలను కూలంకషంగా వివరిస్తూ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ సంస్థ కార్యదర్శి సన్యాసి రావు అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా డిజిటల్ గ్రీన్ ప్రతినిధి కమలాకర్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యమైన ప్రతి ఎఫ్‌పిఓ ప్రభుత్వ పథకాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే, ఈ పథకాలు మరియు సబ్సిడీలను పొందేందుకు క్షేత్రస్థాయిలో సభ్యులను నియమించి ప్రత్యక్ష సహాయ సహకారాలు అందించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పథకాలకు దరఖాస్తు చేయడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే వారి దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో 50 మందికి పైగా ఎఫ్‌పిఓ సీఈఓలు మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చదువుకు వయసుతో సంబంధం లేదు

**ప్రతి ఒక్కరూ కనీస అక్షరాస్యత సాధించాలి**

**అక్షరాస్యత కేంద్రాన్నిలను సందర్శించిన ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్. డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ, వెలుగు ఏపీఎం కే భారతి**





**సీతానగరం, ఫిబ్రవరి 6 :** చదువుకు వయసుతో సంబంధం లేదని, ప్రతి ఒక్కరూ కనీస అక్షరాస్యత సాధించాలని ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. మండలంలో అమలవుతున్న వయోజన విద్యా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ఎంపీడీవో తో పాటు డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ. వెలుగు ఏపీఎం కే.భారతి మండలం పెదబోగిలా పంచాయతీ పరిధిలో హడ్కో కాలనీ జోగింపేట పంచాయతీలలో అక్షరాస్యత కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ మేరకు కేంద్రంలో నిర్వహిస్తున్న తరగతులను, అభ్యాసకుల హాజరును మరియు బోధనా పద్ధతులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవోలు స్వయంగా అభ్యాసకులతో మాట్లాడి, వారు నేర్చుకుంటున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. కొందరు అభ్యాసకులతో బోర్డుపై అక్షరాలు, అంకెలు రాయించి వారి ప్రగతిని పరీక్షించారు. కేంద్రంలో విద్యుత్ దీపాలు, త్రాగునీరు మరియు కూర్చునేందుకు అవసరమైన వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలోని నిరక్షరాస్యులందరినీ గుర్తించి, వారిని కేంద్రానికి వచ్చేలా ప్రోత్సహించాలని . కేవలం అక్షరాలే కాకుండా, సెల్ ఫోన్ వాడకం, బ్యాంకు లావాదేవీల. బాల్య వివాహాలు చేయకుండా వుండాలని, కుటుంబ ముస్తాబు, గ్రామ ముస్తాబు వంటి అంశాలపై కూడా ప్రాథమిక అవగాహన కల్పించాలని సూచించారు. అంకితభావంతో పనిచేస్తున్న వాలంటీర్లను అభినందిస్తూ, గైర్హాజరయ్యే అభ్యాసకులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లతో పాటు వెలుగు సీసీలు ఆనంద్, ప్రసాద్, గ్రామీక సంఘాల సభ్యులు. వివోఏలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం అభివృద్ధి ధ్యేయం ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పురపాలక సంఘం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు శుక్రవారం పురపాలక సంఘం బడ్జెట్, అత్యవసరసర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ పురపాలక సంఘంలోని 30 వార్డులు పరిధిలో 100 అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అన్ని పనులు ఒకే రోజు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. పురపాలక సంఘంలో కులాల పేరుతో వీధులు ఉండకూడదన్న ఆలోచనతో పేర్లు మార్చడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. చిన్న మాదిగ వీధి ని గుర్రం జాషువా నగర్,పెద మాదిగ వీధిని అరుంధతి నగర్, స్వీపర్వేదని లోటస్ స్ట్రీట్, రెల్లి వీధిని బిఆర్ అంబేద్కర్ స్ట్రీట్, చాకలి వీధిని జాస్మిన్ స్ట్రీట్ హరిజన వీధిని కన్సీరాం స్ట్రీట్, గాసి వీధిని జీవన్ రావు స్ట్రీట్ గా ఇకనుంచి పిలవడం జరుగుతుందని తీర్మానం చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. సమగ్ర రక్షిత నీటి పథకానికి నిధులు మంజూరయ్యాయని త్వరలో పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పురపాలక సంఘం స్థాయిని కార్పొరేషన్ స్థాయికి తీసుకు వెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందుకు కొన్ని పంచాయితీలు విలీనం చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. కార్పొరేషన్‌గా మారితే అనేక సౌకర్యాలు నిధులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. కార్పొరేషన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత పురపాలక కార్యాలయాన్ని ఆధునీకరించే ఆలోచన చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పురపాలక సంఘంలో 100 పనులు మంజూరు చేయడం జరిగిందని ఇంకా ఏదైనా వార్డుల్లో అభివృద్ధి పనులు చేయాల్సి ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాజకీయాలకతీతంగా పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని కూటమి ప్రభుత్వం లక్ష్యం అభివృద్ధిని అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అది రుజువు అయిందని ఎమ్మెల్యే అన్నారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా తయారు చేసేందుకు తొలిసారిగా కౌన్సిల్ సమావేశంలో ప్లాస్టిక్ వాటర్ బాటిల్ నిషేధాన్ని అమలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు అందుకే గాజు సీసాలతో నీరు అందించడం జరిగిందని వివరించారు. పట్టణ అభివృద్ధికి అవసరం మేరకు నిధులు మంజూరు చేస్తామని మంత్రి గారు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నడూ లేని విధంగా సమావేశాలు అనంతరం కౌన్సిలర్లకు చిరు కానుకగా ట్రావెల్ బ్యాగులు అందజేశారు. అంతా కలిసి సహపంతి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## సి.వి.రామన్ యంగ్ జీనియస్ఒలింపియాడ్‌లో సత్తా చాటిన శ్రీ జన్ స్కూల్ విద్యార్థులు

**విద్యార్థులను ఉన్నత శిఖరాలకు పంపిస్తున్న పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాసరావు**






**పార్వతీపురం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** సుచిరిండియా ఫౌండేసన్ ఆధ్వర్యంలో 33వ సర్.సి.వి.రామన్ యంగ్ జీనియస్ ఒలింపియాడ్–2025–2026లో విజయఢంకా మ్రోగించిన శ్రీజన్ స్కూల్ విద్యార్థులకు–రవీంద్ర భారతి ఆడిటోరియం, హైదరాబాద్‌లో జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భీమిలి నియోజక వర్గ యం.ఎల్.ఎ గంటా శ్రీనివాసరావు ,సినీ నటుడు శ్రీకాంత్ , యం.ఎల్.ఏ చింతమనేని ప్రభాకర్ , నటుడు శివాజీ రాజా చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు.

ఈ బహుమతులనందుకున్న విద్యార్థులలో పి.చందన శ్రీ, 4వ తరగతి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి బంగారు పథకం ని సాదించగా, జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని ముగ్గురు విద్యార్థులు–యం.లాలిత్య 3వ తరగతి,పి.మొక్షితాప్రియ 4వ తరగతి,కె.పార్థసారధి 5వ తరగతి,జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతులు ఇద్దరు విద్యార్థులు–డి.రుత్ 4వ తరగతి వి.ఉమామహేశ్ 7వ తరగతి,సాధించి వాళ్ళ సత్తా చాటారు. వీరు సాధించిన విజయం పట్ల పాఠశాల కరస్పాండెంట్ యు.శ్రీను, ప్రిన్సిపాల్ వి.నాగరాజు, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## వెన్నెల బుచ్చంపేట, సూరంపేట ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**– డిడిఓ రమేష్ రమణ, ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ**

**– కార్యదర్శులు పి.మురళి, ఏ.శశి భూషణ్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే**

**– పరిశుభ్రతతో వ్యాధులు దూరం డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ రమేష్ రమణ**








**సీతా నగరం, ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) :** పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అవుతాయని ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని డివిజన్ దెవలప్మెంట్ ఆఫీసర్ రమేష్ రమణ. ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని వెన్నెల బుచ్చంపేట. సూరంపేట గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం తోపాటు గ్రామం ముస్తాబు కార్యక్రమము గ్రామ పంచాయతీ కార్యదర్శులు పి.మురళి, ఏ.శశి భూషణ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేం దుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు ముందుగా డిడిఓ రమేష్ రమణ సూరంపేట సచివాలయాన్ని సందర్శించి సచివాలయ రికార్డులను పరిశీలించారు అనంతరం తమాట్లాడుతూ దోమల వ్యాప్తికి నీటి నిల్వలు ప్రధాన కారణమని ఈమేరకు ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగుపరచడం జరుగుతుందని .పంచాయతీల్లోని పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్, ఫినాయిల్ వేయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్.డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ. సచివాలయ వైద్య సిబ్బందితోపాటు వీఆర్వో అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజన్ బిల్డింగ్ 3పై ముగిసిన శిక్షణా కార్యక్రమం

– వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడి – సిసిలు తిరుపతిరావు, రామినాయుడు,లక్ష్మణరావు, చంద్రమోహన్,మరియదాసు – శిక్షణ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలి




**గరుగుబిల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీల పరిధిలోని వివోఏలు వివో ఓబిలు, ఎం ఎస్ ఓబిలకు విజన్ బిల్డింగ్ 3పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పెదిరెడ్ల అప్పలనాయుడు అన్నారు.మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నాలుగు రోజులు పాటు వివోఏ లు, వివో ఓబిలు, ఎంఎస్ ఓబిలకు ఎంసీ ఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్ 3 పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో వెలుగు ఏపిఎం పెదరెడ్ల అప్పలనాయుడు మాట్లాడారు.డ్వాక్రా మహిళలను లక్షాధికారులను చేయాలన్న లక్ష్యంతో ప్రభు త్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు.

ఇందులో భాగముగా ఎంసిఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్ 3పై శిక్షణ కార్యక్రమమును నిర్వహించ డం జరుగుతుందని పేర్కొన్నారు.ఈమేరకు వెలుగు వివోఏలు వివో ఓబిలు, ఎంఎస్ ఓబిలు శిక్షణ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం అప్పలనాయుడు కోరారు.

ఈకార్యక్రమంలో భాగముగా చేపట్టే కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి అందే విధముగా ఈ విజన్ ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ గ్రామాల పరిధిలో అమలు చేసే విధముగా ప్రణాళికలు రూపొందించాలని వివోఏలు, వివో ఓబిలు, ఎంఎస్ ఓబిలకు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు దిశ నిర్దేశం చేశారు. నాలుగు రోజులు పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు ఆధునిక సాంకేతి కతను అందించి రుణాల నిర్వ హణ,ఆర్థిక అవగాహన కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంగా వివో ఏలు,వివో ఓబిలు,ఎం ఎస్ ఓబిలకు ఈశిక్షణా కార్యక్రమమును నిర్వహిం చడం జరుగుతుందన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో కుటుంబాలు మరియు గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా భవిష్యత్తు ప్రణాళిక లు రూపొందించు కోవడం జరుగు తుందన్నారు.కుటుంబంలో ప్రతి ఒక్కరు లేదా కనీసం ఒకరైన వ్యాపారిగా ఎదిగేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు,బొంగు రామినాయు డు,వడిశాపు లక్ష్మణరావు,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు, కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి, కొప్పర రమేష్ , వివోఏలు వావిలపల్లి స్వాతి, బొబ్బిలి జ్యోతి, ఇజ్జురోతు గౌరీ, గుంట కల్పన గొట్టాపు జ్యోతి, గంట శ్రీదేవి, చింత ఉషారాణి, గులిపల్లి అనురాధ, ఓలేటి పావని,పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, అల్లు ఉషారాణి, అల్లు యశోద, బలగ పద్మ,గంట జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రాలు అందుకున్న పంచాయతీ కార్యదర్శులు

ప్రశంసా పత్రాలు అందజేసిన పిఆర్ అండ్ ఆర్డీ కమీషనర్ కృష్ణతేజ

బి.ఉదయ్ శ్రీ, బి.నరేష్, ఏ.శ్రీనివాసరావు, పి.సత్యనారాయణ, ఎం.శ్రీలక్ష్మి ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో వున్నారు

అభినందించిన ఎంపీపీ, ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవోలు – ఎంఎల్ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవోలు కేకే వర్మ, ఎం.శివ ప్రసాద్







**సీతానగరం, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల అభి వృద్ధితో పాటు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించిన పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖమిషనర్ మైలవరపు కృష్ణతేజ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవ రపు కృష్ణతేజ. ఎంపీడీవో లు పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పంచాయతీ కార్యదర్శు లకు ప్రశంసా పత్రాలను అందజేశా రు.ఈమేరకు మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు శత శాతం ఇంటి పన్నులు బకాయిలు వసూలు చేసిన నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ అభినందిం చడంతో పాటు ప్రశంసా పత్రమును అందజేశారు. ఇదే స్ఫూర్తితో ప్రభు త్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు సూచించారు. అదే విధంగా మండలం గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ కార్యక్రమా లను పగడ్బందీగా అమలు చేయడంతో పాటు లక్ష్యాలను సాధిం చడంలో తమదైన ప్రతిభ కనబ రిచిన గ్రామ పంచాయతీ కార్యదర్శిలు ఎం.శ్రీలక్ష్మి(కాసాపేట) బి.ఉదయ్ శ్రీ (కొత్తవలస) బి.నరేష్(బాలకృష్ణపురం) ఏ శ్రీనివాస రావు (బూర్జ). పి సత్యనారాయణ(దయాని ధిపురం), రాష్ట్ర పంచాయ తీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ ప్రశంసా పత్రాలను అందజేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు తమ విధి నిర్వహ ణలో చక్కని ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న నేపథ్యంలో మండల పరిషత్ అధ్యక్షులు బలగ రవణమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఎల్ఎన్ ప్రసాద్. డిప్యూటీ ఎంపీడీవోలు కేకే వర్మ. ఎం శివప్రసాద్‌తో పాటు మిగతా గ్రామపంచాయతీ కార్యదర్శులు. పలువురు ప్రజాప్రతినిధులు. పలు గ్రామాల పెద్దలు స్థానిక సర్పంచులు తో పాటు పలువురు అభినందనలు తెలియజేశారు.

# ప్రతిభ కనబరిచారు... ప్రశంసా పత్రాలు అందుకున్నారు

పిఆర్ అండ్ ఆర్‌డి కమీషనర్ కృష్ణతేజ ప్రశంసా పత్రాలు అందజేత

పువ్వల శిరీష,రాజేష్ కుమార్,పి సౌజన్య,వెంకటలక్ష్మిలు

అభినందించిన ఎంపీపీ రామారావు,ఎంపీడీవో పైడితల్లి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి పన్ను బకాయిలు శత శాతం వసూళ్లుతో పాటు చెత్త నుండి సంపద కేంద్రాల నిర్వహణ లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించిన నలుగురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీ ణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ చేతుల మీదు గా ప్రశంసా పత్రాలను అందు కోవడం జరిగింది.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన నేపద్యంలో పంచాయతీలలో జరిగిన ప్రగతిని పరిశీలించిన అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ పంచాయతీ కార్యదర్శులకు ప్రశంసా పత్రా లను అందజేశారు.మండల పరిధిలోని సుంకి, గొట్టివలస, దళాయివలస, వల్లరిగుడబ గ్రామ పంచాయతీల కార్యదర్శులు.పి రాజేష్ కుమార్, పువ్వల శిరీష,పి వెంకటలక్ష్మి, పి సౌజన్యలు గ్రామ పంచాయతీల అభివృద్ధితో పాటు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి ఉన్నతాధికారుల మన్ననలను పొందారు.ఈనేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు వచ్చిన నేపథ్యంలో డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబ రిచిన పంచాయతీ కార్యదర్శులకు ప్రశంసా పత్రాలను అందజేశా రు.ప్రతిభ కనబరిచిన పంచాయతీ కార్యదర్శులను ప్రోత్సహించడం వల్ల ప్రభుత్వ కార్యక్రమాలు మరింత విజయవంతంగా అమలు చేస్తారన్న ఉద్దేశంతో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఇదే స్ఫూర్తితో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పి రాజేష్ కుమార్, పువ్వల శిరీష, పి వెంకటలక్ష్మి,పి సౌజన్యలకు తెలియ జేశారు.గ్రామ పంచాయతీల్లో ప్రభు త్వ కార్యక్రమాలను పగడ్బందీగా అమలు చేయడంతో పాటు లక్ష్యా లను సాధించడంలో తమదైన ప్రతిభ కనబరిచిన సుంకి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి రాజేష్ కుమార్, గొట్టివలస పంచాయతీ కార్యదర్శి పువ్వల శిరీష, వల్లరి గుడబ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి సౌజన్య,దళాయివలస గ్రామ పంచాయతీ కార్యదర్శి పి వెంకట లక్ష్మిలు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకోవడం పట్ల మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లితో పాటు గ్రామ పంచా యతీ కార్యదర్శుల మండల సంఘ అధ్యక్షులు బంటు అప్పారావు, తిరుపతి భాస్కరరావు,సూరు శ్రీనివాసరావు,రంభ శశిభూషణ రావు, అడ్డూరి లలితకుమారి, బొంతల వైకుంఠరావు,నీరస రవి కుమార్,తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త జాతీయ సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు నాయకులు

**సీతానగరం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త జాతీయ సమ్మెను చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కారసాల సుబ్బరావమ్మ కోరారు ఈ మేరకు మండలంలో మన్యం జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు రెడ్డి వేణుతో కలిసి మరిపి వలస హైస్కూల్లో మాట్లాడుతూ మోడీ తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ల వలన కార్మికులు పని గంటల పెంపు, వేతనాల ఒప్పందం, మౌలిక సదుపాయాలు లాంటి తమ హక్కులు కోల్పోయి తీవ్రంగా నష్టపోతారని, ఈనెల 12వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త జాతి సమయంలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సిఐటియు నాయకులు పాల్గొన్నారు



# వనం గుడి ప్రాంగణంలో ప్రైవేట్ వ్యాపారి గుడిసె ఏర్పాటు

## ఆలయానికి అతి సమీపంలో ఏర్పాటు చేసిన స్పందించని అధికారులు

## నివ్వేరపోతున్న గ్రామస్తులు, భక్తులు

## గుడిసె ఏర్పాటుకు సహకరించిన సిబ్బందిని తొలగించాలంటూ డిమాండ్..?





**మక్కువ, ఫిబ్రవరి 6, (మేజర్ న్యూస్) :** రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన , ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శంబర శ్రీ పోలమాంబ వారి ఆలయ ప్రాంగణంలో ప్రైవేట్ వ్యక్తులు పాగా వేస్తున్నారు. వనం గుడి ప్రాంగణంలో ఆలయానికి అతి సమీపంలో సీసీ రోడ్డున అనుసరించి ప్రైవేట్ వ్యాపారం చేసుకునే వ్యక్తులు ఏకంగా తాటాకు గుడిసెనే నెలకొల్పడం అందర్నీ విస్మయానికి గురిచేసింది. గుడిసె ఏర్పాటుకు ఆలయంలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగి సహకరించినట్టు పలువురు ఆరోపిస్తున్నారు.? అమ్మవారి వనం గుడి ఆలయం ముందరే తాటాకు గుడిసె ఏర్పాటు చేసుకున్నప్పటికీ ఆలయ అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. సదరు గుడిసెలో జాతర సందర్భంగా అమ్మకాలు జరుపుకునేందుకు కొబ్బరికాయలు, అరటి పండ్లు, వంట సామగ్రితో పాటు మంచం కూడా కలిగి ఉండడం విశేషం.! దీనిని బట్టి పవిత్రమైన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి వనం గుడి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న తతాంగంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఆలయాలను తమ అడ్డాగా మార్చుకొని కొంతమంది ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పడానికి ఇది ప్రత్యేకమైన నిదర్శనం. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఒక ప్రైవేటు వ్యక్తి దర్జాగా గుడిసె ఏర్పాటు చేసుకుంటే.? ఆలయ అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారన్నది బహిరంగ విమర్శ.? ఈ విషయమై సంబంధిత అధికార యంత్రాంగం విచారణ చేపట్టి బాధ్యులైన సిబ్బందిపై కఠినంగా వ్యవహరించుకుంటే.? ఈ పరిణామం మరో విధంగా దారి తీసే అవకాశాలు రాకపోలేదని ఇటు గ్రామస్తులు, అటు పోలమాంబ అమ్మవారి భక్తులు కోరుతున్నారు.

# చిలకాంలో సిమెంటు రహదారులకు నిధులు మంజూరు

## – నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్తిబాబు – నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిలకాం గ్రామ పంచాయతీ పరిధిలో పలు చోట్ల సిమెంట్ రహదారుల నిర్మాణ ము నిమిత్తం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంజూరు చేయడం జరిగిందని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్య లు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) పేర్కొన్నారు. మండల పరిధిలోని చిలకాం గ్రామంలో శు క్రవారం స్థానిక విలేకరులతో అరకు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీ టీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనా రాయణ (సత్తిబాబు)మాట్లాడారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా చిలకాం గ్రామ పంచాయ తీలోని పలు వీధులలో సిమెంట్ రహదారుల నిర్మాణము నిమిత్తం నిధులు మంజూరు చేయాలని గడిచిన కొద్ది నెల క్రితం కురుపాం నియోజకవ ర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీ శ్వరిని కోరడం జరిగిందన్నా రు. ఈమేరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని పాత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి ద్వారపురెడ్డి దశరథ ఇంటి వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం ఆరు లక్షల రూపాయలు, వై శాంత నాయుడు ఇంటి నుంచి దాలమ్మ ఇంటి వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం 4 లక్షల 90 వేల రూపాయలు,అదే విధంగా చిలకాం గ్రామంలోని బీసీ కాలనీలో సిమెం టు రహదారి నిర్మాణంకు 6 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఇదే పంచాయతీ పరిధిలోని కారివలస గ్రామంలో సిమ్మెంటు రహదారి నిర్మాణం నిమిత్తం 9 లక్షల 80 వేల రూపా యలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. చిలకాం గ్రామ పంచాయతీలోని ఆయా వీధులలో సిమెంట్ రహదారుల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేయాలని కోరిన మీదట కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి నిధులు మంజూరు చేయడం పట్ల అరుకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపిటిసి సభ్య లు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) కృతజ్ఞతలు తెలియ జేశారు.

# బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సమీక్షా సమావేశం




**పార్వతీపురం (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు రుణాల మంజూరు ప్రక్రియలో బ్యాంకర్లు మరింత ఉత్సాహంగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగంతో బ్యాంకర్లు నిరంతరం సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. సరైన లబ్ధిదారులను గుర్తించి వారికి సకాలంలో రుణాలు అందజేయడం ద్వారా వినూత్న ఆలోచనలను ప్రోత్సహించవచ్చని, తద్వారా జిల్లా ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో ఆర్థిక క్రమశిక్షణతో పాటు ఆర్థిక అక్షరాస్యతపై బ్యాంకర్లు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి పేదవాడికి బ్యాంకింగ్ సేవలు అందేలా చూడాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని స్పష్టం చేశారు. జిల్లాలో ఆర్థిక అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్. సోమశేఖర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం. సుధా రాణి, జిల్లా ఖజానా అధికారి బి. ప్రసాద రావు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

## – విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి – ఎంపీడీవో ఏపీఓకి వినతి పత్రం



**సీతానగరం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, కొత్తగా తీసుకొచ్చిన వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సీతానగరం మండల అభివృద్ధి కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కారసాల సుబ్బరావమ్మ, పార్వతీపురం మన్యం జిల్లా మాజీ కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టంలో పని హక్కు గ్యారెంటీ ఉండేదని,కొత్తగా తీసుకొచ్చిన చట్టంలో పనిహక్కు గ్యారెంటీ లేదని గత చట్టంలో కేంద్ర ప్రభుత్వం 90% శాతం నిధులు కేంద్రం ప్రభుత్వం భరించాల్సి ఉండేదని,కొత్త చట్టంలో 60% శాతమే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని,మిగిలిన 40% రాష్ట్ర ప్రభుత్వాల భరించాలని, ఇది రాష్ట్ర ప్రభుత్వాలకు భారంగా మారి నిధులు చెల్లించకపోతే కూలీలకి ఉపాధి దొరికే అవకాశం ఉండదని, డిజిటల్ డిజిగ్నేషన్ యాప్ ద్వారా ప్రతి వేతన దారు ఫేస్ ఆధారిత హాజరు రెండు పూటలు ఉండాలని, ఎండ, నీడ ఉన్నా తలపైన చీర కొంగు వేసుకున్నపుడు కూలీలను గుర్తింపు జరగదు,ఆ సమయంలో ఫేస్ హాజరు కాకపోతే కూలీ డబ్బులు చెల్లింపులు జరగదని అన్నారు, కాబట్టి కొత్త చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలని లేని యెడల దేశావ్యాప్తంగా ఉపాధి కూలీలను ఐక్యం చేసి ఏప్రిల్ నెలలో ఛలో ఢిల్లీ (రాజ్యభవన్ )కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ,ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడ్డి ఈశ్వరరావు, ఆర్, రమణ మూర్తి, గవర వెంకటరమణ,ఉపాధి కూలీలు,సురగాల ప్రసాద్, సురగాల సూరి, కె.లక్ష్మణ్,వై, అమ్మడమ్మ, పిట్టల చిన్నమ్మి,తదితరులు పాల్గొన్నారు.

# చినగుడబ,ఉల్లిభద్రలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈమేరకు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాల రావు అన్నారు. మండల పరిధిలోని చినగుడబ,ఉల్లిభద్ర గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం తోపాటు గ్రామం ముస్తాబు కార్యక్రమము గ్రామ పంచాయతీ కార్యదర్శులు తిరుపతి భాస్కరరావు, సూరు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేం దుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ డిప్యూటీ ఎంపీడీవో గోపాలరావు మాట్లాడుతూ దోమల వ్యాప్తికి నీటి నిల్వలు ప్రధాన కారణమని ఈమేరకు ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీల పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. పంచా యతీల్లోని పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయిం చడంతో పాటు బ్లీచింగ్ ,ఫినాయిల్ వేయించ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి మాదలింగి ధనంజయ రావు,తెలుగుదేశం పార్టీ నాయకులు కలమట అరుణ్ కుమార్, దుప్పాడ పాపినాయుడు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు తిరుపతి భాస్కరరావు,సూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో గ్రామ సచివాలయం సిబ్బందితో పాటు వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీ తెలుగు ఆట కొత్త సీజన్ ఫిబ్రవరి 7న ప్రారంభం

**– ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు – టీవీ కంటే 48 గంటల ముందుగానే ప్రతి గురు, శుక్రవారాల్లో జీ5లో**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** తెలుగుప్రేక్షకులకు ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలని అందిస్తూ వినోదం పంచుతున్న జీతెలుగు ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకురావడంలోనూ ముందుంటుంది. తెలుగు టెలివిజన్చరిత్రలో అత్యంత ఆదరణ పొందిన డాన్స్ రియాలిటీ షో జీ తెలుగు 'ఆట'. ఈకార్యక్రమంతో ఎందరో ప్రతిభావంతులైన డాన్సర్లను వెలుగులోకి తీసుకొచ్చిన జీ తెలుగుఆట సరికొత్త సీజన్తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. బుల్లితెర పాపులర్డాన్స్ షో 'ఆట' సరికొత్త సీజన్ ఫిబ్రవరి 7న ప్రారంభం, ప్రతి శని, ఆదివారాల్లోరాత్రి 9గంటలకు, మీజీ తెలుగులో.. ఫిబ్రవరి 5 నుంచి ప్రతి గురు, శుక్రవారాల్లోకొత్త ఎపిసోడ్స్ టీవీ కంటే 48 గంటల ముందే మన జీ5లో! ఎందరోప్రతిభావంతులను వెండితెరకు పరిచయం చేసిన ఆట సరికొత్త సీజన్కి ఎనర్జిటిక్ యాంకర్సుధీర్ వాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఆట టైటిల్ కోసం నలుగురు మెంటర్స్ కావ్య, విష్ణుప్రియ, వంశీ, సమీరాభరద్వాజ్ మార్గదర్శకత్వంలో 16మంది ప్రతిభావంతులు పోటీపడనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి రాధికాశరత్కుమార్, కొరియోగ్రాఫర్జానీ మాస్టర్, మెగాడాటర్ నిహారికా కొణిదెల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. ఆటసరికొత్త సీజన్ ప్రారంభ ఎపిసోడ్లో అద్భుతమైన ప్రదర్శనలతో . కంటెస్టెంట్స్పోటీపడనున్నారు. ఇటీవల బ్లాక్బస్టర్ హిట్ సాంగ్స్ 'సూసేకి అగ్గిపుల్ల', 'చుట్టమల్లే', 'గిర గిర గిర'వంటి పాటలకు అద్భుతమైన కొరియోగ్రఫీతో కంటెస్టెంట్లు, మెంటర్లు డాన్స్ చేసి అలరించనున్నారు. అంతేకాదు, యాంకర్సుధీర్ ప్రస్థానంపై కంటెస్టెంట్ అక్షత ప్రదర్శన అందరినీ ఆకట్టుకోనుంది.కొరియోగ్రాఫర్గా రాణిస్తున్న రాప్టర్ యువరాజ్ కంటెస్టెంట్గా ఆట టైటిల్ పోరులోదిగనున్నారు. అద్భుతమైన ప్రదర్శనలు.




# మండల స్థాయి గణిత క్విజ్ పోటీలులిప్రథమ స్థానంలో నిలిచిన కుంటిభద్ర ఉన్నత పాఠశాల



**కొత్తూరు, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన మండల స్థాయి గణిత క్విజ్ పోటీలలో కుంటిభద్ర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం లో నిలిచింది. ద్వితీయ స్థానం మెట్టూరు జడ్ పి ఉన్నత పాఠశాల, తృతీయ స్థానంలో కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కైవసం చేసుకొంది.గణిత క్విజ్ పోటీలకు మండల స్టాయిలో విశేష స్పందన వచ్చింది. మండలంలో గల ప్రాథమికొన్నత, ఉన్నత, కేజీబివి పాఠశాల ల నుండి పన్నెండు టీమ్ లు పాల్గొన్నాయి. వాటిని స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించిన తర్వాత ఆరు టీమ్ లు నిలిచాయి. విజేతలకు మండల విద్యా శాఖ అధికారి యన్ శ్రీనివాసరావు, కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం ఎ చిన్నమ్మడు అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా యం ఇ ఓ శ్రీనివాసరావు మాస్టలాడుతూ నిజ జీవితంలో గణితం ఎంతో ముడిపడి ఉందని, గణితంలో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులు మిగిలిన సబ్జెక్టులలో రానించ గలుగుతారని ఆయన అన్నారు.విద్యార్థుల మేధస్సు, మానసిక ఉల్లాసానికి గణితం ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుల వేదిక మండల కో ఆర్డినేటర్ దండు ప్రకాశరావు, గణిత ఉపాధ్యాయులు బాలరాజు మహంతి , యల్ గోవర్ధనరావు,కాంతారావు, టి శ్రీనివసరావు భాస్కరరావు,కొండయ్య , జి శ్రీనివాసరావు, వి దివ్య, యం శాంతారావు, యం పసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎంపికైన డీఎస్పీ



**రణస్థలం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** గ్రూప్–1లో డీఎస్పీగా ఎంపికైన ఎచ్చెర్ల మండలం, షేర్ మహమ్మద్ పురం గ్రామానికి చెందిన మాజీ టీడీపీ జిల్లా అధ్యక్షులు చౌదరి బాబ్జి తనయుడు డీసీఎమ్ఎస్ చైర్మన్ అవినాష్ భార్య సంపతిరావు శివనాగగౌరి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి దంపతులకు ఎమ్మెల్యే ఎన్ఈఆర్ దంపతులు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేసారు. భవిష్యత్‌లో ఎచ్చెర్ల నియోజకవర్గంనకు మంచి పేరు తీసుకొని రావాలని ఆశాభావం వ్యక్తం చేసారు.

# వైకాపా నాయకుల తీరు హేయం...

**– రాష్ట్ర పొందర కార్పొరేషన్ చైర్మన్ దామోదర నరసింహులు**



**నరసన్నపేట, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** అంబటి రాంబాబు తీరు పై రాష్ట్ర కూరాకుల/పొందర కార్పొరేషన్ చైర్మన్ దామోదర నరసింహులు శుక్రవారం మండిపడ్డారు.వైసీపీ నాయకులలో అధికారం లేకపోవడంవలన అసహనంతో పిచ్చి పట్టిన తీరు కనిపిస్తుందని, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్ర ప్రసాదంపై జరిగిన అపరాధాన్ని రాష్ట్రవ్యాప్తంగా భక్తులు ఖండిస్తుంటే, దాన్ని మళ్లించేందుకు వైకాపా నేతలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని దామోదర నరసింహ అన్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన కుసంస్కారహీన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తప్పును ఒప్పుకోకుండా, గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, మాతృమూర్తులపై కించపరిచేలా మాట్లాడటం అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అధికారాన్ని కోల్పోయినా అహంకారం తగ్గలేదని, దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారికి శ్రీనివాసుడి శిక్ష తప్పదని, రాజకీయ లబ్ధి కోసం సనాతన ధర్మాన్ని, భక్తుల విశ్వాసాలను అవమానించే వైకాపా నైజాన్ని ప్రజలు ఎండగడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకులకు జ్ఞానోదయం కలగకపోవడం దురదృష్టకరమని, నీచ రాజకీయం పక్కన పెట్టాలన్నారు.

# సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు..



**నరసన్నపేట, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు ఏడు తరగతుల విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలను నిర్వహించారు.సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు అన్ని మండలాలలో నిర్వహించారు. నరసన్నపేట మండల స్థాయి కార్యక్రమం సత్యవరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగింది. మండలంలో గల 13 ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి 52 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ప్రథమ స్థానాన్ని కంబకాయ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు దక్కించుకున్నారు, ద్వితీయ స్థానం గుండువిల్లి పేట ఎం జె పీ ఏ పీ పాఠశాల విద్యార్థులు, తృతీయ స్థానాన్ని సత్యవరం జడ్పీహెచ్ విద్యార్థులు దక్కించుకున్నారు. మండల ప్రతినిధులు బి. కేశవరావు, గురునాథం, నూకరాజు, చిన్ని కృష్ణం నాయుడు, పి. అప్పలనాయుడు, ఐ. ఈశ్వరరావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా నైస్ ఫౌండేషన్ స్థాపన దినోత్సవం



**రణస్థలం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** నైస్ ఫౌండేషన్ స్థాపన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 2002 సంవత్సరం నుంచి 2026 వరకు సంస్థ నిరంతరంగా సేవలు అందిస్తూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తూ ముందుకు సాగుతోంది. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం నైస్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ప్రాథమిక వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ బింగి రవితేజ మాట్లాడుతూ, సంస్థ స్థాపన నుంచి ఇప్పటి వరకు వేలాది మంది పేదలకు వైద్య సహాయం అందించామని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవలు అందిస్తూ ఆరోగ్య రంగంలో మరింత ప్రభావం చూపాలని నైస్ ఫౌండేషన్ సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు.

# విద్యాంజలి 2.0 శిక్షణా కార్యక్రమం..



**నరసన్నపేట, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో విద్యాంజలి 2.0 మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్ సమావేశ మందిరం నందు శుక్రవారం నిర్వహించడం జరిగింది. సమగ్ర శిక్ష సీఎంఓ శ్రీధర్, ఏ ఎం ఓ సుధాకర రావులు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలనుసారం పాఠశాల స్థాయిలో దాతలను సేకరించి విద్యాంజలి 2.0 పోర్టల్ లో నమోదు చేసి పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకునేందుకు దోహదపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలి నాయుడు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్లు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మంత్రి పర్యటన



**నందిగాం, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం లో నేడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి లికింజరాపు అచ్చెన్నాయుడు పర్యటించనున్నారు పర్యటన వివరాలు 3:30 గంటలకు బెజ్జిపల్లి రోడ్డు లి ప్రారంభోత్సవం, 4:30 గంటలకు పోతులూరు రోడ్డు ప్రారంభోత్సవం 5:00 గంటలకు చిన్నతామరపల్లి రోడ్డు ప్రారంభోత్సవం మరియు చిన్నతామరపల్లి గ్రామంలో ఇల్లు పట్టాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. అని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్ పేర్కొన్నారు.కావున మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనీ, కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

## మల్లవరం పంచాయతీలో వైఎస్ఆర్ పార్టీ నూతన కమిటీ నియమకం



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మల్లవరం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలు ఎంపికలో భాగంగా ఎం జగన్నాధపురం క్లస్టర్ ఇంచార్జ్ భీముని వెంకటేశ్వరరావు గారు మరియు గ్రామ పరిశీలకులు కొండకర్ల ఎంపీటీసీ కట్టుమూరి శ్రీనివాసరావు గారు వారి ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఎంపిక చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ గ్రామ పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు రవీందర్ రాజు ఎం జగన్నాధపురం ఎంపీటీసీ సభ్యులు రావి నాగలక్ష్మి శోభన్ బాబు గారు కసిరెడ్డి సూరిబాబు చందక శ్రీనివాసరావు మరియు ధూళి బాలకృష్ణ మడిక వెంకటరమణ కిల్లాడి చినబాబు పతివాడ వరాహాలు మల్లవరం గ్రామపంచాయతీ వైఎస్ఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చినపాచిల గ్రామాన్ని అభివృద్ధిలో పరుగు పెట్టిస్తా

### : ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు



**రావికమతం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మండలంలో చినపాచిల గ్రామం అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ప్రకటించారు. గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న డ్రైనేజీ సిమెంట్ రోడ్డు, 96 లక్షలతో నిర్మించనున్న ఇంటింటికి కులాయి పథకానికి శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో చిన పాచిలి గ్రామస్తులు మొదటినుంచి తనకు అండగా ఉంటున్నారని తెలిపారు. దీనికి కృతజ్ఞతగా గ్రామంలో రోడ్లు డ్రైనేజీలు త్రిదర మౌలిక సౌకర్యాలు కు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కళ్యాణ మండపం నిర్మాణానికి తొందర్లోనే నిధులు మంజూరు చేస్తామన్నారు. జలజీవన్ మిషన్ లో భాగంగా ఇంటింటికి కులాయి పథకం ద్వారా త్వరలోనే త్రాగునీరు అందించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్ మాట్లాడుతూ గ్రామానికి ఇంటింటికీ త్రాగునీరు అందించేందుకు 2019లోనే శాఖపరమైన ఆమోదం లభించినప్పటికీ రాజకీయ విభేదాలు నేపథ్యంలో పనులు నిలిపివేసారని తెలిపారు ఎమ్మెల్యే గారి చొరవతో తిరిగి పనులు నేడు ప్రారంభించుకున్నామని తెలిపారు.

## బీల లక్ష్మణరావు మృతికి దేశంనాయకులు సంతాపం



**మునగపాక, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, బేల లక్ష్మణరావు మృతదేహం పై తెలుగుదేశం జెండా కప్పి నివాళులు అర్పించారు, ఈ యొక్క అంతిమ యాత్రలో నియోజకవర్గ దేశం నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, పప్పల చలపతిరావు, కర్రి సాయి కృష్ణ, భీమర శెట్టి శ్రీనివాసరావు, ఆడారి మంజు, పెంటకోట విజయ్, మల్ల నరసింగరావు, ఆడారి జగన్నాథరావు, మల్ల శేషు, గోసాల గోవింద,కాండ్రేగుల శంకర్, ఆడారి బాలాజీ, ఆడారి యోగేశ్వరరావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో, టాటా ఏసీ, మోటార్ ట్రాన్స్ పోర్టు కార్మికులు ఫిబ్రవరి 12 సమ్మెలో పాల్గొంటాం

### : సిఐటియు




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్త సమ్మెలో ట్రాన్స్ పోర్టు కార్మికులు పాల్గొనాలని ఈరోజు అచ్చుతాపురం లో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము ,మండల కన్వీనర్ కే సోము నాయుడు మాట్లాడుతూ రోడ్ ట్రాన్స్ పోర్టు పైన ఆధారపడి వేలాది మంది ఉపాధి పొందుతున్నారు డ్రైవర్లు, డ్రైవర్ కం ఓనర్లు ,ఆటో, టాక్సీ ,మెకానిక్, లారీ , బస్, క్రేన్, టాక్టర్ వంటి వాటిపై స్వయం ఉపాధి పొందుతూ ఉన్నారు బిజెపి ప్రభుత్వం మోటార్ వెహికల్ సవరణ చట్టం 2023 తీసుకొచ్చి రవాణారంగంపై భారాలు పెంచింది ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తేవడం వల్ల కార్మిక చట్టాలను సమాధి చేసింది పనిగంటలకు పరిమితి లేదు సంక్షేమ చట్టం గురించి ఊసే లేదు. యాక్సిడెంట్లో డ్రైవర్లకు వైద్య సదుపాయం గురించి గానీ మృతి చెందితే చట్ట ప్రకారంగా రావాల్సిన నష్టపరిహారం పైన స్పష్టత లేదు ట్రాన్స్పోర్ట్ కంపెనీలో యూనియన్ పెట్టుకునే అవకాశాలు లేవు వాహనాలు ఇన్సూరెన్స్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ,ఆర్టీవో ఆఫీస్ లో చలానా చార్జీలు ,టోల్గేట్, రోడ్ టాక్స్ ,గ్రీన్ టాక్స్ ,ఫిట్నెస్ సర్టిఫికెట్స్ వంటివి పెట్రోల్, డీజిల్ ధరలు అన్ని పెంచారు మరోవైపు నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతున్నాయి దీంతో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు జీవితాలు సుడిగుండంలోనికి నెట్టబడుతున్నాయని, మహిళలకు ఉచిత బస్సుతో కిరాయిలు లేక జీవితాలు రోడ్డు పాలు అవుతున్నాయి డ్రైవర్లకు నెలకు 30000 జీతం ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని , వాహన మిత్ర పథకానికి ఎటువంటి షరతులు లేకుండా అర్హులైన డ్రైవర్ల అందరికీ అమలు చేయాలని జరిగే ఫిబ్రవరి 12 సమ్మెలో ట్రాన్స్పోర్ట్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యువశక్తి ఆటో యూనియన్ నాయకులు కాకి శీను పోలార్ గోవిందు దమ్ము శేఖర్ మరిడమాంబ ఆటో యూనియన్ నాయకులు పి పైడికొండ పి లోవరాజు ఎం సూరిబాబు శ్రీ శ్రీ విజయ దుర్గ టాటా ఏసీల యూనియన్ కె వరబాబు ఎస్ మోహన్ బి శ్రీను శ్రీ కనకదుర్గ ఆటో యూనియన్ కె ఆనంద్ టి సంజీవి ఎం అప్పలనాయుడు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## పోతురాజు బాబు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాజు



**రావికమతం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణ పిలవ పోతురాజు బాబు ఆలయ ఉత్సవాల ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు పరిశీలించారు. ఈనెల 15 నుంచి 17 వరకు ఇక్కడ ఉత్సవాలు భారీ స్థాయిలో జరగనున్న విషయం తెలిసిందే. గతానికి భిన్నంగా ఈ ఏడాది ఆలయం వరకు అన్ని రకాల వాహనాలు అనుమతించాలని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు ఆదేశించిన విషయం కూడా తెలిసింది. గతంలో దేవాలయానికి నాలుగు కిలోమీటర్లు దూరంగా వాహనాలు నిలిపివేయడం వలన భక్తులు పోతురాజు బాబు దర్శించుకోకుండా వెను తిరుగుతున్నారని ఎమ్మెల్యే గుర్తించారు. ఈ మేరకు ఇరుకుగా ఉన్న రోడ్లు విస్తరించడం, వాహనాలు రావడానికి, పోవడానికి వేర్వేరు మార్గాలను కొత్తగా నిర్మించాలని గతంలో ఆదేశించారు. ఈ పనులను స్వయంగా పార్టీ చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు తదితరులు కు అప్పగించారు. జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నప్రసాదానికి ఏర్పాటు చేయనున్న 28 కౌంటర్లు ప్రాంతం కూడా పరిశీలించారు. యాత్రికులు విశ్రాంతి తీసుకోవడానికి ఒక ఎకరం స్థలంలో షామియానాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు తాసిల్దార్ అంబేద్కర్ ఎండిఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోయాలుక్కాస్ వారి 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్లరీ షో' విశాఖపట్నంలో ఫిబ్రవరి 6 నుండి 22 వరకు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, ఫిబ్రవరి 6, 2026 నుండి విశాఖపట్నంలోని సంపత్ వినాయక టెంపుల్ వద్ద ఉన్న తమ షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యూయలరీ షో'తో ఆంధ్రప్రదేశ్‌ను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ ఆభరణాలలో నైపుణ్యం, సొగసు మరియు వినూత్నత యొక్క మరపురాని వేడుకగా ఉండబోతోంది. అత్యద్భుతమైన వివాహ ఆభరణాల సెట్‌ల నుండి సమకాలీన నిత్య మెరుపుల వరకు, ఈ ప్రదర్శనలో కాలాతీత సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో కలిపే ఆభరణాలు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ప్రదర్శన సమయంలో పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ, "ది బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' అనేది వజ్రాల శాశ్వత ఆకర్షణకు మరియు ఆభరణాల డిజైన్‌లో పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి మేము ఇచ్చే నివాళి. విశాఖపట్నం మా హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగల సమయంలో ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం మరియు అత్యుత్తమ కళాత్మకతను ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది" అని అన్నారు. ఈ సందర్భంగా, ప్రదర్శన కాలంలో రూ. 1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యూయలరీ కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది, ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుంది. 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' ప్రత్యేకంగా జోయాలుక్కాస్ విశాఖపట్నం షోరూమ్‌లో 2026 ఫిబ్రవరి 22 వరకు జరుగుతుంది. సందర్శకులను డైమండ్ల యొక్క అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించమని ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి ఆభరణం విలాసం, ప్రేమ మరియు శాశ్వత మనోజ్ఞతను తెలియజేస్తుంది.

## భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా మల్లయ్య నాయుడు నియమకం



**మునగపాక, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు మల్ల మల్లయ్య నాయుడుకు, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మరియు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి ఆదేశాలతో కిసాన్ మోర్చా జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా మల్ల మల్లయ్య నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోలమరశెట్టి నాగభూషణం లను నియమించడం జరిగినది. వీరికి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సరగడం శంకర్రావు, మరియు మండల బిజెపి అధ్యక్షులు మల్ల కాశీశ్వరరావు, నియామకపత్రాలు అందించారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

➢ చిత్రలేఖనం దివ్యమైన కళ ➢ ఉప విద్యాశాఖాధికారి ఆర్. విజయకుమారి ➢ ఏడవతరగతి విద్యార్థి సాయిమాధవ్‌కు అభినందనల వెల్లువలు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, చిత్రలేఖనం ఒక దివ్యమైన కళని, శ్రీకాకుళం జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆర్.విజయకుమారి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు, తల్లితండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించాలని, తోటి స్నేహితులతో కలసిమెలసి సోదరిశోదరబావంతో మెలగాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విని, వారు అందించిన మెలుకువలను, సూచనలను పాటించాలన్నారు. విద్యార్థులు విద్యార్థిదశ నుండే చిత్రలేఖనం, క్రీడాలు, నృత్య, సంగీత కళారాంగాలు, సాంస్కృతిక రంగాలలో రాణించాలని, అందుకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయరాలుగా, నాతోపాటుగా ఉపాధ్యాయ బృందం ఎప్పుడూ మీ వెన్నుతట్టి ప్రోత్సాహన్ని అందిస్తారాన్నారు. ఈశ్వర్ ఆర్ట్స్ అండ్ డిజిటల్ 26వ వార్షికోత్సవంలో భాగముగా షోడవరం.ఈశ్వర రావు ఆధ్వర్యంలో ఇటీవలే నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులలో అనంతపట్నాయకుని సణ్ముఖ సాయి మహాదేవ్, రేవంత్ లు, ప్రథమ, ద్వితియ స్థానాలు సాధించారని ప్రసంశిస్తూ, అభినందించారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలలో, విద్యార్థులకు పోటీలను నిర్వహించి ప్రోత్సహించాలని, అందుకు ముందడుగు వేస్తున్న చోడవరం. ఈశ్వర రావుకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో చిత్రలేఖన ఉపాధ్యాయులు మెండ మోహనరావు, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆర్. సీతన్నాయుడు, గణిత ఉపాధ్యాయులు ఎన్. గోవిందరావు, సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామ్మోహన్ తో పోర్ట్ డిప్యూటీ చైర్మన్ భేటీ..



శ్రీకాకుళం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్: పోర్ట్ గెస్ట్ హౌస్ లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన పోర్ట్ డిప్యూటీ చైర్ పర్సన్ రోషిణి అపరంజి కోరాథి భేటీలో పాల్గొన్న ఎఫ్.ఏ ఁ సి.ఐ.ఓ రమణమూర్తి, సి.ఐ.ఎస్.ఎఫ్ కమాండెంట్ ఎస్.కే. బాజ్ పాయ్. వందేమాతరం తీర సైక్లోథాన్ కార్యక్రమానికి రామ్మోహన్ నాయుడుకు ఆహ్వానించిన ప్రతినిధులు. సి.ఐ.ఎస్.ఎఫ్ కార్యకలాపాలను, భవిష్యత్ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్న రామ్మోహన్ నాయుడు.

# శ్రీముఖలింగం శివరాత్రి ఉత్సవాలపై మంత్రి ఆరా

– కలెక్టర్, ఎస్పీలకు ఫోన్లో మాట్లాడి కీలక సూచనలు జారీ చేసిన మంత్రి అచ్చన్న – వైభవంగా ఉత్సవాలు.. భక్తులకు ఇబ్బందులు లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని ఆదేశం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** శ్రీముఖలింగ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డిలతో ఫోన్ ద్వారా మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు జరిగే ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వస్తారని, వారందరికీ సంతృప్తికరమైన దర్శనం కల్పించాలని మంత్రి సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా చూడాలన్నారు. వంశధార నదిలో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరాలో ఎక్కడా అంతరాయం కలగకూడదని కలెక్టర్‌కు స్పష్టం చేశారు. భద్రతా పరంగా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డికి మంత్రి పలు సూచనలు జారీ చేశారు. క్షేత్ర స్థాయిలో నిరంతరం సీసీ కెమెరాల నిఘా ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా చక్రతీర్థ స్నానాల సమయంలో భక్తుల రక్షణ కోసం గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణతో శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.



## ముఖలింగేశ్వర హుండీ లెక్కింపు రూ 2,92,148/-

**జలుమూరు, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానం నందు గల ధర్మ హుండీని శుక్రవారం తెరిచి లెక్కించగా రూ,,2,92,148/ లు ఆదాయం లభించిందని ఆలయ ఈవో టి ఏడుకొండలు పేర్కొన్నారు. ఈ లెక్కింపునకు ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు, ఆలయ అర్చకులు, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ లెక్కింపునకు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వారి ఆదేశాల ప్రాప్తికి పర్యవేక్షణకు మందస గ్రూపు దేవాలయముల కార్యనిర్వహణ అధికారి ఎస్ నాగేశ్వరరావు, ఆలయ ఈవో టి ఏడుకొండలు పాల్గొన్నారు.

# జీవితంలో క్రీడలు ఓభాగం కావాలి!



**అరకులోయ, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మానవుడి జీవితంలో క్రీడలు ఓభాగం కావాలని అరకులోయ విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల(భారతీయ విద్యా కేంద్రం)ప్రధానాచార్యులు కె. వెంకట్రావు అన్నారు.స్థానిక విజ్ఞాన భారతి హైస్కూల్ 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల నిర్వాహకులు విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు.ఇటీవల నిర్వహించిన ఈఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పలువురు ప్రముఖుల చేతుల మీదుగా శుక్రవారం బహుమతులు ప్రధానం చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం స్థానిక భారతీయ విద్యా కేంద్రం కరస్పాండెంట్,స్థానిక వర్తక సంఘం అధ్యక్షుడు కాపుగంటి.కృష్ణారావు, ప్రముఖ కాంట్రాక్టర్ సిహెచ్. సింహాచలం నాయుడు, సంఘ సేవకుడు,అరకు లోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్బీ.వెంకటేశ్వరరావు విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో విజ్ఞాన భారతి హైస్కూల్ ప్రధానాచార్యులు కె.వెంకట్రావు మాట్లాడుతూ క్రీడలు మానసికంగా, శారీరకంగా దృఢంగా, ఉల్లాసంగా ఉంచుతాయన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు.క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన పేర్కొన్నారు.భారతీయ విద్యా కేంద్రం కరస్పాండెంట్,వర్తక సంఘాధ్యక్షుడు కాపుగంటి. కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసం పట్ల అనాసక్తి చూపకుండా నిరంతరం శ్రమిస్తే అనుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించవచ్చున్నారు. పట్టుదలతో చదివి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆయన సూచించారు. పాఠశాల బోధన సిబ్బంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన చేస్తుండడం అభినందనీయమని కాపుగంటి.కృష్ణారావు చెప్పారు.ప్రముఖ కాంట్రాక్టర్ సిహెచ్.సింహాచలం నాయుడు మాట్లాడుతూ ఈ ప్రాంతం పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పుతున్న విజ్ఞాన భారతి హై స్కూల్ అభివృద్ధికి అవసరమైన సహాయ,సహకారాలు అందిస్తామన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఆయన కోరారు.అంతకుముందు పాఠశాల బాలబాలికలు బాల్,ఫ్లవర్ స్టిక్స్ యాక్టివిటీస్ పై ప్రదర్శనలిచ్చారు.ఈ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. బహుమతుల ప్రధానోత్సవం లో ఎల్ కె జి చదువుతున్న గిరిజన బాలిక బారికి లిస అన్వితో పాటు మరి కొంతమంది చిన్నారులు ఉత్సాహంగా,ఉల్లాసంగా కనిపిస్తూ ఆకర్షణీయంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో సంఘ సేవకుడు, అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్బీ. వెంకటేశ్వరరావు,పాఠశాల బోధన సిబ్బంది ఎ.భవ్య శ్రీ, ఎస్.కావ్య,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఏ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులుగా సంజీవరావు, లవకుశ



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** ఎన్‌టిఏ ఉపాధ్యాయ సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక స్థానిక మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి సింహాచలం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మండల గౌరవ అధ్యక్షులుగా నాగేశ్వరరావు, స్థానిక మండల అధ్యక్షుడుగా కమ్మిడి సంజీవరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ లవకుశ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కే రమేష్, ఎస్ రాంబాబు, కార్యదర్శులుగా ఆర్ పద్మావతి, ఆరెప్పల స్వామి, సంయుక్త కార్యదర్శులుగా ఏం వీర్రాజు,కే మధు, సాయి, కోశాధికారిగా సురేష్, మరో 12 మందినీ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టిబిఎల్ థియేటర్ పక్కన ఉన్న ఉడ్ బ్యాలెట్స్ కర్మాగారం దగ్ధం



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** ఎస్టిబిఎల్ విలేజ్ సినిమా హాల్ దగ్గర్లో ఉన్న ఉడ్ బ్యాలేట్స్ కర్మాగారం ఆకస్మికంగా అగ్ని ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్తే. ఉడ్ బ్యాలేట్స్ కర్మాగారం దగ్గర్లో ఉన్న ఒక చెరుకురసం తొక్కు అంటిన నిప్పులు చెలరేగి కర్మాగారానికి సంబందించిన ఒక వైర్కి మంటలు అంటుకోవడంతో అగ్ని ప్రమాదం జరిగినట్లు ఏపీఐఐసీ ఫైర్ స్టేషన్ అధికారులు తెలిపారు. వైర్ అంటుకున్న అగ్ని నెమ్మదిగా పరిశ్రమలోకి చొరకొని ప్రమాదం జరిగిందన్నారు. సకాలంలో ఏపీఐఐసీ ఫైర్ సిబ్బంది మంటలు చెలరేగకుండా అదుపు చేయడంతో బారీ ఆస్తి నష్టం జరగకుండా కాపాడగలిగినట్లు స్థానికులు తెలిపారు. సపోర్ట్ ఫ్లోర్ ఉడ్ బ్యాలేట్స్తో పాటు మరికొన్ని పరికరాలు మంటల్లో కాలినట్లు ఫైర్ అధికారులు తెలిపారు. సంఘటనా స్థలానికి అచ్యుతాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రావు చేరుకుని జరిగిన అగ్ని ప్రమాదంపై వివరాలు సేకరించారు. సుమారు రూ.50 వేల నుండి లక్ష రూపాయల వరకూ ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు అంచనావేశారు. ఏపీఐఐసీ ఫైర్ సిబ్బంది లాలం అన్నాశిరావు, రాజాన రమేష్, రాజాన చిరంజీవి, బండారు నాయుడు మంటలను అదుపు చేశారు.

## అనకాపల్లి జిల్లా అండర్-12 రగ్బీ జట్టు ఎంపిక



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనేందుకు అనకాపల్లి జిల్లా 11 స్కూల్ జట్టులు శుక్రవారం భోగాపురం గ్రౌండ్ పాల్గొన్నాయి సెలక్షన్ కం టోర్నమెంట్ లో బాయ్స్ లో విజేతగా చౌడువాడ హై స్కూల్ రన్నర్స్ గా సిద్ధార్థ ఈ-టెక్నో స్కూల్ మూడో బహుమతి ఎం జే పురం గర్ల్స్ క్యాటగిరిలో విజేతగా చౌడువాడ హై స్కూల్ రన్నర్స్ గా ఎం జె పురం మూడవ బహుమతి కైట్స్ విద్య విహారి స్కూల్ దక్కించుకున్నాయి ఈ టోర్నమెంట్లో క్రీడా నైపుణ్యాన్ని, ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 24 మంది క్రీడాకారులను నేషనల్ కోచ్ వెంకట్ జిల్లా జట్టుకు ఎంపిక చేసి వివరాలను తెలియజేశారు వీరంతా ఫిబ్రవరి 13,14 తేదీన గుంటూరు జిల్లా లో జరగబోతున్న రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తున్నారని అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు కూండ్రపు వెంకనాయుడు , అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎన్ వి జగదీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వెంకట్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి గణేష్ , జాయింట్ సెక్రెటరీ డాక్టర్ అడిగర్ల సుధీర్ కోశాధికారి కూండ్రపు రమేష్, పి ఈ టి లు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు సీనియర్ క్రీడాకారులు తో పాటుగా 120 మంది పిల్లలు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ద్వారా చేపట్టిన పనుల పై జీఎస్టీ రద్దు



**పాయకరావుపేట, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** సాగునీటి సంఘాల ద్వారా చేపట్టిన పనుల పై జీఎస్టీ రద్దు చేయడం పట్ల టీడీపీ మండల అధ్యక్షుడు చించలపు పద్దు,ముఠా కాలువ నీటి సంఘం అధ్యక్షులు చించలపు రామారావు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవలే అమరావతిలో జరిగిన సాగు నీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో సాగు నీటి సంఘాల ద్వారా చేపట్టిన పనులు పై జీఎస్టీ రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారు.ప్రకటన నేపథ్యంలో కూటమి నేతలు,నీటి సంఘాల అధ్యక్షులు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన మరియు ర్యాలీ





**అచ్చుతాపురం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, అచ్చుతాపురం మండలం, అచ్చుతాపురం గ్రామంలో ఉన్న పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎం.పద్మావతి ప్రధాన ఉపాధ్యాయులు వారి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బాల బాలికలకు మాదకద్రవ్యాల యొక్క దుష్ప్రభావాలు కోసం తెలియజేయడం జరిగినది, మరియు మాదకద్రవ్యాలు వద్దు.. జీవితం ముద్దు అనే నినాదాలతో ర్యాలీ చేయడంజరిగినది. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుధాకర్ మరియు పాఠశాల సిబ్బంది,దుర్గ భవాని గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి, కే ఎల్ వి రమ్య జిల్లా బాలల సంరక్షణ విభాగం,క్షేత్రస్థాయి సామాజిక కార్యకర్త మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్

**– ప్రజా సమస్యలపై వినత పత్రాలు అందుకున్న – మాజీ ఎంపీ పప్పల చలపతిరావు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ఆర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజాన సూర్య నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు,జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్,రాంబిల్లి పిఏసిఎస్ చైర్మన్ ఎరిపిల్లి చిట్టిబాబు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి బాబురావు,యూనిట్ ఇంచార్జ్ షేక్ కాసిం,సూరకాశుల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## అంజనా దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**మాకవరపాలెం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అడివి రాజులబాబు పండుగ సందర్భంగా శుక్రవారం భక్తులకు ట్రస్ట్ వైస్ చైర్మన్ పైడ సతీష్ అధ్యక్షతన భారీ స్థాయిలో మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి అవసరమైన వ్యయాన్ని సతీష్ సొంత నిధులు ఖర్చు చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పెనుపోతుల నాగు , సభ్యులు అల్లు నరేష్, లంక మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భరోసాగా నిలుస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్



**ఆమదాలవలస , ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస మండలం సైలాడ పంచాయతీ కుమ్మరిపేటలో జోగి సావిత్రికి ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో వైద్యం పొందినందున వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ 1,0,8500 రూపాయలు శుక్రవారం పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు రక్షణగా ప్రభుత్వం అందిస్తున్న సహాయం మరువలేనిదని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలందరికీ సంక్షేమ పరిపాలన అందుతుందన్నారు. నియోజకవర్గంలో కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వర ఉత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



**మునగపాక, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గౌరీ పరమేశ్వర ఉత్సవ గోడ పత్రికను స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా, నిర్వహించ గౌరీ పరమేశ్వరుల ఉత్సవం, అందరూ తెలుగు సాంప్రదాయాల పండగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు టెక్కలి పరుశురాం, పెంటకోట ఆదినారాయణ, ఆడారి శ్రీకాంత్,ఆడారి అప్పలనాయుడు, ఆడారి కాశిబాబు, పొలిమేర కృష్ణ, ఆడారి గణేష్, ఆడారి సూర్యచంద్రరావు, ఎం ఎం నాయుడు, డి ఎం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అరబుపాలెంలో చేతి బోరు రిపేరు



**మునగపాక, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మండలంలో అరబు పాలెం గ్రామంలో చేతి బోరు రిపేర్ అవడంతో మంచినీటికి ప్రజలు ఇబ్బంది పడడంతో స్థానిక సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ బోర్ మెకానిక్ వెంకట్, ప్రకాసు తీసుకొచ్చి దగ్గరుండి రిపేరు చేయించి ప్రజలకు మంచినీరు అందుబాటులోకి తీసుకొచ్చారు, దీనితో ప్రజలు హర్షం వెలిబుచ్చారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలన - జిల్లా కలెక్టర్, ఎస్పీ

**- 18న చక్ర తీర్థ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని - వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని**



**జలుమూరు, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధిగాంచిన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీముఖలింగ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పు0డర్కర్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భముగా ఆలయ పరిసరాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా, పగడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశించారు. దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, మంచినీటి వసతి, పబ్లిక్ అడ్రస్ సిస్టం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర సేవల కోసం మెడికల్ టీమ్స్, అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. ఉత్సవాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమును ఏర్పాటు చేయాలన్నారు. భద్రత విషయంలో రాజీ పడకూడదని, సీసీ కెమెరాలతో పాటు డ్రోనుల ద్వారా నిరంతరం నిగా ఉంచాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చక్ర తీర్థ ప్రత్యేక ప్రణాళిక ఉత్సవాల్లో అత్యంత కీలకమైన చక్ర తీర్థ స్నానాలు ఏర్పాట్లపై సుదీర్ఘముగా చర్చించారు. 18వ తేదీన ఉదయం 10 గంటలు వరకే భక్తులకు దర్శనాలు ఉంటాయని, మధ్యాహ్నం 12 గంటలకు చక్ర తీర్థయాత్ర ప్రారంభమవుతుందని ఆలయ సిబ్బంది ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 17వ తేదీ సాయంత్రము 5 గంటల నుంచి ఒడిస్సా,తదితర ప్రాంతాల నుంచి యాత్రికులు రద్దీ పెరుగుతుందని,వారందరికీ ఎటువంటి అసౌకర్యమును కలగకుండా పార్కింగ్ స్థలాలు, ఇతర వసతులు కల్పించాలని ఆదేశించారు. నాలుగు రోజులు పాటు జరిగే ఉత్సవాల్లో ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యముగా చక్ర తీర్థ స్నానాల రోజు భక్తులు తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, వంశధార నది తీరంలో గజేతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే సాయి ప్రత్యూష, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, డిఎస్పి లక్షలరావు, స్థానిక ఎమ్మార్వో జే రామారావు, ఎంపీడీవో బి చిన్నమ్మడు, ఆలయ కమిటీ చైర్మన్ శివప్రసాద్ పాడి, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై అశోక్ బాబు, స్థానిక సర్పంచ్ తమన్న గారి సతీషు ఏడుకొండలు, వివిధ శాఖ అధికారులు, పురోహితులు పాల్గొన్నారు.

# మందసపై ఎమ్మెల్యే గౌతు శిరీష వరాల జల్లు..

**- రూ.5 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం!**



**పలాస, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గ శాసనసభ్యురాలు, ప్రజా నాయకురాలు గౌతు శిరీష పలాస నియోజకవర్గం మందస మండలంపై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని,ప్రజల పట్ల తనకున్న ప్రేమను చేతల్లో చూపించారు.కేవలం మాటలకే పరిమితం కాకుండా,మండలం యొక్క సర్వతోముఖాభివృద్ధికి కంకణం కట్టుకుని,ఒకే రోజు సుమారు ఐదు కోట్ల రూపాయలకు పైబడి విలువైన అభివృద్ధి పనులకు శుక్రవారం ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేసి మండల ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేశారు.గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరి అవసరాలను గుర్తించి,వాటిని తీర్చే దిశగా ఆమె వేసిన అడుగులు,మందస ప్రజల గుండెల్లో ఆమెపై ఉన్న నమ్మకాన్ని రెట్టింపు చేశాయి.ఈ కార్యక్రమాలలో మందస మండల అధ్యక్ష కార్యదర్శులు,మండలం ముఖ్య నాయకులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని,తమ నాయకురాలికి బ్రహ్మరథం పట్టారు.ప్రజల కనీస అవసరాలైన ఆరోగ్యం,వ్యవసాయం, మౌలిక వసతులు,మరియు తాగునీరు వంటి కీలక రంగాలపై దృష్టి సారించి పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే శిరీష శ్రీకారం చుట్టారు.సొండిపూడి గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ఎం) నిధులు రూ. 29 లక్షలతో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు.సిద్ధిగాం పంచాయతీ, శ్రీరాంపురం గ్రామంలో నాబార్డ్ నిధులు రూ. 30 లక్షల తో నిర్మించిన మందస పి.ఏ.సి.ఎస్. గోదామును ప్రారంభించి, రైతులకు అండగా నిలిచారు.గౌడ గురండి నుండి అంబటి కంబారం వరకు "పీఎం జన్మన్" నిధులు రూ. 3.65 కోట్లతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించి, ఏళ్లనాటి రవాణా కష్టాలకు ముగింపు పలికారు. హొన్నాలి పంచాయతీ,కొరడావడి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 7 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు.కొంకడాపుట్టి గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు గ్రామాల్లో 38.50 లక్షల రూపాయలు వ్యయంతో పూర్తిచేసిన ఇంటింటి కుళాయి కనెక్షన్లను ప్రారంభించారు.అలాగే మందస పట్టణంలో 73.40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఇంటింటికీ కుళాయి పథకానికి శంకుస్థాపన చేశారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలు మందస మండలం యొక్క రూపురేఖలను మార్చడమే కాకుండా ఎమ్మెల్యే శిరీష కు ఈ ప్రాంత ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి, ప్రేమాభిమానాలకు నిలువుటద్దం పడుతున్నాయి.ఆమె నాయకత్వంలో మందస మండలం అభివృద్ధి పథంలో దూసుకుపోవడం ఖాయమని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# జాబ్ మేళాలో 56 మంది ఎంపిక



**అరకులోయ, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఆర్ఐటిఐ) లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) జాబ్ మేళా శుక్రవారం నిర్వహించింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి అధికారి డా.పి. రోహిణి,స్థానిక ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ ఉమాశంకర్ మాట్లాడుతూ చదువుకుని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యం అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని వారు సూచించారు.ఈ జాబ్ మేళా కార్యక్రమంలో 137 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరుకాగా,వారిలో పలు కంపెనీలకు 56మంది నిరుద్యోగులు వివిధ కేటగిరీలకు చెందిన ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ,నవత ట్రాన్స్పోర్ట్, వరుణ్ మోటార్స్ కోరమండల్, ఫెస్టిలైజేషన్ తదితర ప్రముఖ కంపనీలు పాల్గొన్నాయి.జాబ్ మేళా సందర్భంగా నిర్వహించిన ఇంటర్వ్యూ లో ఎంపికైన అభ్యర్థులకు నెలకు జీతం 12,000 రూపాయల నుంచి 23,000 రూపాయల వరకు జీతభత్యాల కింద ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో టిడిపి బలోపేతం



**ఆమదాలవలస, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** గామస్థాయిలో టిడిపి బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆముదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. అమరావతిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీ వర్క్‌షాప్ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొని పలు సూచనలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, పార్టీ క్రమశిక్షణ, నాయకులు, కార్యకర్తల బాధ్యతలు వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని, ఆవశ్యకతను ఆయన బలంగా చెప్పారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. పార్టీపై నమ్మకంతో పనిచేసే గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి నాయకులు మరియు కార్యకర్తలే రానున్న రోజుల్లో పార్టీకి బలమని పేర్కొన్నారు. క్రమశిక్షణతో కూడిన సమిష్టి కృషి ద్వారానే తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయవచ్చని ఆయన అన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం





**నరసన్నపేట, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏక్ భారత్ శ్రేష్ట భారత్ ప్రోగ్రామ్ ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెప్టెన్ డా"వై. పోలి నాయుడు ప్రిన్సిపాల్ (ఎఫ్ఎసి) శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. పర్యావరణం కోసం విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తదుపరి అభ్యసించవలసిన విద్య ఉద్యోగ అవకాశాలు కెరీర్ గైడెన్స్ అంశాలపై చక్కని వివరణాత్మక సందేశాన్ని ఇచ్చారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులు దేశభక్తిని రగిలించే వివిధ దేశ నాయకుల వేషధారణతో ఏక్ భారత్ స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పైడి వెంకటరావు, ఉపాధ్యాయులు రూపవతి, సాయి శ్రీనివాస్ శర్మ, ఎంవీ రమణ, ఉపేంద్ర, రాజేంద్ర నాయుడు, రమేష్,ఆనందరావు భారతి, సంధ్య, నీలవేణి, తులసి, మూర్తి, ఈశ్వర్రావు, మరి కొంతమంది ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే..




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగర కార్పొరేషన్ అరసవిల్లి లో శుక్రవారం సిఐఎస్ఎఫ్ కోస్టల్ సైక్లోథాన్ తీర ప్రాంతం అవగాహన, రక్షణ సైకిల్ యాత్రను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పండకర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ జెండా ఊపి ప్రారంబించారు. రక్షణ దళాలను అభినదించారు.

# స్కూల్ అప్ గ్రేడ్ తో గ్రామస్థులు హర్షం

◆ చిన్నారుల విద్యా సమస్యకు చక్కని పరిష్కారం ◆ గ్రామస్తులు అభ్యర్థన మేరకు సిఫార్సు చేసిన ఎమ్మెల్యే కొణతాల

◆కుంచంగిలో కూటమి ప్రభుత్వానికి అభినందనల వెల్లువ



**అనకాపల్లి, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** తమ పిల్లలు హైస్కూల్ విద్యాభ్యాసం కోసం ప్రధాన రహదారులు దాటుకోని సుదూరం వెళ్లాల్సి వస్తోందని, తమ గ్రామంలోని ఉన్నత విద్యాభ్యాసం ఏర్పాటు చేయాలంటూ కుంచంగి గ్రామ ప్రజల తరపున గ్రామ కూటమి నాయకుల అభ్యర్థన మేరకు స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గతేడాది ఆగష్టు13వ తేదిన జరిగిన జిల్లాలోని 19 స్కూల్స్ అప్గ్రేడేషన్ లో భాగంగా కుంచంగి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేశారు. అప్పటి వరకు 8వ తరగతి వరకు మాత్రమే విద్యాభ్యాసం ఉన్న ఈ స్కూల్లో అప్పటి నుంచి పదవ తరగతి వరకు తరగతుల విద్యాభ్యాసాన్ని పెంచారు. కాగా గ్రామంలోని 15 ఏళ్ల లోపు వయస్సు ఉన్న మొత్తం పిల్లలు సుమారు 250 మంది వరకూ ఉన్నారని వారిలో 150 మంది వరకు ఇదే స్కూల్ లో చదువుతున్నారని, వచ్చే విద్యా సంవత్సరం నాటి స్కూల్లో పిల్లల సంఖ్య 200 మందికి చేరుతుందని స్కూల్ సీనియర్ ఉపాధ్యాయురాలు, హెచ్ఎం రత్నమాల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది నుంచి స్కూల్లో ఎంతో పేరెన్నికగన్న, ఉమ్మడి విశాఖ జిల్లాల హెడ్ క్వార్టర్ కమీషనర్ గా స్కౌట్స్ అండ్ గైడ్స్ కు వ్యవహరించిన పీఎస్వీ ప్రసాదరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో తర్ఫీదు ఇవ్వనున్నామని, అన్ని ప్రభుత్వ శాఖలలో ఎన్. సీ.సీ లాగానే రిజర్వేషన్ ఉంటుందని, రైల్వే శాఖలో రెండు ఉద్యోగాలు ప్రత్యేకంగా కేటాయించబడ్డాయని ఈ సందర్భంగా తెలియజేశారు. అలానే దక్షిణ భారత హింది ప్రచార సభ ప్రవేశ పరీక్షలకు విద్యార్ధలకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నామన్నారు. గతేడాదిలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్(ఎన్.ఎం.ఎం.ఎస్) పరీక్షకు స్కూల్ నుంచి సియాద్రి శ్రీకర్ ఎంపికయ్యాడని, ఈ ఏడాది ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి 15 మంది విద్యార్థులను పరీక్షకు పంపామని బహుశా మే, జూన్ నెలలో ఫలితాలు వెలెవడతాయని ఉపాధ్యాయులు తెలిపారు. స్కూల్ ఇంతటి ఘన చరిత్ర సంపాదించుకొనుటకు గ్రామం నుంచి కూటమి నాయకులు పోలిన సూర్య జగ్గారావు, పల్లేల నాగేశ్వరరావు, పల్లేల శ్రీను, ముమ్మిన నారాయణ, చిన్ని తిరుమలరావు, తల్లిదండ్రుల కమిటీ, స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు సహకారమేనని పాఠశాల ఉపాధ్యాయులు సంయుక్తంగా తెలిపారు.

# ఎస్పీ సంపర్క్ ప్రారంభం

**- నేరుగా జిల్లా ఎస్పీతో మాట్లాడిన 27 మంది సిబ్బంది - ప్రతి శుక్రవారం సిబ్బంది సమస్యల పరిష్కారానికి వేదిక**

**- సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యం - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** పోలీసు శాఖలో క్రమశిక్షణ, నైతికత, విశ్వసనీయత పెరగాలంటే సిబ్బంది సంక్షేమం, గౌరవం అత్యంత కీలకమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా జారీ చేసిన ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 'సంపర్క్' ఫోన్-ఇన్ కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభించారు. నాయకత్వానికి, క్షేత్రస్థాయి సిబ్బందికి మధ్య ఉన్న అంతరాన్ని తొలగించి, సిబ్బంది తమ సమస్యలను ఎటువంటి భయం లేదా సంకోచం లేకుండా నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు ఈ 'ఎస్పీ సంపర్క్' వేదికను ఏర్పాటు చేశారు. ?జిల్లావ్యాప్తంగా వివిధ హోదాల్లో పనిచేస్తున్న 27 మంది పోలీస్ సిబ్బంది నేరుగా ఎస్పీ గారితో ఫోన్ 93469 12011 ద్వారా మాట్లాడి తమ సమస్యలను వివరించారు. సిబ్బంది ప్రధానంగా సర్వీస్ విషయాలు (పోస్టింగ్స్, సెలవులు, బదిలీలు), ఆరోగ్య సమస్యలు, కుటుంబ ఇబ్బందులు, పని ఒత్తిడికి సంబంధించిన అంశాలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ఎస్పీ వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖాధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ?ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "కానిస్టేబుల్స్ నుంచి హోమ్ గార్డ్స్ వరకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు వెన్నెముక వంటి వారు. వారి సమస్యలను గోప్యంగా ఉంచుతూ, త్వరితగతిన పరిష్కరించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దూర ప్రాంతాల నుండి ఆఫీసులకు రానవసరం లేకుండా నేరుగా ఫోన్ ద్వారా నాతో మాట్లాడవచ్చు" అని తెలిపారు. ప్రతి శుక్రవారం ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుంది. డీజీపీ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును ప్రత్యేక రిజిస్టర్ లేదా డిజిటల్ లాగ్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సిహెచ్.తిలక్ బాబు, ఎస్సై ప్రసాద్, ఆఫీస్ సూపర్డెంట్ లు గిరి, దేవరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంధత్వ నివారణ అందరి బాధ్యత

**- పారామెడికల్ ఆప్తాల్మిక్ అధికారిణి భవాని**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** అంధత్వ నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి, అవగాహనను కలుగజేసి అందత్వాన్ని తరిమికొట్టాలని దేవరాపల్లి పి హెచ్ సి పారామెడికల్ ఆప్తాల్మిక్ అధికారిణి కె.భవాని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 20 మంది విద్యార్థులకు, ఎంపీపీ పాఠశాల లో ముగ్గురు విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పీహెచ్సీ డాక్టర్ ఈ. పూజ్యమేఘన ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తూ 2026 నాటికి 25 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ చేసేలా లక్ష్యాన్ని పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తత్కాల్ ఫీజుతో ఎస్.ఎస్.సి పరీక్షలకు గడువు.

– జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు.



అనకాపల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్: మార్చి 2026లో జరగబోవు ఎస్.ఎస్.సి పరీక్షలకు పరీక్ష తప్పిన విద్యార్థులు, రెగ్యులర్ విద్యార్థులకు తత్కాల్ స్కీమ్ నందు వెబ్సైట్ ద్వారా పరీక్ష రుసుము చెల్లించుటకు నామినల్ రోల్ సంభందిత పత్రాలతో ఆన్లైన్లో సమర్పించుటకు ఫిబ్రవరి 6 నుంచి 12 వరకు అదనముగా వెయ్యి రూపాయలు రుసుముతో చెల్లించుటకు డైరెక్టర్ పరీక్షల విభాగం వారు నిర్ణయించారని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పరీక్ష వ్రాయదలచిన విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ద్వారా ఈ సదావకాశమును వినియోగించుకోవలసినదిగా తెలియజేసారు.

బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

మునగపాక ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ మండలంలో అరబ్బు పాలెం



గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ విద్యార్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు,బాల్య వివాహం వల్ల జరిగే అనర్థాలను,నష్టాలను, విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు, గ్రామంలో ఎవరైనా 18 సంవత్సరాల లోపు బాలికలకు, వివాహం జరిపిస్తే, సంబంధిత పంచాయతీ అధికారులకు గానీ, అంగన్వాడి టీచర్, తెలియజేయాలని, వారిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ కే అన్నపూర్ణ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

మేజర్ న్యూస్ వి మాడుగుల మాడుగుల మండలంలో పంచాయతీ రాజ్ అతిథి గృహంలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు మాడుగుల మండలానికి 8 మందికి 4.82 లక్షలు రూపాయలు చెక్కులు చీడికాడ మండలానికి 9 మందికి 4.10 లక్షల రూపాయలు చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు కోనాం రిజర్వాయర్ చైర్మన్ పోతల చిన్నమనాయుడు అనకాపల్లి జిల్లా టిడిపి పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉండూరు దేముడు మాడుగుల మండలం టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ క్లస్టర్ ఇంచార్జ్ వడ్డీ రాజ్ కుమార్ టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ క్లస్టర్ ఇంచార్జ్ బిశెట్టి విజయలక్ష్మి టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## రహదారుల నిర్మాణాలకు నిధులు విడుదల



**ఆమదాలవలస, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** యోజకవర్గంలో ఉన్న పలు రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ ద్వారా పి ఆర్ ఆర్ గ్రాంట్ నుండి 8 రహదారుల నిర్మాణాలకు రూ. 9.69 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో లోద్దలపేటకు, దివంజి పేట, సిరిసింపేట, బొమ్మిక, నీలకంఠాపురం, సింగూరు, అలమాజీపేట, చిగురు వలస గ్రామాలకు రహదారుల నిర్మాణం సకాలంలో పూర్తి చేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ నిధులు విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శత శాతం ఇంటి పన్ను వసూలు చేసినందుకు

### - పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ అభినందన



**నందిగాం, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం శివరాంపురం, దిమ్మిడిజోల గ్రామ పంచాయతీలకు సంబంధించి శత శాతం ఇంటి పన్నులు వసూలు చేసినందుకు ఆయా పంచాయతీ కార్యదర్శులైన జానకమ్మ, సంతోష్కుమార్లకు రాష్ట్ర పంచాయతీరాజ్ కమీషనర్ కృష్ణతేజ పురస్కారాలను అందజేసినట్లు కార్యదర్శులు పేర్కొన్నారు. వీరిని గురువారం డెప్యూటీ ఎంపీడీవో అభినందించారు.

## రైతులకు రైతు మేళాల ద్వారా ప్రయోజనము

### : శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**ఆమదాలవలస, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** రైతులకు రైతు మేళాల ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు .శుక్రవారం ఆముదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిధిలో వ్యవసాయదారిత వ్యాపార అభివృద్ధి పేరిట కెవికెలో కిసాన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు తరచూ వ్యవసాయ పంటలపై రైతులకు సూచనలు ఇస్తూ తగిన పంటలు పండించేలా చూడాలని , చిత్తడి నేల పై ఏ పంటలు పండుతాయో అని రైతులకు తెలియ పరచవలసిన ఆవశ్యకత సంబంధిత శాఖ అధికారుల పై శాస్త్రవేత్తలపై ఉందని అన్నారు. రైతులు విధిగా వాటిని పాటిస్తే లాభాల బాట పడతారని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా పలు వ్యవసాయ క్షేత్రాలను వ్యవసాయ ప్రదర్శనలు రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన సమావేశాలను తరచూ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అనకాపల్లి సహా పరిశోధన సంచాలకులు సిహెచ్ ముకుందరావు, జిల్లా వ్యవసాయ అధికారి కే త్రినాధ్ స్వామి, కె వి కే సమన్వయకర్త కే భాగ్యలక్ష్మి లతోపాటు స్థానిక శాస్త్రవేత్తలు రైతులు పాల్గొన్నారు.

## నివగాం సిర్ల పోతన్న యాత్రకు యువత ఏర్పాట్లు



**కొత్తూరు, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం నివగాం సిర్ల పోతన్న ఎల్లమాంబ జామి యాత్రకు నివగాం యువత ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఎప్పటి వలే ఈ ఏడాది కూడా యాత్ర నిర్వహించేందుకు నివగాం యువకులు చర్యలు చేపట్టారు. ఈ నెల 26నుండి జరిగే యాత్రకు సిర్ల పోతన్న యాళ్లమాంబ ను దర్శించు కొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యువకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎల్లమాంబ కు నూతన భవనం కట్టెందుకు యువకులు నడుం బిగించారు. మండలం లో కాకుండా మన్యం జిల్లా భామిని, సీతంపేట మండలాలు నుండి కాకుండ ప్రక్కన గల ఒడిశా నుండి భక్తులు అధిక సంఖ్య లో హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.

## విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు

**సంతబొమ్మాలి, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో సంతబొమ్మాలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 6 ,7 తరగతుల విద్యార్థులకు మండల స్థాయి గణిత క్విజ్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలలో సంతబొమ్మాలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం, సీతానగరం ప్రాథమిక ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, బోరుభద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికారి చిన్నవాడు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్డు కు శంకుస్థాపన



**నందిగాం, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు ఆదేశాల మేరకు మణిగాం నుంచి పూండి వెళ్లే తారు రోడ్డుకు శంకుస్థాపన నాయకుల సమక్షం లో చేశాను అని నందిగాం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,దిమిలాడ ౹ాూజా చైర్మన్ పినకాన అజయ్ కుమార్ అన్నారు.మణిగాం నుంచి పూండి వెళ్లే తారు రోడ్డు పూర్తి అయితే ఆ గ్రామాలకు ఎన్నో ఏళ్ల కల నెరవేరుతుందని అశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కాపుతెంబూరు ౹ాూజా చైర్మన్ పోలాకి చంద్రశేఖర్ (కింగ్), రాష్ట్ర మహిళా కార్యదర్శి మెట్ట పద్మావతి, సబ్బి జానకి రామయ్య,మల్ల బాలకృష్ణ భూషణ్ ,కొన్ని సతీష్, లోకనాథం ,సింహాచలం బమ్మిడి మురళి మరియు ఆయా గ్రామాల ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీన్ ఎనర్జీ మరియు ఎనర్జీ ఎఫిషియెన్సీలో ప్రతిభకు ఐసీసీ గోల్డ్ అవార్డు అందుకున్న కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ (కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ -- ) గ్రీన్ ఎనర్జీ మరియు ఎనర్జీ ఎఫిషియెన్సీ విభాగంలో అకడమిక్ రంగంలో ప్రతిభకు గాను ప్రతిష్ఠాత్మక ఐసీసీ గోల్డ్ అవార్డును అందుకుంది. ఈ అవార్డును భారతీయ వాణిజ్య మండలి కేంద్ర నూతన మరియు పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ మరియు డెలాయిట్ సహకారంతో నిర్వహించిన 6వ గ్రీన్ ఊర్జా ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ గౌరవ పురస్కారం న్యూఢిల్లీలో నిర్వహించిన 14వ గ్రీన్ ఎనర్జీ సమ్మిట్ -- “డాన్ ఆఫ్ ఎ న్యూ ఎరా” సందర్భంగా ప్రదానం చేయబడింది.

## విద్యాంజలి 2.0తో పాఠశాలలు బలోపేతం



**మెలియాపుట్టి, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు, చైర్మన్ లకు శుక్రవారం విద్యాంజలి 2.0 శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎస్. దేవేంద్రరావు, ఎం పద్మనాభరావు లు మాట్లాడుతూ. పాఠశాల విద్య బలోపేతానికి, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు భాగస్వామ్యం కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వనరులను ఉపయోగించుకునే లక్ష్యంగా విద్యా ప్రక్రియలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే కార్యక్రమంగా విద్యాంజలి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ శ్రీధర్, ఏఎంఓ. రమేష్, మహాలక్ష్మి, ఎస్.వ్యాస గీతా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాంజలి 2.0 పై శిక్షణ



**సంతబొమ్మాలి, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మండల వనరులకేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు, చైర్మన్లకు విద్యాంజలి 2.0 శిక్షణ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్, మండలవిద్యాధికారి జె చిన్నవాడు, డి అర్జునరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణ లో పాఠశాలలో అభివృద్ధికి ఉపాధ్యాయ, ఎస్ ఎం సి సభ్యులు వాలంటీర్ గా పనిచేయాలని సూచించారు. పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలనీ, పాఠశాల ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు సహకరించాలని సమాజపరం గా చైతన్య పరచాలని కోరారు. విద్యాంజలి ద్వారా సబ్జెక్టు అసిస్టెన్స్, టీచర్స్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగ, బాషా సామర్థ్యములు, ఒకేషనల్ స్కిల్స్, అడల్ట్ ఎడ్యుకేషన్, కెరీర్ కౌన్సిలింగ్, న్యూట్రిషన్ సపోర్ట్, హెల్త్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ మీటింగ్, తదితర విషయాల్లో విషయవగాహన ను రిసోర్స్ పర్సన్స్ కొండాలవెంకట రమణ, గంగన్న గారు, భాస్కరరావు, వెంకటేష్, తేజ వివరించారు.

## ప్రకృతి వ్యవసాయ పొలాల్లో భూసార పరీక్షలు




**నరసన్నపేట, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం ఎన్.ఎం. ఎన్.ఎఫ్ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ స్టేట్ రీజనల్ అధికారి జి. హేమసుందరరావు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ రైతులు చల్ల. రాజులమ్మ, శీర. లక్ష్మీనారాయణ, శీర. రామారావు, హనుమంతు. పైడుకొండ పొలాల్లో భర్షీసార పరీక్షలో నిర్వహించడం జరిగింది. ఈ మట్టి పరీక్షలు చేయడం ద్వారా నేలలో పోషకాలు ఎక్కువ ఉన్నాయా, లేదా తక్కువ ఉన్నాయా ఈ మట్టి పరీక్షలు ద్వారా తెలుసుకోవచ్చునని. తద్వారా నిస్సారమైన నేలను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సారవంతం చేసుకోవచ్చని. స్టేట్ రీజనల్ అధికారి జి. హేమసుందర్ రైతుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఎన్ఎఫ్ఏ పి. గోవింద్ రెడ్డి , మాస్టర్ ట్రైనర్ తోట. రమణ ఐసిఆర్పి రెడ్డి. శ్రీదేవి, జరుగుల్ల. కమలమ్మ, రావాడ. ధనం మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# 15 లోపు ఇంటి పన్నులు చెల్లించాలి

## – పంచాయతీ కార్యదర్శి బి. అనంత ఉమాదేవి



**దేవరాపల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు చెల్లించాలని దేవరాపల్లి పంచాయతీ కార్యదర్శి బి. అనంత ఉమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరాపల్లి పంచాయతీ 2025 -26 డిమాండ్ ఏరియర్ కలిపి ఇప్పటివరకు 35 శాతం మాత్రమే వసూల్ అయ్యిందన్నారు. చాలామంది గత మూడు సంవత్సరాల నుండి ఇంటి పన్ను కట్టలేదని, అటువంటి వారిపై ఏపీ పంచాయతీ రాజ్ చట్టం 1994 చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడుతుందన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఇల్లు నిర్మాణం చేసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి పన్ను క్రమం తప్పకుండా చెల్లించడం వారి సామాజిక బాధ్యత అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునే ప్రతి ఒక్క వ్యాపారి పంచాయతీకి లైసెన్స్ ఫీజు చెల్లించి పంచాయతీ నుండి ట్రేడ్ లైసెన్స్ పొందాలన్నారు. వ్యాపారమునకు అనుమతి లేదని ధ్రువీకరించి లేబర్ ఆఫీస్ లిస్టు పంపించడం జరిగిందన్నారు. అందరూ సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.

# వాకపల్లిలో పాముకాటుకు గురైన మహిళా



**దేవరాపల్లి, ఫిబ్రవరి 6, మేజర్న్యూస్:** మండలంలోని వాకపల్లి గ్రామానికి చెందిన రణం సత్యవతి శుక్రవారం పాము కాటుకు గురైంది. ఈ విషయంపై స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతిరోజు మాదిరిగానే వ్యవసాయ పనుల నిమిత్తం చెరుకు తోటలో వ్యవసాయ పనులు చేస్తుండగా పాము కాటు వేయడంతో వెంటనే గమనించిన స్థానికులు వేచలం పిహెచ్సికి తరలించారు. డాక్టర్ రమేష్ బాబు ఆమెకు వైద్య సేవలు అందించి మెరుగైన వైద్యం కోసం కె.కోటపాడు సి హెచ్ కి రిఫర్ చేశారు. హెల్త్ సూపర్వైజర్ బి.నిర్మల పాము కాటుకు గురైన సత్యవతిని 108 వాహనంపై కె.కోటపాడు తరలించారు.

# నూరుశాతం ఇంటి పన్నులు వసూలుకు లక్ష్యం



**మాకవరపాలెం, ఫిబ్రవరి 6, మేజర్న్యూస్:** ఈ నెల 15వ తేదీలోగా ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని మాకవరపాలెం డిప్యూటీ ఎంపీడీవో మేరీ జోన్స్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి మండలంలో గల 31 పంచాయతీల్లో 42 శాతం ఇంటి పన్నులు వసూళ్లు జరిగినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 15వ తేదీ నాటికి ఇంటి పన్నుల బకాయిలు వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించామన్నారు.

# మూలపేట డైరీ డాక్టర్ రామకోటికి సత్కారం



మునగపాక ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ మండలంలో మూలపేట గ్రామ విశాఖ డైరీ లో పనిచేస్తున్న ఏఐ డాక్టర్ ఆళ్ల రామకోటి కి, శుక్రవారం విశాఖ డైరీ డైరెక్టర్, ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి చెక్కు మరియు గణ సత్కారం నిర్వహించారు, ఈ సందర్భంగా పిల్ల రమాకుమారి మాట్లాడుతూ సక్సెస్ సమన్ కృత్రిమ ఇంజక్షన్ లో నూటికి ఎనభై శాతం మేలిజాతి పశువులు పుట్టడం ద్వారా వాటినే మంచి పసుదానా, గడ్డి, రైతులు పయ్యలను అభివృద్ధి చేసి వీటి ద్వారా పాల ఉత్పత్తి అధికంగా పొందవచ్చునని అని అన్నారు, ఇతర దేశాలలో ఎక్కువ డబ్బులతో కొని, వాటిని ఇక్కడికి తీసుకువచ్చి, ఇక్కడి వాతావరణం అనుకూలించక పాలు దిగుబడి తెగిపోయి రైతులు ఇబ్బందులు పడుతుండడంతో ఆ సమస్యను పరిష్కరించే విధంగా ఈ మేలు జాతి పశువుల ఇంజక్షన్( సక్సెస్ సమన్) ద్వారా ఈ ప్రాంత రైతులు వినియోగించుకోవడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ అధికారులు, పాల్గొన్నారు.

# సత్యవరం గ్రామంలో రాజముద్ర తో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన

## : ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**విమాడుగుల, ఫిబ్రవరి 6, మేజర్న్యూస్:** మాడుగుల మండలంలో సత్యవరం గ్రామంలో రాజముద్రతో పట్టాదారు638 పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే రమాదేవి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉండూరు దేముడు మాడుగుల టిడిపి ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ క్లస్టర్ ఇంచార్జ్ వడ్డీ రాజ్ కుమార్ సత్యవరం సర్పంచ్ జెర్రిపోతుల నాగమణి ఉప సర్పంచ్ వి పెంటయ్య మండల నాయకులు సత్యవరం టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు జెర్రిపోతుల సూర్యనారాయణ జనసేన బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గణిత ప్రతిభా పరీక్షలో మండల ప్రథమ స్థానం..

**పోలాకి, ఫిబ్రవరి 6, మేజర్న్యూస్:** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షలో ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6, 7 తరగతుల విద్యార్థులకు ఈ గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఏపీ మోడల్ పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులు మేఘన, లక్ష్మి, శైలజ, ఆరవ తరగతి విద్యార్థులు డి జ్యోతి, కే వికాస్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. వీరిని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ, గణిత ఉపాధ్యాయురాలు విశాలాక్షి,ఉపాధ్యాయులు అభినందించారు.

# జనసేన ఆధ్వర్యంలో నేడు ప్రాయశ్చిత్త దీక్ష

**ఆమదాలవలస, ఫిబ్రవరి 6, మేజర్న్యూస్:** గత వైసిపి ప్రభుత్వం పవిత్ర తిరుమలలో శ్రీవారి లడ్డూ కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించిన తీరును ఖండిస్తూ ఆముదాలవలస పట్టణంలో శనివారం ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టనున్నట్లు జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయంగా చేపడుతున్న ఈ దీక్షలో ప్రతి ఒక్కరూ కూడా బాధ్యతగా పాల్గొన్న విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఆముదాలవలసలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉదయం 8 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడునని తెలిపారు. అనంతరం ఆమదాలవలస బ్రిడ్జి డౌన్ జంక్షన్ వద్ద ఉదయం 9 గంటల నుంచి ప్రాయశ్చిత్త దీక్ష చేయనున్నట్లు వివరించారు.

# విద్యార్థుల సామర్థ్యాభివృద్ధికి సూచనలు



**దేవరాపల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** విద్యార్థుల సామర్థ్యాభివృద్ధికి సూచనలు దేవరాపల్లి మండల అకడమిక్ మానిటరింగ్ ఫోరం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అకడమిక్ స్థాయి, జీఎఫ్ఎల్ఎన్ కార్య క్రమాలపై సమగ్ర పర్యవేక్షణ చేపట్టారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలు పెంపొందేలా ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 వి.ఉషారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు ప్రహరీ నిర్మానానికి ఏర్పాట్లు

**కొత్తూరు, ఫిబ్రవరి 06, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు రెల్లి కులస్తులు స్మశాన వాటిక కు ప్రహరీ నిర్మానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా యస్ సి సెల్ మండల ఉపాధ్యక్షులు శామ్మాన ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్మశాన వాటిక లో పెద్ద ఎత్తున పెరిగి



తుప్పలు (జంగిల్ క్లీరెన్స్ ) తొలగించారు. ప్రహరీ నిర్మాణానికి సహకారం అందిస్తున్న మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పసుపు రెడ్డి అశోక్, దూళి దాలయ్య ,పోలీనాయుడు, కోల వినోద్, దూళి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వరుల ఉత్సవంలో అల్లర్లు నిర్వహిస్తే కఠిన చర్యలు



**మునగపాక, ఫిబ్రవరి 6, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవము సందర్భంగా శుక్రవారం కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో స్థానిక ఎస్సై పి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై ప్రసాదరావు మాట్లాడుతూ పోలీసు వారికి అన్ని విధాల కమిటీ సభ్యులు మరియు ప్రజలు సహకరించాలని తెలియజేయడమైనది అదే విధంగా, ఈ యొక్క మొత్తం ఉత్సవం అనేది సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరుగుతుంది కావున దీనిని దృష్టిలో పెట్టుకుని ఎటువంటి చిన్న డిస్టబెన్స్ లేకుండా ఈ యొక్క పండగని విజయవంతం చేయడానికి ఎస్పీ తుహిన్ సినహా, మరియు పరవార డిఎస్పీ విష్ణు స్వరూప్ సూచనల మేరకు అన్ని విధాలుగా బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగినది. అదేవిధంగా ఎవరైనా ఉదేశపూర్వకంగా ఏదైనా రెచ్చగొట్టే విధంగా లేదా ఏదైనా గొడవలకు కారణమైతే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పీ ప్రసాదరావు తెలిపారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి పథకాలు, భద్రతపై అవగాహన



**సాగర్ నగర్, జనవరి 6, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్రసాధనలో భాగంగా ఎండాడ లోని 8వ వార్డు జి.వి. ఎం.సి కమ్యూనిటీ హాలులో పారిశుద్ధ్య సిబ్బందికి వాష్, సహాస్ సంస్థల ద్వారా శిక్షణను అందజేశారు. సుమారు 125 మంది సిబ్బంది పాల్గొన్న ఈ శిక్షణను వాష్ ఇన్స్టిట్యూట్ జిల్లా కో ఆర్డినేటర్ పి. లలితాదేవి, రిసోర్స్ పర్సన్ హరి వెంకట రమణ పాల్గొని శిక్షణను అందజేశారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రజలను ఘన వ్యర్థాల నిర్వహణపై చై తన్యం చేసే విధానం, పనిప్రదేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్య రక్షణకు పాటించవలసిన సూత్రాలు, నమస్తే పథకం విధి విధానాలుపారిశుద్ధ్య కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ డైరక్టర్ బుచ్చా రామిరెడ్డి, నాగ లక్ష్మి గారు నాగవంశీ కార్పొరేషన్ డైరక్టర్ సి. ఎం. రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్ రవి 8వ వార్డు పారిశుధ్య సూపెర్వైజర్లు పాల్గొన్నారు.

## బంటుపల్లి గ్రామపంచాయతీలో 100 శాతం ఇంటి పన్ను వసూలు

**అనందపురం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** మండలంలో బంటుపల్లి గ్రామపంచాయతీలో నూటికి నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయడం జరిగిందని గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ షమ్ము తెలిపారు. ఇప్పటివరకు 9 లక్షల 79 వేల 725 రూపాయలు పన్ను వసూలు చేయడం జరిగిందని గత 12 సంవత్సరాల కాలం నుండి పెండింగ్లో ఉన్న బకాయిలు అన్ని కలిపి మొత్తంగా ఇప్పటివరకు వసూలు చేశామని అలాగే నాన్ టాక్స్ నుండి 4400 రూపాయలు,



14 షాపులకు పన్నులు వేసినట్లు పంచాయతీ పరిధిలో 536 అసెస్మెంట్ నెంబర్లు నుండి నూటికి నూరు శాతం వసూలు చేయడం జరిగిందని ఈ ఇంటి పన్ను వసూలు చేయడంలో భాగస్వాములైన పంచాయతీ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆనందపురం మండలంలో 26 పంచాయతీలు అయితే మొట్టమొదటిసారిగా బంటుపల్లి గ్రామపంచాయతీ 100శాతం , తర్వాత స్థానాల్లో భీమన్న దొరపాలెం, పంచాయతీలు పన్నులు వసూలు చేయడం గమనార్హం అయితే కార్యదర్శిలు కృషి కి ఆమెను పలువురు అభినందించారు.

## ఆర్ఎంపీ లకు అవగాహన సదస్సు



**పద్మనాభం, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం గ్రామీణ వైద్యులకు విశాఖ జిల్లా ఆర్కే హాస్పటల్ డాక్టర్ కే సత్యానంద్ (జనరల్ సర్జన్) డాక్టర్. జి అచ్యుత్ (క్రిటికల్ కేర్ ) సంయుక్త ఆధ్వర్యంలో అబ్డామిన్ పెయిన్స్ (అనగా కడుపునొప్పి )వ్యాధులు గురించి ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ వైద్యం ఏ విధంగా చేయాలి అనే వైద్య విజ్ఞాన అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు డాక్టర్. జంగం జోషి హాజరయ్యారు. ఈ కార్యక్రమం సదస్సు పద్మనాభం గ్రామం వి.ఎస్.ఎన్. రాజు తోటలో మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు ఆర్. అప్పారావు సమలీకృతతో నిర్వహించారు. సహజంగా ఎవరైనా ఏదైనా ప్రమాదం కి గురి అయిన లేక ప్రాణాపాయం పరిస్థితి నెలకొన్నప్పుడు వైద్యులు గా మనం ఏవిధమైన ప్రథమ చికిత్స అందించాలి అనే పలు విషయాలు పై సర్జన్ వైద్యులు గ్రామీణ వైద్యులు కు అవగాహన కల్పించారు. పద్మనాభం మండలం లో ఉన్న గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# భారతీయ ఆయుర్వేదానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోంది

### • ఘనంగా ప్రారంభమైన వేపాకాన్
### • 2026 జాతీయ సదస్సు







**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** భారతీయ ఆయుర్వేదానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని నేషనల్ కమిషన్ ఆఫ్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ (ఎన్.సి.ఐ.ఎస్. ఎం) చైర్ పర్సన్ డాక్టర్ మనీష కొటేకర్ అన్నారు. బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో విశ్వ ఆయుర్వేద పరిషత్, ఏయూ డాక్టర్ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న తొలి జాతీయ విమెన్ ఆయుర్వేద పరిషత్ కాన్ఫరెన్స్(వేపాకాన్-2026)ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనీష్ కోటేకర్ మాట్లాడుతూ తొలిసారిగా మహిళల కోసం నిర్వహిస్తున్న జాతీయ సదస్సును నిర్వహించడం, దీనిలో తాను భాగస్వామి కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. ముఖ్యంగా వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఏయూలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వకారణమన్నారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన ఆయుర్వేద వైద్యులు హాజరు కావడం, ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. మహిళా సాధికారత విషయంలో దేశ రాజ్యాంగ రచన, నిర్మాణంలో కూడా మహిళలు ముఖ్య భూమిక పోషించారని అన్నారు. డాక్టర్ దుర్గాబాయి దేశముఖ్ రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర పోషించారని ఆమె పేరుతో ఏయూలో మహిళా అధ్యయన కేంద్రం ఏర్పాటు చేసి నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు సుష్మా స్వరాజ్ ఎంతో కృషి చేసారని గుర్తు చేసుకున్నారు. దీని ఫలితంగా ప్రత్యేక మంత్రిత్వ శాఖను ప్రధానమంత్రి మోదీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీ జిల్లాలో ఆయుష్ ఆయుర్వేద వైద్యాలయాలు, ఫార్మశీలు నెలకొల్పడానికి కృషిచేస్తున్నామన్నారు. అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా దేశ అభివృద్ధిలో మనం కూడా సహకరించడం సాధ్యమన్నారు. ఆయుర్వేద రంగంలో విద్యను అభ్యశించిన మహిళలు అంతా ప్రాక్టీసు ప్రారంభించాలని సూచించారు. కుటుంబం నుంచి లభిస్తున్న ప్రోత్సాహంతో వీరు ఈ వృత్తిని సమర్ధవంతంగా నిర్వహించడం సాధ్యపడుతోందన్నారు. త్వరలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఆయుర్వేద వైద్య కళాశాలల్లో మహిళలకు అన్ని సదుపాయాలు కల్పించే విధంగా కృషిచేస్తున్నామన్నారు. ప్రతీ వ్యక్తి జీవితంలో ఆయుర్వేదం అంతర్గతంగా ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.పి. రాజశేఖర్ అన్నారు. భారతీయ జ్ఞాన వ్యవస్థలలో ఒకటిగా నిలచే ఆయుర్వేదం భవిష్యత్తులో మరింత ప్రఖ్యాతిని గాంచుతుందన్నారు. ఈ దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. యువ ఆయుర్వేద వైద్యులు సదస్సును సద్వినియోగం చేసుకుంటూ తమ జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ఏయూ ఈ సదస్సును నిర్వహిండం ఎంతో గర్వకారణమన్నారు. ఏయూ శతాబ్ది వేడుకలను జరుపుకుంటోందని, ఏయూ విజన్, గ్రామీణ విద్యార్థులతో అనుసంధానం చేస్తూ ఉన్న విద్య అవకాశాలను వారికి తెలియజేస్తున్న రూరల్ అవుట్రోచ్ కార్యక్రమాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ 2014లో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఏర్పాటుతో భారతీయ వైద్య రంగానికి పూర్వవైభవం సంతరించుకుందన్నారు. ప్రాచీన జ్ఞానాన్ని, శాస్త్రీయ ఆధారాలు, పరిశోధన ఫలితాలలో పటిష్టం చేయడం జరుగుతోందన్నారు. సమగ్ర వైద్యం దిశగా ప్రజలు ఆలోచన చేస్తున్నారని, వ్యాధి చికిత్స కంటే వ్యాధి రాకుండా చూడటానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. భారతీయ వైద్య విధానానికి మంచి భవిష్యత్తు ఉందని ఈ రంగం అపార అవకాశాలను అందిస్తుందన్నారు. మనం ఎంత జ్ఞానాన్ని పొందగలం, తిరిగి సమాజానికి ఎంత వరకు ఇవ్వగలం అనేది ఎంతో ప్రధానమన్నారు. సంజీవిని కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. భారతీయ వైద్య విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం, తోడ్పాటును అందిస్తాయి. విశ్వ ఆయుర్వేద్ పరిషత్ అధ్యకుడు మహేష్ వ్యాస్ మాట్లాడుతూ ఆయుర్వేదానికి ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. ఆయుర్వేదానికి స్వర్ణయుగం ప్రస్తుతం నడుస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేద రంగానికి తగిన ప్రోత్సాహం అందిస్తూ బడ్జెట్లో నిధులను అదిస్తోందన్నారు. డబల్యూ హెచ్.ఓ సైతం భారతీయ శాస్త్రీయ వైద్య విధానాలను ప్రపంచ వ్యాప్తంగా వ్యాధుల నివారణకు ఉపయుక్తంగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉందని తెలిపిందన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ భారతీయ ఆయుర్వేదానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళా శక్తికి, మేధో సంపదకు నిదర్శనంగా ఈ వేదిక నిలుస్తోందన్నారు. ప్రతీ మహిళా తన ఇంటికి ఆయుర్వేద వైద్యురాలితో సమానమన్నారు. ఇంటిలో వంటలో ఉపయోగించే ప్రతీ పదార్థం వ్యాధులను నిరోధించే శక్తిని కలిగి ఉంటాయన్నారు. సాంప్రదాయ భారతీయ వైద్య విధానాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రాచుర్యం తీసుకువచ్చే విధంగా ఆయుష్ మంత్రిత్వ శాఖను తీర్చిద్దారన్నారు. ఈ దిశగా విశ్వ ఆయుర్వేద పరిషత్ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతీ వ్యాధి నుంచి ఉపశమనం అందించే శక్తి ఆయుర్వేదానికి ఉందన్నారు. ఆయుర్వేదానికి పూర్వవైభవం, ప్రాచుర్యం త్వరలో లభిస్తుందన్నారు. విశ్వ ఆయుర్వేద పరిషత్ కార్యదర్శి, సదస్సు కన్వీనర్ డాక్టర్ సాహితి మాట్లాడుతూ ఆయుష్ విభాగం, ఏయూ సహకారంతో సంయుక్తంగా ఈ సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఏ. పల్లవి, విశ్వాయుర్వేవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ రావు చౌదరి, రూపా కాట్టి, విశ్వ ఆయుర్వేద పరిషత్ (తమిళనాడు) డాక్టర్ క్రితిక తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రదర్శించిన గణపతి నృత్యం, సప్త మాతృక నృత్యం ఎంతగానో ఆకట్టుకున్నాయి. వ్యాప్కాన్ సదస్సు ప్రత్యేక సంచికను ఈ సందర్భంగా వేదికపై ఆవిష్కరించారు.

# గీతంలో ఐఎస్టిడి ప్రాంతీయ సమావేశాలు





**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి వృత్తి నిపుణుల సంస్థ ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డవలప్మెంట్ (ఐఎస్టిడి) దక్షిణ ప్రాంత సమావేశాలు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ప్రారంభం అయ్యాయి. "బిల్డింగ్ సస్టైనబుల్ ఆర్గనైజేషన్స్ -న్యూఏజ్ టాలెంట్ రెడీనెస" అనే అంశం పై రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలను భారత పరిశ్రమల సమాఖ్య విశాఖ (సిఐఐ) చైర్మన్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ డి.వి.ఎస్.నారాయణరాజు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. కృత్రిమ మేధ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినప్పటికి మానవ నైపుణ్యాల ద్వారా మాత్రమే సంస్థల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలపారు. పారిశ్రామిక రంగంలో వైఫల్యాల నుంచి సవాళ్ళను అనుభవ పూర్వకంగా అర్థంచేసుకోవాలని దానికి సాంకేతికతను జోడించి ఫలితాలు పొందాలన్నారు. జిఎమఆర్ ఎయిర్పోర్టుల బోర్డు సభ్యుడు డాక్టర్ ఈమంది శంకరరావు మాట్లాడుతూ దేశంలోని వివిధ రంగాలలో 50 శాతం ప్రైవేటు రంగం పెట్టుబడులు ఉన్నాయని ఈ కారణంగా నైపుణ్యం గల మానవ వనరులకు మాత్రమే భవిష్యత్తులో అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కార్పొరేట్ రంగంలో ప్రస్తుతం సంస్థలు వాణిజ్య విధానాలను అనుసరిస్తున్నాయని ముఖ్యంగా ఒకే సంస్థ వివిధ రకాల ఉత్పత్తుల ద్వారా మార్కెట్లో నిలదొక్కుకోవాలని ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. కృత్రిమ మేధలో ఇటీవల ఆంత్రోపిక్ సంస్థ భవిష్యత్తులో చాలా పనులకు మనుషుల ప్రమేయం లేకుండా పనిచేయగల సామర్థ్యాన్ని అభివృద్ధి చేసిందని ఇది ల క్షలాది ఉద్యోగాలు కోల్పోవడానికి దారి తీస్తోందన్నారు. వీటిని దృ ష్టిలో ఉంచుకుని యువత కృ త్రిమ మేధతో పోటీ పడుతూ, కలిసి ప్రయాణం చేస్తూ అవకాశాలను అందుకోవాలని సూచించారు. ఐఎస్టిడి జాతీయ అధ్యక్షుడు అతుల్‌షా, ఉపాధ్యక్షుడు అతుల్ శర్మ, దక్షిణ భారత విభాగం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కె.ఎ.జకారియా తమ ప్రసంగాలలో మార్పును అర్థం చేసుకోలేని, తమ సంస్థలోని మానవ వనరుల నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత ఇవ్వని పక్షంలో వైఫల్యాలు ఎదుర్కొవలసి ఉంటుందన్నారు. మానవ వనరులకు నిరంతరం శిక్షణ అందించడం ద్వారా సంస్థలు మనుగడ సాగించగలవని తెలిపారు. నవతరం భాగస్వామ్యంతో సంస్థలు రానున్న రోజులలో ప్రగతి దిశగా ప్రయాణించాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా.ఫణి పప్పు మాట్లాడుతూ కృత్రిమ మేధ ప్రవేశంతో ప్రపంచ వ్యాప్తంగా మానవ వనరులకు సరికొత్త పోటీ ఎదురవుతోందని పేర్కొన్నారు. అయితే మానవ మేధకు ప్రత్యామ్నాయం లేదని ఎఐ ఆధారంగా సరికొత్త వాణిజ్య నమూనాలు భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నూతన విద్యా విధానానికి అనుగుణంగా మానవ వనరులను సిద్ధం చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి ఐఎస్టిడి సభ్యులు, విశ్వవిద్యాలయాల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ మోసాలకు సైబర్ క్రైం పోలీసుల కళ్లెం...

● హెడ్ నర్స్ పదవీ విరమణ పొందిన మహిళ రూ.50 లక్షలు కాపాడిన పోలీసులు

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ ముఠాలు చేస్తున్న మోసాలకు విశాఖ సైబర్ క్రైం పోలీసులు మరోసారి గట్టి చెక్ పెట్టారు. అప్రమత్తత, సమయస్ఫూర్తితో స్పందించిన పోలీసుల చర్యల వల్ల పదవీ విరమణ పొందిన ఓ మహిళ జీవితాంతం దాచుకున్న రిటైర్మెంట్ సొమ్ము సురక్షితంగా కాపాడారు. విశాఖలో హెడ్ నర్స్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన ఓ మహిళకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ కాల్ చేశారు. కంబోడియా దేశానికి యువతీ యువకులను పంపించి సైబర్ నేరాలు చేయించిన హ్యూమన్ ట్రాఫికింగ్ కేసుకు సంబంధించి అరెస్టైన శహదత్ ఖాన్ కేసులో ఆమె పేరు, డాక్యుమెంట్లు లభించాయని చెప్పి భయభ్రాంతులకు గురిచేశారు. ఆ కేసు నుంచి బయటపడాలంటే రూ.50 లక్షలు తమ చెప్పిన ఖాతాలో జమ చేయాలని, లేదంటే వెంటనే అరెస్ట్ చేస్తామని బెదిరించారు. దీంతో భయపడిన మహిళ తన రిటైర్మెంట్ అమౌంట్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు రద్దు చేసి చెక్కుతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వెళ్లి డబ్బు జమ చేసేందుకు ప్రయత్నించింది. అయితే బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఎం. అనిల్ కుమార్‌కు అనుమానం కలిగింది. ఇదివరలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, ఏవైనా అనుమానాస్పద ఘటనలు జరిగితే నేరుగా సమాచారం ఇవ్వాలని విశాఖ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి సూచించిన విషయం ఆయనకు వెంటనే గుర్తుకొచ్చింది. వెంటనే కమిషనర్



ఇచ్చిన వ్యక్తిగత ఫోన్ నెంబర్ 7995095799కు కాల్ చేసి పూర్తి వివరాలు తెలియజేశారు. తక్షణమే స్పందించిన సీపీ సైబర్ క్రైమ్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులను అప్రమత్తం చేసి ఎటువంటి లావాదేవీలు జరగకుండా నిలుపుదల చేయించారు. దీంతో సైబర్ ముఠా కుట్ర విఫలమై, బాధితురాలి రూ.50 లక్షల నగదు సురక్షితంగా కాపాడారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్., మాట్లాడుతూ, "డిజిటల్ అరెస్ట్ అంటూ పోలీసులు లేదా ప్రభుత్వ అధికారులు ఎవరూ ఫోన్ ద్వారా బెదిరింపులు చేయరు. ఇలాంటి కాల్స్ వస్తే భయపడకుండా వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ అధికారులకు సమాచారం ఇవ్వాలి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగర ప్రజలు సైబర్ నేరాల పట్ల, ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమానిత కాల్స్‌కు స్పందించవద్దని సిటీ పోలీసులు సూచించారు.

# గంజాయి, మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయి

● లైంగిక నేరాలపై అప్రమత్తత అవసరం ● పెందుర్తి ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం

(పెందుర్తి : మేజర్ న్యూస్)

గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుపై తీవ్ర దుష్ప్రభావాలు చూపుతుందని పెందుర్తి పోలీసులు స్పష్టం చేశారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, పెందుర్తి ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు మరియు లైంగిక నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెందుర్తి పోలీస్



స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. లక్ష్మి నిర్వహించారు. ఆమె విద్యార్థినీ-విద్యార్థులతో నేరుగా మాట్లాడుతూ, గంజాయి మరియు మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరకంగా, మానసికంగా ఎదురయ్యే సమస్యలు, చదువుపై పడే ప్రతికూల ప్రభావాలు, భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రులు,



ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని సూచించారు. అలాగే లైంగిక నేరాలు, పిల్లల రక్షణకు సంబంధించిన చట్టాలు, మంచి స్పర్శ – చెడు స్పర్శ అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించినా లేదా ఇబ్బందికర పరిస్థితి ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత పెరుగుతాయని పోలీసులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా పాఠశాలలు, కళాశాలల్లో కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు



**ఆనందపురం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** ఆనందపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిరహించారు ఈ శ్రీమంతలు అంగన్వాడి కార్యకర్త కొట్యాడ కసులమ్మ వాళ్ళ తల్లి కొట్యాడ సర్వలక్ష్మి తన యొక్క సొంత నిధులతో శ్రీమంతాలు అంగన్వాడీలో చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గంభీరం షెక్టారు సూపర్వైజర్ జి శిరీష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సూపర్వైజర్ శిరీష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు డెలివరి అయిన వెంటనే గంటలోపు (ముర్రపాలు )తల్లిపాలు బిడ్డకు పెట్టడం వల్ల బేబీకి రోగ నిరోధక శక్తి వస్తుందని ప్రతి ఒక్కరు కూడా బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో గంభీరం షెక్టారు సూపర్వైజర్ జి శిరీష ఎ ఎన్ యం యం ఎల్ హెచ్ పి అంగన్వాడి కార్యకర్త కొట్యాడ కసూలమ్మ గర్భిణీలు బాలింతలు తల్లులు హాజరయ్యారు.

## నిమోనియా పేషెంట్ కు 5000/-లు సాయం చేసిన వాసుపల్లి

● ఆరోగ్య శ్రీ..బీమా సంస్థలకు ఇస్తే పేదలకు వైద్యం దూరం

● కార్యకర్త కుటుంబానికి అండగా దక్షణ మాజీ ఎమ్మెల్యే గణేశ్ కుమార్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఎన్ టీ ఆర్ వైద్య సేవ (ఆరోగ్య శ్రీ ).. బీమా సంస్తలకు ఇస్తే పేదలకు వైద్యం దూరం అవుతుందని దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. సూర్యబాగ్ కాలనీకి చెందిన కొండా నేస్తలు కొంత కాలంగా నిమోనియాతో చెస్ట్ ఇన్ఫెక్షన్తో బాధ పడుతున్నారు. 31 వార్డ్ వైసిపి అధ్యక్షుడు దొడ్డి బాపు ఆనంద్ ద్వారా వైసిపి వార్డు మహిళ నాయకురాలు కొండా రమా భర్త ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని శుక్రవారం కుమారుడు వాసుపల్లి సూర్యతో కలిసి మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా నిలుస్తూ ?. 5000 /- మెడికల్ ఖర్చులకు సాయం అందించారు. బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకం నిర్వీర్యం అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైసీపీ సర్కార్ హయంలో చికిత్సల సంఖ్య పెంచడమే కాకుండా ఆస్పత్రి లో చికిత్స వ్యయం ఏడాదికి 25 లక్షలకు పెంచిన ఘనత జగన్ దే అని గుర్తు చేశారు. ఇలాంటి పథకాన్ని కూటమి సర్కార్ బీమా సంస్థలకు అప్పగించే కుట్ర పన్నడం దురదృష్టకరం అని దుయ్య బట్టారు. పేదలకు అందాల్సిన పథకాలు వైద్యం ప్రభుత్వం బాధ్యతని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గంట శ్రీను, కంద్రగుల నాయుడు, రామ్ మాస్టర్, పిలక మోహన్, కనుకుల్లా, ధోని, మోహన్ సీపీ, త్రినాధ్, రమా, బండారు నాగరాజు,ఒమ్మి చిన్న రావు, నాగరాజు, అరుగుల రాజు, ఆకుల శ్యామ్,శ్రీనివాసు, పెంటకోట బాబు రావు, దినేష్, 31వ వార్డు వైసిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మనాభంలో యూరియా పేరుతో నిలువ దోపిడి..!!





**పద్మనాభం, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో ప్రైవేటు ఎరువులు షాపుల యాజమాన్యం యూరియా పేరుతో రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారు. తాజాగా రెడ్డిపల్లి గ్రామపంచాయతీ లో గల ఓ ఎరువులు షాపులో యూరియా కొనటానికని వెళ్లిన రైతులకు చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. రబి సీజన్ కావడంతో వరి నాట్లు వేసుకున్న రైతులు, చోడి, మొక్కజొన్న, కూరగాయలు, ఆకుకూరలు ఇతర పంటలు వేసుకున్న రైతులు వారి అవసర నిమిత్తం ఈ ప్రైవేట్ షాప్ కి వెళ్లి యూరియాను కొనుగోలు చేద్దామంటే యూరియాతోపాటు గులుకుల మందును కొనాలని లేకపోతే యూరియాను ఇవ్వమని షాపు యాజమాన్యం రైతులను ఇబ్బంది పెడుతుంది. తప్పనిసరి పరిస్థితిలో రైతులు యూరియాతోపాటు గులుకుల మందును కొనుగోలు చేస్తున్నప్పటికీ కూడా వీటిపై అధిక ధరలను వేసి రైతులను మరింత ఇబ్బంది పెడుతున్నారు. గతంలో కూడా ఈ షాప్ పై అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ మండల వ్యవసాయ అధికారి నోటీసులు ఇచ్చి హెచ్చరించినప్పటికీ రెడ్డిపల్లిలో ఉన్నటువంటి ఈ ఎరువుల వ్యాపారి తీరు మారడం లేదని స్థానికులు వాపోతున్నారు. యాజమాన్యం ఎప్పటిలాగే వారి దందాను కొనసాగిస్తూ వస్తున్నారు. మరి కొన్ని గ్రామాలలో అయితే స్థానిక నేతల చేతుల్లోనే యూరియాను వారికి అనుకూలంగా ఉన్న రైతులకు మాత్రమే పంపిణీ చేస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఒకవైపు యూరియా కొరత ఎక్కువగా ఉండటం వలన, కనీసం స్థానిక నేతలైన రైతుల పక్షాన నిలబడి, వారికి సహాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు. మరీ ముఖ్యంగా ప్రభుత్వ కేంద్రాల్లో కనిపించని యూరియా, ఇలా ప్రైవేటు వ్యక్తులకు మాత్రం సులువుగా దొరుకుతుందని స్థానికంగా ఉన్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యూరియా నిలువలు వచ్చినవి వచ్చినట్లే రైతులు కొనుగోలు చేస్తుండటం, అయినప్పటికీ రైతులకు యూరియా ఆశించిన మేరలో అందుబాటులో లేకపోవడం ప్రైవేట్ యాజమాన్యానికి ఈ అవకాశం ఓ బంగారు బాతు గుడ్డులా కనిపిస్తుంది. ఏది ఏమైనాప్పటికీ అధికారులు చొరవ చూపి రైతులకు మేలు జరిగేలా చూడాలని స్థానిక రైతాంగం విన్నవించుకుంటున్నారు.

# నర్సింగ్ వృత్తిలో ఉన్నత ప్రమాణాల పై కౌన్సిల్ దృష్టి

- గీతం సదస్సులో ఎపిఎనఎమ్‌సి రిజిస్ట్రార్



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్:** నర్సింగ్ వృత్తిలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడానికి ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కౌన్సిల్ (ఎపిఎనఎమ్‌సి) ప్రత్యేకంగా దృష్టి సారించిందని ఎపిఎనఎమ్‌సి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుశీల పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్‌లోని మెడికల్ సర్జికల్ నర్సింగ్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సును ఆమె ముఖ్యఅతిధిగా హజరై ప్రాంరభించారు. నర్సింగ్ వృత్తిలోకి ప్రవేశించే వారు ప్రతి 5 సంవత్సరాలకు తమ వివరాలను కౌన్సిల్ లో విధిగా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. అధిక శాతం మంది తమ వివరాలు కౌన్సిల్‌లో నమోదు చేయకుండా నర్సింగ్ వృ త్తిలో కొనసాగుతున్నారని అది అనైతికం అని అమె పేర్కొన్నారు. వైద్య రంగంలో నర్సింగ్ వవృత్తికి పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా నర్సింగ్ కౌన్సిల్ ద్వారా పలు వర్క్‌షాప్‌లను, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోగుల భద్రత, సేవల పట్ల ఉన్నత ప్రమాణాలను, నైతిక విలువలను పాటించాలని ఆమె సూచించారు. జిమ్‌సర్ (గీతం ఆసుపత్రి) ప్రో-వైస్‌ఛాన్స్‌లర్ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ నూతన విధానాలను అనుసరిస్తు నర్సింగ్ వృత్తిలోని వారు అత్యుత్తమ వైద్య సేవకులుగా ఎదగాలన్నారు. వయోజనుల మరియు వృ ద్ధుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెండికల్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.ఆనంద ఆమట్లాడూతూ దేశంలో అంటు వ్యాధుల కంటే క్యాన్సర్, ముధుమేహం, కీళ్ళ సమస్యలతో ఆసుపత్రులకు వస్తున్నవారి సంఖ్య అధికంగా ఉందని తెలిపారు. అలాగే రహదారి ప్రమాదాలలో మరణిస్తున్నవారు ఎక్కువగా ఉంటున్నారని పేర్కొన్నారు. దేశంలో ఆయుష్మాన్ భారత్ వంటి పధకాలు అమలులో ఉన్నప్పటికి రోగులకు సరిపడా ఐసియు బెడ్‌లు లేవని ముఖ్యంగా లక్ష మందికి రెండు ఐసియు బెడ్‌లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని ఈ కారణంగా సరిఅయిన చికిత్స అందక ప్రజలు చనిపోతున్నారని తెలిపారు. సామాన్యుడికి వైద్యం భారంగా మారుతోందని పేర్కొన్నారు. చికిత్స సమయంలో రోగితో పాటు వారి కుటుంభ సభ్యులకు నర్సింగ్ నిపుణులు మనోధైర్యంతో అండగా నిలవాలని సూచించారు. నర్సింగ్ వవృత్తి కాలానుగుణంగా కొత్త రంగాల వైపు అడుగులు వేస్తోందని ముఖ్యంగా నర్సింగ్ శాస్త్రవేత్తలు, ఫోరెన్సిక్ నర్సింగ్, అంతరిక్ష నర్సింగ్ సేవలు, పలవేటివ్ కేర్ వంటి అధునాతన నైపుణ్యాలు వృద్ధి చెందుతున్నాయని తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేషన్ బాలు మాట్లాడుతూ వైద్య చికిత్స సంబంధ ఆధారాల సహయంతో నర్సింగ్ వృత్తి నిపుణులు రోగులకు సేవలు అందించే పద్ధతులను మార్పు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫ్రాన్సుకు చెందిన నర్సింగ్ నిపుణురాలు హనీఫ్ మ్యాక్‌వెల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.సత్యవల్లి, ఎనఆరఎమ్ విశ్వవిద్యాలయం వైద్య కళాశాల నర్సింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.సీతాలక్ష్మి, గాయిత్రి విద్యా పరిషత్ సైక్రియాట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.శ్రావణి, నర్సింగ్ నిపుణురాలు డాక్టర్ బి.వల్లి, డాక్టర్ ఉషాపన్నగవేణి, సదస్సు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎస్.వి.ఎల్.పద్మకుమారి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# స్థానిక అసోసియేషన్ లకు పార్కుల అభివృద్ధి బాధ్యత

- భీమిలి రోడ్ల విస్తరణపై త్వరితగతిన నివేదిక

**- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



**భీమిలి, ఫిబ్రవరి 06, మేజర్‌న్యూస్:** స్థానిక అసోసియేషన్లకు అప్పగించడం ద్వారా పార్కులను.. సీఎస్ఆర్ నిధులతో స్మశానాలను.. అభివృద్ధి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. భీమిలి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జీవీఎంసీ మధురవాడ, భీమిలి జోన్ల సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. రెండు జోన్లలో ఉన్న పార్కులు, ఓపెన్ స్పేస్ లు, స్మశానాల సమాచారం, అక్కడున్న సమస్యలపై సమగ్ర వివరాలు అందజేయాలని ఆదేశించారు. ఒక ప్రణాళిక లేకుండా అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్ కోసం గోతులు తవ్వడం వల్ల అస్తవ్యస్త స్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమిలి బీచ్ రోడ్డు, మెయిన్ రోడ్డు, తగరపువలస రోడ్డు విస్తరణ వల్ల ఎన్ని కట్టడాలు పోతున్నాయనేది నివేదిక సిద్ధం చేయాలన్నారు. గతంలో భీమిలి - తగరపువలస రోడ్డు విస్తరణ కోసం 150 అడుగుల ఆర్డీపీ తయారు చేసినప్పటికీ, 80 అడుగులకు పరిమితం చేయాలని స్థానికుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని అధికారులు తెలియజేశారు. ఎండాడ రైతుబజార్ కోసం స్థలాన్ని ఎంపిక చేయాలని.. నిర్మాణంలో ఉన్న సాగర్ నగర్ - ఎండాడ రోడ్డు మధ్యలో అడ్డంకులు తొలగించాలని ఎమ్మెల్యే చెప్పారు. భీమిలిలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని.. వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ లేకపోవడంతో క్లోరినేటెడ్ నీటినే తాగాల్సి వస్తుందని స్థానిక నాయకులు ఫిర్యాదు చేయగా.. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. చిల్లపేట చెరువు, ఎండాడ చెరువు దగ్గర వాకింగ్ ట్రాక్ సహా సుందరీకరణ పనుల డిజైన్లు తయారు చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపాలను గుర్తించి పూర్తి చేయాలని, తగరపువలసలో కళ్యాణ మండపం కోసం స్థలాన్ని అన్వేషించాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా బీచ్ రోడ్డులో విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. గంట స్తంభం దగ్గర మార్కెట్ వివాదాన్ని పరిష్కరించాలని, లైట్ హౌస్ ప్రాంతం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. జోనల్ కమిషనర్లు వి. అయ్యప్ప నాయుడు, నాగేంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, మొల్లి లక్ష్మణరావు, మాన్యాల సోంబాబు, కె.అచ్యుతరావు, లొడగల జానకిరామ్, కొప్పుల రమేష్, తమ్మిన సూరిబాబు, చెట్టిపల్లి సన్యాసిరావు, పాసి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అండర్-19 క్రికెట్ టీమ్ ప్రపంచకప్ గెలుపు దేశానికి గర్వకారణం

- యువ క్రికెటర్ల పై దేశవ్యాప్తంగా ప్రశంసలు
- ఏసీఏ తరుఫున అభినందనలు తెలిపిన

**ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్**

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

భారత్ అండర్ -19 క్రికెట్ వరల్డ్ కప్ సాధించిన యువ భారత క్రికెట్ జట్టు దేశానికి గర్వ కారణమని ఏసీఏ ప్రెసిడెంట్ శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ అన్నారు.ఈమేరకు భారత్ అండర్--19 క్రికెట్ టీమ్ కు ఏసీఏ తరుపున అభినందనలు తెలుపుతూ శుక్రవారం వీరివురు ఒక ప్రకటన విడుదల చేశారు. హరారె లో అండర్ -19 వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో భారత జట్టు ఇంగ్లాండ్ పై 100 పరుగుల తేడాతో విజయం సాధించి ఆరోసారి ప్రపంచ కప్ ను సాధించి అంతర్జాతీయ వేదికపై దేశ గౌరవాన్ని మరోసారి నిలబెట్టారని పేర్కొన్నారు. 80 బంతుల్లో 175 పరుగులతో చెలరేగి ఆడటంతో పాటు ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన వైభవ్ సూర్య వంశీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అండర్ -19 ఇండియన్ టీమ్ విజయం దేశ యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.భారత యువ క్రికెటర్లు ప్రదర్శించిన ఆటతీరు, క్రమశిక్షణ, పట్టుదల ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో జట్టు సభ్యుల సమిష్టి కృషితో భారత్ మరోసారి ప్రపంచ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని చాటిందని పేర్కొన్నారు.ఈ విజయం వెనుక ఆటగాళ్లతో పాటు కోచ్‌లు, సహాయక సిబ్బంది కృషి కూడా కీలకమని కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు



తెలిపారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడిని ఎదుర్కొని విజయం సాధించడం నిజంగా ప్రశంసనీయమని అన్నారు. క్రికెట్ లో యువ ప్రతిభను ప్రోత్సహించడంలో బీసీసీఐతో పాటు ఏసీఏ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అండర్--19 వరల్డ్ కప్ గెలుచుకున్న భారత జట్టుకు, కోచ్‌లు, సహాయక సిబ్బందికి ఏసీఏ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు..